ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం | కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్: 9440897445, 8074636674

మంగళవారం 17 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 286 | Tuesday 17 February 2026 | Vol.No 27 Issue No .286 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

# గందరగోళంగా మున్సిపల్ చైర్మన్ల ఎంపిక

- మెజార్టీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు హస్తగతం
- ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా
- హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం
- ఎక్స్ అఫీషియో సభ్యుల బలంతో కాంగ్రెస్ పైచేయి
- ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్
- కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటన
- కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి
- కోరం లేక 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా




హైదరాబాద్,ఫిబ్రవరి16 : తెలంగాణలో మున్సిపల్ చైర్మన్లు, వైఎస్ చైర్మన్ల ఎన్నికలో తీవ్ర గందరగోళం నడిచింది. పలుచోట్ల ఫిరాయింపులు చోటుచేసుకున్నాయి. అత్యధిక సీట్లు సాధించినా కొన్నిచోట్ల ఎక్స్ ఆఫీషియో సభ్యుల మద్దతుతో



కాంగ్రెస్ పలు మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. జనగామ, తొర్రూరు తదితర ప్రాంతాల్లో గందరగోళం వల్ల ఎన్నికను వాయిదా వేశారు. ఇకపోతే అధికార కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్లా ఆధిక్యం ప్రదర్శించింది. హంగ్ ఏర్పడిన చోట్ల పైచేయి సాధించింది. సిఎం రేవంత్ ఆదేశాలతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. నిజామబాద్ కార్పోరేషన్ను కైవసం చేసుకుంది. మొత్తం ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు సోమవారం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరిగింది. మెజార్టీ ఛైర్మన్లు, వైస్ ఛర్మన్లు హస్తగతం అయ్యాయి. ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా వేసింది. హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం ఫలితాన్ని సాధించింది. ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్, కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటించింది. కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి మిగతా 2లో..

## నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

- రెండ్రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సదస్సు
- సదస్సును ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,ఫిబ్రవరి16 : తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 మంగళవారం నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ మిగతా 2లో..

## పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

- ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజల తీర్పు
- రాజకీయాలకు అతీతంగా మధిర అభివృద్ధి
- మధిరలో మీడియాతో డిప్యూటి సిఎం భట్టి



ఖమ్మం,ఫిబ్రవరి16 : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పట్టణాల్లో కాంగ్రెస్‌కు ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం , ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. కేవలం గ్రామాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అత్యంత బలంగా ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంగా మిగతా 2లో..

## నేడు ప్రధాని మోడీతో ఫ్రాన్స్ అధ్యక్షుడి భేటీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి16: ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ మంగళవారం ప్రధాని మోడీతో భేటీ కానున్నారు. మాక్రాన్ భారత్ పర్యటన మిగతా 2లో..

## ఎఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం గర్వకారణం

- ప్రపంచ దేశాలకు ప్రధాని మోడీ ఆహ్వానం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి16 : దేశ రాజధాని దిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ ను నిర్వహిస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

- ఫలితాలపై బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు విశ్లేషణ



హైదరాబాద్,ఫిబ్రవరి16 : తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ మిగతా 2లో..

## కరీంనగర్‌పై బిజెపి జెండా

- మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఎన్నిక
- డిప్యూటి మేయర్‌గా సునీల్ రావు ఎంపిక
- బిజెపికి లభించిన బిఆర్ఎస్ తటస్థ వైఖరి



కరీంనగర్,ఫిబ్రవరి16 : తీవ్ర ఉత్కంఠ రేపిన కరీంనగర్ కార్పొరేషన్‌ను భాజపా దక్కించుకుంది. మేయర్ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ వేసిన పాచిక పారలేదు. దీంతో కరీంనగర్ పట్టణ మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమలదళం కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో భాజపా అత్యధికంగా 30 స్థానాల్లో గెలిచి నప్పటికీ మ్యాజిక్ సంఖ్యను చేరుకొని పీఠాన్ని కైవసం చేసుకుంటుందా.. అనే విషయంలో మిగతా 2లో..

## ఇక శరవేగంగా నిజామాబాద్ అభివృద్ధి

- ప్రత్యేక నిధులతో ప్రాధాన్యం ఇస్తామన్న మంత్రి ఉత్తమ్



నిజామాబాద్,ఫిబ్రవరి16 : నిజామాబాద్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. అందుకోసం నిధులు ప్రత్యేక కేటాయించనున్నట్లు చెప్పారు. నిజామాబాద్‌లో ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ మేయర్ పీఠాన్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే. మేయర్‌గా ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా 2లో..


## శబరిమల తదితర ప్రాంతాల్లో మహిళలకు ప్రవేశం

- విచారణకు 9మంది న్యాయమూర్తులతో ధర్మాసనం
- ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు సుప్రీం విచారణ

మిగతా 2లో..

## బిల్గేట్స్ పర్యటనతో ఎపికి పెరిగిన ప్రాధాన్యత

- బిల్‌గేట్స్‌కు స్వాగతం పలకడం ఆనందంగా ఉంది
- ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి,ఫిబ్రవరి16 : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ పర్యటన రాష్ట్రానికి ప్రాముఖ్యతను తెచ్చిపెట్టింది. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. అమరావతి పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌కు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం ఆనందంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు విశేషమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యానికి చూపుతున్న నిబద్ధతను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించబోతోందని పేర్కొన్నారు. మిగతా 2లో..

# పౌరసేవల తీరు ప్రశంసనీయం

- డేటా సంరక్షణ తదితర అంశాలపై ఆరా
- ఆర్టీజిఎస్‌ను బాబుతో కలసి సందర్శించిన గేట్
- టెక్నాలజీ ఆధారిత సేవలపై బాబు వివరణ
- ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు బాగున్నాయని ప్రశంసలు



అమరావతి,ఫిబ్రవరి16 : డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించిన గేట్స్ చంద్రబాబును ప్రశంసించారు. రాజధానిలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. రాజధాని నిర్మాణ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించగా.. 'గ్రేట్ వర్క్' అంటూ బిల్ గేట్స్ కితాబిచ్చారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి బిల్‌గేట్స్ తెలుసుకున్నారు. ఆర్టీజీఎస్‌లోని డిస్‌ప్లే వాల్స్‌పై ప్రజంటేషన్లను పరిశీలించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానిం చామని సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ మిగతా 2లో..

# ఇక శరవేగంగా నిజామాబాద్ అభివృద్ధి

మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. రహదారులు, అభివృద్ధి విషయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వబోతోందని చెప్పారు. తెలంగాణలో నిజామాబాద్ ఓ గొప్ప నగరంగా అభివృద్ధి చెందాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు కృషి చేస్తుందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. నిజామాబాద్ నగర మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడం అభివృద్ధికి సంకేతమని అన్నారు. మూడు ఓట్ల తేడాతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుందన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ నగర పాలక సంస్థలో బీజేపీ 28 సీట్లు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ పార్టీ 1 గెలుచుకున్నాయి. నగర మేయర్ పీఠం దక్కాలంటే.. మ్యాజిక్ ఫిగర్ 31 రావాల్సి ఉంటుంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్‌కు మూడు అడుగుల దూరంలో బీజేపీ నిలిచిపోయింది. అలాంటి వేళ అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఎంఐఎంను తమ దారికి తెచ్చుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఒక అభ్యర్థి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దాంతో నిజామాబాద్ మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. దాంతో నగర మేయర్‌గా ఉమారాణి పేరును ఖరారు చేశారు. అయితే బీజేపీని ఓడించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు కాళేశ్వరం, ఈ కార్ రేసింగ్ తదితర కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారో ఈ రోజు అర్థమైందమన్నారు. ఇందూరులో బీజేపీని ఓడించడానికి అనైతిక పొత్తుకు శ్రీకారం చుట్టారంటూ వారిపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓటమిలో కాంగ్రెస్ రంగు పూసుకుని తిరిగే పోలీసుల హస్తం కూడా ఉందని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ ఐదేళ్ల పదవి పూర్తయ్యే లోపు ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తామని ఆయన శపథం చేశారు. అయితే ఈ మున్సిపల్ ఎన్నికల్లో నైతిక విజయం తమదేనని ప్రకటించారు. ఈ టర్మ్ అయ్యేలోపు కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు.

## బిల్‌గేట్స్ పర్యటనతో ఎపికి పెరిగిన ప్రాధాన్యత

విద్యారంగంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంలో సహాయపడుతుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఆధారిత విద్య, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన వంటి విధానాలు విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడు తుందని చెప్పుకొచ్చారు. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో కీలక పాత్ర పోషించబోతోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

గేట్స్ ఫౌండేషన్ అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించడం, టెక్నాలజీ ఆధారిత ఆరోగ్య సేవలను అందించడం వంటి అంశాల్లో భాగస్వామ్యం కీలకమని అన్నారు. వ్యవసాయ రంగంలో కూడా గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. టెక్నాలజీ ఆధారిత వ్యవసాయం, డ్రోన్ వినియోగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పంటల విశ్లేషణ వంటి విధానాలు రైతుల ఆదాయాన్ని పెంచడంలో సహాయపడతాయని చెప్పుకొచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చడంలో ఈ భాగస్వామ్యం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. బిల్‌గేట్స్ అమరావతి పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న టెక్నాలజీ ఆధారిత పాలన, అభివృద్ధి కార్యక్రమాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర, స్థిర అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతోందని వివరించారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం కీలకమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# గందరగోళంగా మున్సిపల్ చైర్మన్ల ఎంపిక


నిజామాబాద్‌లో ఖంగు తింది. కరీంనగర్, నిజామాబాద్,రామగుండం, మహబూబ్‌నగర్, నల్లగొండ, మంచిర్యాల, కొత్తగూడెం కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకున్నారు. ఆయా కార్పొరేషన్లలో ఎన్నికైన వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. మేయర్: కొలగాని శ్రీనివాస్ (బీజేపీ),డిప్యూటీ మేయర్: వై.సునీల్ రావు (బీజేపీ) ఎన్నియ్యారు. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్: ఉమారాణి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్మాతాహిన్ (ఏఐఎంఐఎం) ఎన్నికయ్యారు. ఇక్కడ ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌పై పాగా వేశారు. నిజానికి బిజెపి మెజార్టీ సీట్లు సంపాదించిన లాభం లేకుండా పోయింది. రామగుండం కార్పొరేషన్‌లో మేయర్: మహంకాళి స్వామి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: పాతిపల్లి ఎల్లయ్య (కాంగ్రెస్)లు ఎన్నియ్యారు. నల్గొండ కార్పొరేషన్ మేయర్: ముర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ (ఏఐఎంఐఎం)లు ఎన్నికయ్యారు. మంచిర్యాల కార్పొరేషన్ మేయర్: ధరణి మధుకర్ (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్ల రమ్య మహేశ్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్: మూడ్ గణేలిశ్ (సీపీఐ)డిప్యూటీ మేయర్: సిరిపురపు లలిత కుమారీ (కాంగ్రెస్) ఎన్నికలయ్యారు. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులుపై సీపీఐ, కాంగ్రెస్ ఒప్పందం చేసుకున్నాయి. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్గా గుమల్ మమత (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: ఎం సురేందర్ రెడ్డి (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఇకపోతే హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్‌ఎన్నికలు వాయిదా పడ్డాయి. పలుచోట్ల బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి గైర్హాజరయ్యారు. దీంతో కోరం లేక పాలకమండలి ఎన్నికను వాయిదావేస్తున్న ట్లు అధికారులు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, ఇంద్రేశం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందు, జనగామ, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, నిర్మల్ జిల్లా ఖానాపూర్, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, ఇబ్రహీం పట్నం, ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్, మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ బల్దియాలో చైర్మన్, వైస్ చైర్మనేపేర్లు ఇంకా ఖరారు కాలేదు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోరం లేకపోవడంతో వాయిదా పడింది. 12 మంది కౌన్సిలర్లకు గాను కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు, ఒక్క ఇండి పెండెంట్ కౌన్సిలర్ మాత్రమే సమావేశానికి హాజరై ప్రమాణ స్వీకారం చేశారు. మిగతా నలుగురు బీజేపీ సభ్యులు, నలుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైరాజరయ్యారు. దీంతో కోరం లేక ఎన్నికలు వాయిదా వేశారు. బీజేపి, బీఆర్ఎస్ ల మధ్య జరిగిన మంతనాలు సయోధ్య కుదరలేదని తెలుస్తోంది. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్‌ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ శ్రేణులు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో సుమారు రెండు గంటలు సేపు అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఉదయం 10.30గంటలు కు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవాల్సిన కౌన్సిలర్లు..12.00 గంటల వరకు కూడా ఎవరు రాలేదు. దీంతో కోరం లేకపోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు మందమర్రి తహసీల్దార్, ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, ఆమ్జెన్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్స్ట్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ / డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047.. 2047 నాటికి తెలంగాణను వరల్డ్-క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్. ఆర్ / డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్ఠులు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.

# ఇక ఈ అవమానాన్ని భరించలేను

- పార్టీలో కొనసాగడం కష్టంగానే ఉంది
- జగిత్యాలను బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు రాసిచ్చారు
- మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ఆవేదన



జగిత్యాల,ఫిబ్రవరి16 : కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొనసాగడంపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ ఏంటో గోచరించడం లేదని, అవమానాలు ఇంకెంతకాలం భరించాలని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గాల మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్నప్పటికీ.. చైర్మన్ పదవి ఎవరికి ఇస్తారన్న దానిపై ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ క్రమంలోనే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ వర్గీయులు క్యాంప్ రాజకీయాలు చేశారు. చివరికి సంజయ్ వర్గానికి చెందిన వ్యక్తి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. దీంతో జీవన్‌రెడ్డి అసహనానికి గురైనట్లు సమాచారం. ఈ ఎన్నిక ముగింపు కాదు.సోమవారం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ ఉన్నంతకాలం నాకు వేధింపులు తప్పవు. పవర్ ఆఫ్ అటార్నీ ఎమ్మెల్యే సంజయ్‌కు రాసిచ్చారా అంటూ ఆవేదన చెందారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు జగిత్యాల కాంగ్రెస్ పట్టా రాసిచ్చారు. ఎమ్మెల్యే పార్టీ మారలేదని స్పీకర్ అంటున్నారు. ఆయన మాత్రం కాంగ్రెస్ పార్టీతో సంసారం చేస్తున్నారు. కార్యకర్తల మనోభావాలను పార్టీ అధినాయకత్వం గౌరవించాలి. జగిత్యాలలోనే ఇలా ఉంటే.. పార్టీ మారిన మరో 9 ప్రాంతాల్లో ఎలా ఉందో..అని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక విషయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారు. తన ప్రతిపాదనను కాదని, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి అధిష్టానం ప్రాధాన్యత ఇవ్వడంతో ఆయన కలత చెందారు. తన వర్గానికి చెందిన వ్యక్తికి కాకుండా.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి చెందిన సమిండ్ల వాణిని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎంపిక చేయడాన్ని ఆయన అవమానంగా భావిస్తున్నారు. 'నా గురించి, పార్టీతో నాకు ఉన్న అనుబంధం గురించి మీకు తెలుసు. పార్టీలో కొనసాగాలనే విషయంపై ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన ఎవరో వచ్చి మా మీద ఆధిపత్యం చెలాయిస్తున్నారు. మా హక్కులను కాలరాస్తున్నారు. మా కాంగ్రెస్ కార్యకర్తల హక్కులను కాపాడలేకపోతున్నా. ఈ క్షోభ ముగింపు కాదు. ఈ వేధింపులు భరిస్తూ పార్టీలో కొనసాగగలుగుతామా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఈ వేధింపులు భరించగలుగుతానా? ఎంత కాలం భరించగలుగుతాను? దీనికి పరిష్కారం ఏంటి? అని కూడా ఊహించలేకపోతున్నా' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా నేడు కెసిఆర్ జన్మదిన వేడుకలు

- తెలంగాణ భవన్‌లో 72 కిలోల కేక్ కట్ చేస్తాం
- బిఆర్ఎస్ నేత సాయికిరణ్ వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి16(ఆర్ఎన్ఎ):

తెలంగాణ రాష్ట్రం అంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే రోజు కేసీఆర్ పుట్టిన రోజు అని బీఆర్ఎస్ నేత తలసాని సాయికిరణ్ యాదవ్ అన్నారు. ఆయన గాంధేయ మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని ధించిన నాయకుడని కొనియాడారు. తెలంగాణభవన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెచ్చిన తెలంగాణను పదేండ్లలో దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్ళిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. తెలంగాణ జాతిపితగా కేసీఆర్‌ను గౌరవవిస్తారని, రేపు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టినరోజు ఘనంగా జరుపుతున్నామని తలసాని సాయికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్, హరీష్ రావుతోపాటుగా తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితర సీనియర్ నేతలు అందరూ పాల్గొంటారని చెప్పారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ 72వ పుట్టినరోజు సందర్భంగా 72 కిలోల కేక్ కటింగ్ ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రావణ కాష్టంగా మారిందని సాయికిరణ్ అన్నారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు ఏ ముఖ్యమంత్రి కూడా ప్రచారం చేసిన దాఖలాలు లేవని అన్నారు. ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ పార్టీకి 42 శాతం ఓటు షేర్ వచ్చిందని చెప్పారు. రేవంత్ రెడ్డి ఆయన జీవిత కాలంలో మళ్ళీ ముఖ్యమంత్రి కాలేడని అన్నారు. రౌడీయిజం ఎన్నో ఏండ్లు సాగదని వ్యాఖ్యానించారు. పదేండ్లు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలా తాము కూడా వ్యవహరిస్తే ఆ పార్టీ ఉండేదే కాదన్నారు. కేసీఆర్‌ను తక్కువ చేసి మాట్లాడినంత మాత్రాన ఆయన పవర్ తగ్గదని, ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటారని అన్నారు. గాంధేయ మార్గంలో ఉద్యమం ఎలా చెయ్యాలో కేసీఆర్ తమకు నేర్పించారని చెప్పారు. ఉద్యమాలు తమకు కొత్తకాదని, తమ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొంటామని అన్నారు. తెలంగాణ భవన్‌లో డప్పు వాయిద్యాలతో కోలాహలంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు జరుగుతాయని తలసాని సాయికిరణ్ చెప్పారు. బీఆర్ఎస్ శ్రేణులు గ్రేటర్ హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో స్థానికంగా తమ కార్యక్రమాలు ముగించుకొని తెలంగాణ భవన్‌కు రావాలని కోరారు.

## పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి, పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇందుకోసం పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన , ఉద్యోగాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా 'డెవలప్మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 'నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్ అనే నినాదంతో ముందుకు సాగుతామని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ప్రధాని మోడీతో ఫ్రాన్స్ అధ్యక్షుడి భేటీ

సందర్భంగా ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపైనా, ప్రాంతీయ ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై చర్చలు జరపనున్నారు. రేపు మోడీ, మాక్రాన్‌లు ముంబయిలో కలవనున్నట్లు అధికారిక ప్రకటన తెలిపింది. మధ్యాహ్నం 3.15 నిమిషాల నుంచి 5.15 నిమిషాల దాకా ముంయిలోని లోక్‌భవన్‌లో ఇద్దరు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు.

## ఎఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం గర్వకారణం

భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని.. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమిట్ మన దేశంలో జరుగుతుండడం గర్వకారణమన్నారు. సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచదేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నేటినుంచి 20వ తేదీ వరకు దిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల ఎకోసిస్టమ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం.

## మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

విజయం సాధించడం పార్టీ బలోపేతానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని రామచందర్ రావు అన్నారు. భైంసాలో బీజేపీ విజయం సాధించకుండా చేయాలని చాలా ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 15 మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టిపోటీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ది రాష్ట్రంలో బీజేపీ ప్రభావం పెరుగుతున్నదానికి నిదర్శనమని రామచందర్ రావు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ బీజేపీకి ఉత్సాహాన్ని నింపాయని రామచందర్ రావు పేర్కొన్నారు.

## శబరిమల తదితర ప్రాంతాల్లో మహిళలకు ప్రవేశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి16 : కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన 67 పిటిషన్లపై త్వరలో విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. పలు మతపరమైన ప్రదేశాలలో మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక నివేదికలు సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ అంశంపై విచారణ చేపట్టేందుకు 9 మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించింది. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టడానికి ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు రెండు వారాల సమయం కేటాయిస్తున్నట్లు అత్యున్నత న్యాయస్థానం ప్రకటించింది. ఈ అంశంపై ఏప్రిల్ 7న ఉదయం 10.30 గంటలకు విచారణ ప్రారంభమవుతుందని తెలిపింది. శబరిమలతో పాటు దర్గాలు, మసీదుల్లోకి ముస్లిం మహిళల ప్రవేశం, ఇతర మతస్థుల్ని పెళ్లాడే పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవడం వంటి అంశాల పైనా విచారణ జరపనుంది. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటుచేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమిక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు తెలిపారు.

## కరీంనగర్‌పై బిజెపి జెండా

సందిగ్ధత కొనసాగింది. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ రెండ్రోజుల క్రితం ధీమా వ్యక్తం చేసినా ఆదివారం చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తిని రేపాయి. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం, ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్(ఏఐఎఫ్‌బీ) సభ్యులు, స్వతంత్రులు కలిసి ఎలాగైనా కార్పొరేషన్‌ను తమకు అనుకూలంగా మలచుకోవాలనే విధంగా చక్రం తిప్పారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు నిర్వహించారు. మేయర్ పదవి కోసం ఇరువర్గాలు భాజపా, కాంగ్రెస్ మధ్య సంఖ్యాపరంగా దోబూచులాట కొనసాగింది. చివరికి మేయర్ పీఠాన్ని భాజపా దక్కించుకోవడంతో ఉత్కంఠకు తెరపడింది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థికి 21 మంది కార్పొరేటర్లు మద్దతు పలికారు. బీఆర్ఎస్ తటస్థంగా వ్యవహరించింది. బీఆర్ఎస్ ఎటువైపు మొగ్గు చూపకుండా తటస్థంగా ఉండటంతో, బీజేపీ అభ్యర్థి 34 ఓట్లతో విజయం సాధించారు. దీంతో మొదటి సారి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ దక్కించుకుంది.ఇటీవలి మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా.. బీజేపీ 30 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 స్థానాలు, బీఆర్ఎస్ 9 స్థానాలు, స్వతంత్రులు 8 స్థానాలు, ఎంఐఎం 3 సీట్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెండు స్థానాల్లో విజయం సాధించాయి. ఇక్కడ ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఈ ఫలితాలతో హంగ్ నెలకొన్నప్పటికీ.. స్వంతంత్రులు, ఇతరుల అభ్యర్థులతో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకుంది.

## పౌరసేవల తీరు ప్రశంసనీయం

కితాబిచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు గేట్స్‌కు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న తీరునూ పరిశీలించారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్‌గేట్స్ ప్రశ్నించగా.. బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో కొనసాగుతున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి కూడా ఈ సందర్భంగా బిల్‌గేట్స్ ఆరా తీశారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటిస్ లాంటి పరీక్షల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కుప్పంలో అమలు చేసిన సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ 'నైస్' అంటూ కొనియాడారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్‌స్టైల్, ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగు పరిచేలా చూస్తున్నామని సీఎం వివరించారు. అందుకు బిల్‌గేట్స్ 'గ్రేట్' అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలనూ బిల్‌గేట్స్ అడిగి తెలుసుకున్నారు. రాజధాని నిర్మాణ తీరును బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించగా.. గ్రేట్ వర్క్ అంటూ కొనియాడారు.

## నారాయణపేట చైర్‌పర్సన్‌గా శ్వేతాయాదవ్

నారాయణపేట,ఫిబ్రవరి16 :మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. అత్త చేతిలో కోడలు ఓడిపోయిన సంఘటన నారాయణపేట మున్సిపాలిటీలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఎంపీ డీకే అరుణ 4వ వార్డు కౌన్సిలర్ శ్వేత యాదవ్ (బీజేపీ) కు మద్దతు తెలిపింది. దీంతో మెజారిటీ సభ్యులు కూడా మద్దతు శ్వేత యాదవ్‌కు సపోర్ట్ చేయడంతో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. అదే సమయంలో స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి (డీకే అరుణ కోడలు) మద్దతు తెలిపిన 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ శ్వేత గౌడ్‌కు సరిపడా సభ్యుల బలం లేకపోవడంతో ఓటమి పాలయింది. దీంతో అత్త డీకే అరుణ చేతిలో కోడలు పర్ణిక రెడ్డి ఓడినట్లు అయ్యింది.

# సంపాదకీయం

## పక్కా నీటి ప్రణాళికలే మేలు !

పోలవరం సహా అనేక ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదు. పోలవరం పన్నెండేళ్లుగా నానుతోంది. నాలుగైదే ళ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదు. ఏయేటి కాయేడు నిర్మణ ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. రాయలసీమతో సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటి గురించి పట్టించుకోకుండా కొత్తగా నల్లమలసాగర్ పేరుతో చంద్రబాబు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడం వెనక పెద్ద వ్యూహం ఉండివుంటుంది. తెలంగాణలో కూడా కాళేశ్వరంను తిడుతూ రెండేళ్లుగా కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో గెలవడంతో తమకు ప్రజల మద్దతు ఉందని చెప్పుకోవడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చలేరు. ఇక్కడా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటిని పూర్తి చేసేందుకు రేవంత్ ప్రభుత్వం సంకల్పం ప్రకటించాలి. అంతే తప్ప ఎంతసేపు ఎన్నికలు, ఫలితాలు వంటివాటితో పొంగిపోరాదు. నీటిని వాడుకోవడం ఎలా అన్న దానిపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కసరత్తు చేయాలి. వ్యవసాయరంగంలో విప్లవం సాధించా లంటే నీటి యాజమాన్యం కూడా ముఖ్యం. ఇకపోతే రెండేళ్ల యినా చేయాల్సిన పనులు చేయకుండా ఎంతసేపు జగన్‌ను ఆడిపోసుకోవడంతోనే కలం గడిపేస్తున్నారు. అలాగే 2027 జూన్ కంటే ముందే పోలవరం జాతికి అంకితం చేస్తామన్నది తొలి కార్యాచరణ కావాలి. ఆ ప్రాజెక్టు పూర్తి చేశాక నదుల అనుసంధానం చేపడతా మని, పోలవరం నుంచి నీటిని నల్లమల సాగర్‌కు తీసుకెళ్తామని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ప్రాధాన్యత ఇవ్వకుండా లేని ప్రాజెక్టుతో వివదాలు సృష్టించడం, కేంద్రంపై ఒత్తిడి తేవడం వంటివన్నీ అనవసర విన్యాసాలు తప్ప మరోటికాదు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్యతో ముందుకు సాగాల్సిన అసవరం ఉంది. ఒకప్పుడు తాను ఉమ్మడి ఎపికి సిఎంగా చేశానని గుర్తించి చంద్రబాబు నడవాల్సి ఉంది. అంతేగాక వివాదాస్పదంగావున్న నల్లమల సాగర్ మాట ఇప్పుడు చెప్పడం ద్వారా తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత, సౌభ్రాతృత్వానికి ఇబ్బందులు తెచ్చుకోవడమే అవుతుంది. అంతేగాక తక్కువ ఖర్చుతో సత్వర ఫలితాలి చ్చే పెండింగ్ ప్రాజెక్టుల్ని పూర్తి చేయడం అవసరం. కానీ అలా జరగడం లేదు. ఇకపోతే ఈరాష్ట్రంలో నీటి వినియోగానికి సంబంధించి కొత్త పాలసీ తీసుకువస్తున్నట్టు కథనాలొచ్చాయి. ప్రస్తుతం విద్యుత్ రంగంలో అమల్లో ఉన్న రెగ్యులేటరీ కమిషన్‌లా నీటి వినియోగానికి కూడా ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వచ్చింది. గతంలోనే ప్రపంచబ్యాంకు సాగు నీటికి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం, అందులో భాగంగా సాగునీటి మీటర్ల ఏర్పాటుకు ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విఫలయత్నం చేసిన విషయాలు ప్రజల స్మృతి పథం నుండి ఇంకా తొలగిపోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేయడం అన్నదాతలతో సర్కారు కయ్యం తెచ్చుకోవడమే అవుతుంది. నీటి సరఫరాకు చేస్తున్న ఖర్చుకు తగ్గట్టుగా ప్రజల నుండి వసూలు చేసే పన్నులు ఉండేలా చూడటం కూడా పాలసీలో భాగమంటు న్నారు. యూజర్ ఛార్జీలు వసూలు చేయకపోతే భవిష్యత్ నిర్వహణ కష్టం అవుతుందని తొలుత పరిశ్రమల తో ప్రారంభించి, ఆ తరువాత అందరికీ దీనిని విస్తరించే అవకాశం ఉందని సమాచారం. అంతకన్నా ముఖ్యం గా నీటి వినియోగ ప్రాధాన్యతల్లోనూ సర్కారు మార్పులు చేయబోతున్నదని వస్తున్న వార్తలు ఆందోళన కరం. ప్రతి ఎకరాకు సాగునీరందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని అమరావతిలో నిర్వహించిన నీరు–ప్రగతి, జలహారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు సూచించడం మంచిదే! అలాగే ఈ ఏడాది నుంచి ఖరీఫ్ సాగును ముందస్తుగా ప్రారంభించాలని తుపానుల వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులను సన్నద్ధం చేయాలని, కాల్వలకు మే 15 కల్లా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం స్వాగతించదగినది. 'వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలని, పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలిచిన నీటిని భూగర్భ జలాలుగా మార్చి భూమినే జలాశయంగా మార్చాలి?' అని చెప్పడం బాగానే వుంది. రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయని, వీటన్నిటిలో 1,300 టిఎంసిలకు పైగా నీటిని నిల్వ చేసుకోగలమనీ, ఈ ఏడాది 862 టిఎంసిల నీళ్ల మన జలాశయాల్లో నిల్వ ఉన్నాయని వాస్తవాలు వివరించారు. వరిసాగు తగ్గించి ఎక్కువ మంది రైతులు ఉద్యాన పంటలు, తృణ ధాన్యాల వైపు దృష్టి సారించాలనడం పంటల సరళిని ఏకపక్షంగా మార్చడం మంచిదే అయినా భూములు, నీటి అనుకూలత వంటి విషయలను రైతులతో చర్చిస్తే మంచిది. పంటల సరళిలో మార్పు ఎంతో ప్రణాళికాబద్ధంగా జరగాలే తప్ప హడావుడిగా చేయరాదు. ఆయా పంటల సాగుకు భూసార అనుకూలతలు, నీటిపారుదల సౌకర్యాల లభ్యత లేదా కొరత, పంటల ఉత్పత్తుల వినియోగం, నిల్వ అవకాశాలు, మార్కెట్ పరిస్థితులు వగైరా అనేక అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేశాకనే నిర్ధారించుకొని, అవసరమైన ప్రోత్సాహకాలిచ్చి అన్నదాతలను అటువైపు మళ్లించవలసి వుంటుంది. కానీ ఆ తరహా ఆలోచనలు, తగిన సన్నాహాలు చేయకుండా ఇటువంటి సలహాలివ్వడం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు. ఇప్పటికే ప్రభుత్వం పంటలకంటే పరిశ్రమలకు, జెన్‌కో అధ్వర్యంలోని జల విద్యుత్ కన్నా కార్పొరేట్లు తెస్తున్న పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులకూ మొగ్గ చూపుతున్న వైనం ద్యోతకమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్తగా తెచ్చే జల విధానం పై ఎవరికైనా సందేహాలు కలగడం సహజం. ఏదిఏమైనా అంతర్జాతీయ జల సూత్రాల ప్రకారం ప్రజలకు తాగు నీరు, పంటలకు సాగు నీరు, జల విద్యుత్, ఆ తరువాతనే పరిశ్రమలు, ఇతర అవసరాలనే ప్రాధాన్యత క్రమానికి లోబడి ప్రభుత్వం వ్యవహరించడం సబబుగా ఉంటుంది. ఉన్ననీటి వనరులను వాడుకోవడం, అసవరమైన పంటలను పండించడం, రైతులకు లాభాలు చేకూర్చడం అన్నది ఓ ప్రణాళికా బద్ధంగా సాగాల్సిన విషయం.

# ఒక్క మాత్రతో నులి పురుగులను నులిమేద్దాం

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### ఫిబ్రవరి 17న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై.. గోడపత్రాల ఆవిష్కరణ



కడప, ఫిబ్రవరి 16 :(విజన్ ఆంధ్ర): నులిపురుగులను నులిమేస్తేనే సమాజానికి ఆరోగ్యకరమైన భావిభారత పౌరులను అందివ్వగలమని. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.సోమవారం రాత్రి కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో "ఈనెల 17న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం" పై. జేసీ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, డిఎంహెచ్ఓ డా. నాగరాజు లతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ఈ నెల 17వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను అన్ని పాఠశాలలు, జూ.కళాశాలలలో. విద్యార్థులకు పంపిణీ చేయనున్నారు. ఇందు కోసం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్, పంచాయతీ, పట్టణ, గ్రామీణ అభివృద్ధి శాఖా అధికారులను సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.కంటికి కనిపించని శత్రువు, ఒంటికి హాని కలిగించే రుధిర పురుగు నులిపురుగు అని.ఇది మనిషి పేగుల్లో మకాం వేసి రక్తాన్ని పీల్చి పిప్పిచేస్తూ రక్తహీనతనుకలిగిస్తుందన్నారు.నులి పురుగులు అదిక శాతం అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయని.. అందుకోసం నులిపురుగులను ఒంట్లోకి చేరకుండా, ఒంట్లోకి చేరిన నులి పురుగులను నశింపజేసే చర్యలను సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాలలో వంట ఏజెన్సీలో వంట నిర్వాహకులు, ఉపాధ్యాయులు కూడా ముందుగా అల్ బెండజోల్ మాత్రలనుతీసుకోవాలన్నారు. అలాగే పిల్లలు సులభతరంగా ఈ మాత్రలను తీసుకునేలా ప్రోత్సాహం, అవగాహన కల్పించాలన్నారు.జాతీయ నులి పురుగుల దినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 17వ తేదీన, 24వ తేదీన నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. ఇందు కోసం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈమేరకు మాత్రలను ఇప్పటికే అంగన్వాడీలు, స్కూళ్లు, కళాశాలలకు తరలించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు మరియు అంగన్ వాడి కేంద్రాలలో ఏడాది వయసు నుంచి 19 ఏళ్ల వయసు ఉన్న పిల్ల లందరికి ఈ మాత్రలను వేయాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,ఆశా కార్యకర్తలు మరియు అంగన్ వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక బృందాలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత (గోర్లు కత్తిరించుకోవడం, భోజనానికి ముందు, మల విసర్జన తరువాత చేతులు సబ్బుతో కడుక్కోవడం) కాళ్ళకు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా మరుగు దొడ్లను వాడటం, వంటి అంశాలపై "ఆరోగ్యవిద్య" ద్వారా అవగాహన కల్పిస్తారన్నారు.గోడ పత్రాల ఆవిష్కరణ.అనంతరం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై.. రాష్ట్రవైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వారు ప్రచురించిన గోడ పత్రాలను సంబందిత జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, జిల్లా విద్యశాఖదికారి శంశుద్దీన్, వయోజన విద్య డిడి వెంకట సుబ్బారెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో సునీత, సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి, డిఆర్డీఏ ఏపీడి ప్రసాద్, మెప్మా అధికారులు, ఆనంద్ నాయక్, సురేష్ కుమార్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, డిసిహెచ్ఎస్ డా.హిమదేవి, కే ఎంసి మెడికల్ ల్ ఆఫీసర్ డా. రమేష్, అదనపు డిఎంహెచ్ఓ డా. ఉమామహేశ్ కుమార్, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య నిందితుల్ని వెంటనే శిక్షించాలి

### బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్

మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ) : రంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులు యండి. ఖాదీర్ పై దాడి చేసి హత్య చేసిన నిందితుల్ని కఠినంగా శిక్షించాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మెట్ పల్లి కోర్టులో న్యాయవాదులు ఖాదీర్ హత్యకి నిరసనగా విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులపై జరిగే దాడుల్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, నిందితులపై కఠిన సెక్షన్లు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ గజేల్లి రాందాస్, క్యాషియర్ పడిగేల శ్రీనివాస్, మహిళా ప్రతినిధి ఆకుల మానస, ఏజిపి అబ్దుల్ హఫీజ్, న్యాయవాదులు తస్నీర్ శ్రీనివాస్ రావు, మగ్గిడి వెంకట నర్సయ్య, వలియోద్దీన్, ఏలేటి రామ్ రెడ్డి, దయాకర్ వర్మ, కట్టా నర్సాగౌడ్, పసునూరి సుదర్శన్, సురభి అశోక్, సంగ విజయ్, కోట



రాజరెడ్డి, రాంపల్లి జగన్, గురిజెల గోపి, రాసభక్తుల రాజశేఖర్, గుమ్మడి రాజేశ్వర్, మగ్గిడి నర్సయ్య, మన్నె గంగాధర్, ద్యావని సత్యనారాయణ, బాస రాములు, చింతకుంట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కరువు భత్యం ఉద్యోగుల హక్కు




భారతదేశంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు పొందే కరువు భత్యం (డి.ఎ) ప్రభుత్వం దయతో ఇచ్చే సాయం కాదు. అది వారి శ్రమకు, సేవలకు, అలాగే జీవన వ్యయాల పెరుగుదలకు అనుగుణంగా కల్పిం చాల్సిన చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన హక్కు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. వైద్య ఖర్చులు భరించలేనం తగా పెరిగాయి. గృహ, విద్య, రవాణా వ్యయాలు తీవ్రమయ్యాయి. అయితే, ఈ పెరిగిన భారానికి తగిన పరిహారమైన డి.ఎ మాత్రం ఇవ్వలేదు. ఇది సామాజిక న్యాయం, సంక్షేమ పాలన స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం.ఇటీవల గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ విషయంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. "కరువు భత్యం ఉద్యోగుల హక్కు. దాన్ని నిరాకరించడం లేదా నిరవధికంగా వాయిదా వేయడం సమంజసం కాదు." అని కోర్టు స్పష్టంగా పేర్కొన్నది. ఈ వ్యాఖ్యానంతో, డి.ఎ ను ఒక దానంగా కాకుండా చట్టబద్ధమైన హక్కుగా పరిగణించాల్సిందేనని న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది. ప్రభుత్వాలు ఆర్థిక ఇబ్బందులను చూపుతూ ఉద్యోగుల హక్కులను కాలరాయలేవని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.ఉద్యోగులతో పోలిస్తే పెన్షనర్ల పరిస్థితి ఇంకా క్లిష్టమైనది. వారికి ఇతర ఆదాయ వనరులు ఉండవు. వయస్సు కారణంగా వైద్య అవసరాలు అధికంగా ఉంటాయి. కుటుంబ సభ్యులపై ఆధారపడే పరిస్థితులు పెరుగుతాయి. అటువంటి స్థితిలో డి.ఎ / డి.ఆర్ (డియర్‌నెస్ రిలీఫ్) నిలిపివేయడం అంటే వారిని ఆర్థికంగా అశక్తులను చేయడమే. పెన్షన్ అనేది దానం కాదు–అది ఉద్యోగ కాలంలో చేసిన సేవలకు ప్రతిఫలం. అందులో భాగమైన డి.ఆర్ ను నిలిపివేయడం మానవ హక్కుల ఉల్లంఘనకు సమానం.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం గడిపే హక్కు ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు కూడా పౌరులే. అందువల్ల ప్రభుత్వాల బాధ్యత ఏమిటంటే డి.ఎ బకాయిలను పూర్తిగా, వెంటనే చెల్లించాలి. ఆలస్యానికి తగిన వడ్డీతో సహా పరిహారం ఇవ్వాలి. భవిష్యత్తులో డి.ఎ ఫ్రీజ్ వంటి నిర్ణయాలు తీసుకోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలి. అభివృద్ధి పేరుతో, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలు, ఆ అభివృద్ధిని మోసుకొచ్చిన ఉద్యోగుల హక్కులను విస్మరించడం ఘోర అన్యాయం. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ఉద్యోగ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు సంవత్సరాలుగా నిరంతర ఉద్యమాలు చేస్తున్నాయి. వారి డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయి. డి.ఎ బకాయిలను వెంటనే చెల్లించాలి. పి.ఆర్.సి ల అమలులో డి.ఎ ను సముచితంగా విలీనం చేయాలి. పెన్షనర్లకు సమాన న్యాయం కల్పించాలి. ప్రభుత్వాలు ఇకనైనా న్యాయస్థానాల తీర్పులను గౌరవించాలి. ఉద్యోగులు, పెన్షనర్ల విశ్వాసాన్ని నిలబెట్టాలి.

# ప్రాణాంతకంగా రక్తహీనత

### చిన్నారుల్లో 67%, మహిళల్లో 57 % ఎనీమియా
### ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5 తాజా డేటాలో వెల్లడి

న్యూఢిల్లీ : మనదేశంలో ఐదేళ్లలోపు చిన్నారులు, మహిళల్లో రక్తహీనత ప్రాణాంతకంగా మారుతోంది. పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపం వల్లే రక్తహీనత ఏర్పడుతోందని, ఈ సవాలును తక్షణమే పరిష్కరించా లని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్–5) తాజా డేటా చెబుతోంది. ఐదు సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ముగ్గురు చిన్నారుల్లో ఇద్దరు... అంటే 67.1శాతంమందిరక్తహీనతతో బాధపడు తున్నారని ఆ డేటా తెలిపింది. శిశువులకు జన్మనిచ్చే వయసున్న (15–49 సంవత్సరాలు) మహిళల్లో 57 శాతం మందిని కూడా ఇదే సమస్య వేధిస్తోంది. గర్భిణుల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వారిలో సగానికి పైగా మహిళలు రక్తహీనతతో బాధపడుతు న్నారు.

దీనివల్లతల్లులకేకాదు...
పుట్టబోయే బిడ్డలకుకూడా ప్రమాదమే.


గర్భిణుల్లో ఇన్ఫెక్షన్లు, అలసట: రక్తహీనత (అనీమియా) సమస్య ఉన్న గర్భిణులు తరచూ ఇన్ఫెక్షన్లు, అలసటకు గురవుతున్నారు. అనేక ప్రమాదకరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్నారుల శరీరం వేగంగా, మెదడు చురుకుగా అభివృద్ధి చెందాల్సిన తరుణంలో రక్తహీనత కలిగితే వారు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు అధికమవుతాయి. వారిలో వృద్ధి కుంటుపడుతుంది. చదువు కూడా నెమ్మదిస్తుంది. తల్లుల విషయానికి వస్తే కనిపించని ఆకలి సమస్య వారి శక్తిని నిర్వీర్యం చేస్తుంది. వారిలో ఉత్పాదక సామర్థ్యం తగ్గిపోతుంది. కుటుంబాల బాగోగులను సరిగా చూసుకోలేరు. సమస్యను సకాలంలో పరిష్కరించలేకపోతే అది తరతరాలుగా వెంటాడుతూనే ఉంటుంది. రక్తహీనతకు కారణం శరీరంలో ఇనుము (ఐరన్) లోపించడమే. ఇది కేవలం ఆహార సమస్య మాత్రమే కాదు. పేదరికం, ఆహార అభద్రత, తరచుగా ఇన్ఫెక్షన్లకు గురి కావడం, పరాన్నజీవుల దాడి, మాతా శిశు ఆరోగ్య సేవలు సరిగా అందుబాటులో లేకపోవడం వంటివి ప్రధాన కారణంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలు, పేదలు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో ఐరన్ లోపంపై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. సమస్యను గుర్తించిన తర్వాత, అది ప్రమాదకరంగా పరిణమించిన తర్వాత, శాశ్వత ప్రభావాన్ని చూపిన తర్వాత చికిత్స కోసం పరుగులు పెడుతున్న పరిస్థితి ఉంది.



గత పదేళ్లలో మహిళల్లో రక్తహీనత 4 శాతం పెరుగుదల: ఎన్ఎఫ్‌హెచ్ఎస్–5 డేటా ప్రకారం పిల్లల్ని కనే వయసున్న మహిళల్లో రక్తహీనత సమస్య గత పదేళ్లలో నాలుగు శాతం పెరిగింది. సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం 2019లో ఎనీమియా ముక్త్ భారత్ (ఎఎంబి) పేరిట ఓ కార్యక్రమాన్ని చేపట్టినా... ఈ సమస్య తగ్గకపోగా, పెరగడం గమనార్హం. మాతా శిశువులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించడం ద్వారా సమస్యను చాలావరకూ పరిష్కరించవచ్చు. బియ్యం, గోధుమ పిండి, వంట నూనె, పాలు, ఉప్పు వంటి పదార్థాలకు అత్యవసర విటమిన్లు, ఖనిజాలు కలిపితే అదే బలవర్ధకమైన ఆహారం అవుతుంది. ఐరన్, బలవర్ధక ఆహారం శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతాయి. రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేస్తాయి. గర్భిణుల్లో తీవ్రమైన రక్తహీనతను నివారిస్తాయి. ప్రసవ సమయంలో ఇబ్బంది లేకుండా చేస్తాయి. ఐరన్, ఫోలిక్ యాసిడ్ సప్లిమెంట్ల సరఫరాను పెంచితే సమస్యకు కొంతమేర చెక్ చెప్పవచ్చునని నిపుణులు చెబుతున్నారు. మాతా శిశువులకు అవసరమైన ఆహారాన్ని అందించే ఏర్పాట్లు చేయడం, రక్తహీనతకు కారణాలేమిటనే దానిపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడితేనే ఈ సమస్యను ఎదుర్కోగలుగుతామని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# నిజామాబాద్ మేయర్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్

### ఎంఐఎం మద్దతుకు తోడు ఎక్స్ అఫీషియోల బలం
### మేయర్‌గా ఎన్నికైన ఉమారాణి



నిజామాబాద్, ఫిబ్రవరి16 : నిజామాబాద్ నగర మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందనే దానిపై ఏర్పడిన ఉత్కంఠ ఎట్టకేలకు సోమవారం వీడింది. నిజామాబాద్ మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఆ నగర మేయర్‌గా ఉమారాణిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. నిజామాబాద్ నగరంలో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో నగర ఓటరు బీజేపీకి 28, కాంగ్రెస్‌కు 17, ఎంఐఎంకు 14, బీఆర్ఎస్ పార్టీకు 1 కట్టబెట్టాడు. అయితే మేయర్ పీఠం దక్కాలంటే.. మ్యాజిక్ ఫిగర్ 31 రావాల్సి ఉంటుంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్‌కు మూడు అడుగుల దూరంలో బీజేపీ నిలిచిపోయింది. అలాంటి వేళ.. మేయర్ పీఠం కోసం అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేపట్టింది. దాంతో ఎంఐఎంను తన దారికి తెచ్చుకొంది. దాంతో ఈ రెండు పార్టీలు కలిస్తే.. 31 సీట్లు వచ్చినట్లు అయింది. అలాగే ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్లు కూడా కలిసి.. మరో రెండు ఓట్లు ఆ పార్టీకి వచ్చి చేరాయి. అలాగే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఒక్క అభ్యర్థి సైతం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయాడు. దాంతో ఈ పీఠం సులువుగా కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. అదీకాక పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సొంత జిల్లా కావడంతో.. నిజామాబాద్ నగర మేయర్ పీఠాన్ని ఆయన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దాంతో ఆ పీఠం కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. బిజెపి మెజార్టీ సీట్లు సాధించిన ఫలితం దక్కలేదు. నిజామాబాద్ నగర మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడంతో స్థానిక ఎంపీ, బీజేపీ సీనియర్ నేత ధర్మపురి అర్వింద్ సోమవారం స్పందించారు. మూడు ఓట్ల తేడాతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెల్చు కుందన్నారు. బీజేపీని ఓడించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని మండిపడ్డారు కాళేశ్వరం, ఈ కార్ రేసింగ్ తదితర కేసుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారో ఈ రోజు అర్థమైందమ న్నారు.ఇందూరులో బీజేపీని ఓడించడానికి అనైతిక పొత్తుకు శ్రీకారం చుట్టారంటూ వారిపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓటమిలో కాంగ్రెస్ రంగు పూసుకుని తిరిగే పోలీసుల హస్తం కూడా ఉందని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ ఐదేళ్ల పదవి పూర్తయ్యే లోపు ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తామని ఆయన శపథం చేశారు.

# భారత సైన్యంలో అగ్నివీర్ కొలువులు: దరఖాస్తుల ఆహ్వానం – జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16,( విజన్ ఆంధ్ర) దేశసేవ చేయాలనుకునే యువతకు భారత సైన్యంలో చేరేందుకు అగ్నివీర్ నియామకాలు మంచి అవకాశమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. 2027 రిక్రూట్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి అన్ని విభాగాల్లో అగ్నివీర్ పోస్టుల భర్తీకి ఆర్మీ నోటిఫికేషన్ విడుదలైందన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని, ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ www.joinindianarmy.nic.in లో నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ ఫిబ్రవరి 13, 2026 నుండి ఏప్రిల్ 01, 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

# ప్రశాంతంగా నిజామాబాద్ మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు

## మేయర్‌గా కూరగాయల ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ ఎన్నిక



నిజాంబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17:జిల్లాలోని Nizamabad Municipal Corporationతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ప్రత్యేక సమావేశాలు సోమవారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేయడంతో పాటు మేయర్/డిప్యూటీ మేయర్, చైర్‌పర్సన్/వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గదర్శకత్వంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రిసైడింగ్ అధికారులు తెలుగు అక్షరమాల క్రమంలో సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కూడా హాజరై ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. సాధారణ పరిశీలకుడు సీహెచ్. సత్యనారాయణ రెడ్డి ఎన్నికలను పర్యవేక్షించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు కోరం నిర్ధారించిన అనంతరం ఎన్నికల ప్రక్రియ చేపట్టారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా 49వ డివిజన్ కార్పొరేటర్ కూరగాయల ఉమారాణి, బీజేపీ అభ్యర్థిగా జి. స్రవంతి రెడ్డి పోటీ చేశారు. డిప్యూటీ మేయర్ పదవికి ఎఐఎంఐఎం తరపున సల్మా తహసీన్, బీజేపీ అభ్యర్థిగా బంటు రాము పోటీ పడ్డారు. చేతులెత్తే విధానంలో జరిగిన ఓటింగ్‌లో మొత్తం 65 మంది సభ్యులలో 34 మంది కాంగ్రెస్ అభ్యర్థి కూరగాయల ఉమారాణికి, ఎఐఎంఐఎం అభ్యర్థి సల్మా తహసీన్‌కు మద్దతు తెలిపారు. బీజేపీ అభ్యర్థులకు 31 మంది మద్దతు లభించింది. దీంతో ఉమారాణి మేయర్‌గా, సల్మా తహసీన్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తూ, ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదే విధంగా బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తూము పద్మాశరత్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా ఇలియాస్ అలీ; ఆర్మూర్‌లో చైర్‌పర్సన్‌గా లహరి స్వామి, వైస్ చైర్‌పర్సన్‌గా కాటిపల్లి వెంకట్ రెడ్డి; భీంగల్‌లో చైర్‌పర్సన్‌గా బి. నాగమణి స్వామి, వైస్ చైర్‌పర్సన్‌గా లత ఎన్నికయ్యారు. మొత్తంగా జిల్లాలోని మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు ప్రశాంతంగా ముగిశాయి.

## మున్సిపల్ ఎన్నికల పరిశీలకుడు హనుమంత్ నాయక్‌ను శాలువాతో సన్మానించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి , ఫిబ్రవరి 16, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తైన నేపథ్యంలో సోమవారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో ఎన్నికల సాధారణ పరిశీలకుడు హనుమంత్ నాయక్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శాలువాతో సత్కరించి, మెమెంటోను అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, మెప్మా పీడీ సీవీఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ములుగు మున్సిపాలిటీ చైర్మన్‌గా చింతనిప్పుల చంద్ర కళ, వైస్ చైర్మన్‌గా ఆసియా షాహిన్ ఎన్నిక



ములుగు ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు 20 మంది కౌన్సిలర్ లతో ఆర్డీవో వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. 06వ వార్డు కౌన్సిలర్ ములుగు మున్సిపాలిటీ చైర్మన్ గా చింతనిప్పుల చంద్ర కళ, 14 వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎక్స్ అఫిషియో మెంబర్ మరియు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ పర్యవేక్షించారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

(భూసేకరణ,పునరావాస,పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

గెజిట్ నెంబరు.నెం.18/2026
సంఖ్య . G2 967/2025 తేది:17-01-2026

ఫారం-7
(డిక్లరేషన్ రూడీ ప్రకటన)

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని గంగారం గ్రామము వద్ద ప్యాకేజి నెం.29 మార్కేండయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లి కెనాల్ మైనర్ 1ఆర్ గ్రామ పరిధినందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.6.23 1/2 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా మార్కేండేయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లి కెనాల్ మైనర్ 1 ఆర్ నిమిత్తం సేకరించ వలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 6.23 1/2 గు॥ భూమి మార్కేండయ లిఫ్ట్ యొక్క శాయినిపల్లి కెనాల్ మైనర్1 ఆర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూడీ ప్రకటన చేయడ మైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామం: గంగారం మండలం: బిజినపల్లి జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర.సం | సర్వే నెం/ ఎస్.డి నెం | పట్టా/ ఇనాం etc,, | భూవర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 480 | లావుని పట్టా | మెట్ట | 2.36 | తిరుపతయ్య తండ్రి బాలపీరు (0.03)<br>పిట్టల రాములు తండ్రి (0.03)<br>అలివేలు భర్త తిరుపతయ్య (0.07)<br>కుర్మయ్య తండ్రి బాలయ్య (0.03)<br>పర్వతాలు తండ్రి బాలయ్య (0.02)<br>చందర్ తండ్రి లింబ్య బాక్ష తండిరి చిన్న కల్య మరియు 4 రైతులు కలిపి (0.27)<br>పీక్లా తండ్రి దాశ్య (0.13)<br>చిన్న నారాయణ తండ్రి గంగపూరి (0.08)<br>గుండూరు నర్సింహ్మా తండ్రి (0.15)<br>దిడ్డి అంజనేయులు తండ్రి (0.15)<br>ఎ.గోపాల్ తండ్రి బద్రు<br>ఎ.శంకర్ తండ్రి లక్ష్మా<br>ఎ.శ్రీను తండ్రి హన్మంతు<br>ఎ.కృష్ణ తండ్రి వస్య<br>ఎ.రాజు తండ్రి వస్య<br>ఎ.శంకర్ తండ్రి వస్య<br>ఎ.రెడ్యా తండ్రి వస్య<br>ఎ.గోరి భర్త హన్మంతు<br>ఎ.శంకర్ తండ్రి పర్శ<br>ఎ.గోపాల్ తండ్రి పర్శ<br>ఎ.బద్య తండ్రి పర్శ<br>ఎ.సక్రు తండ్రి పర్శ<br>ఎ.సక్రు తండ్రి తావురు<br>బి.పార్వతమ్మ భర్త వెంకటయ్య<br>పి.హస్లి భర్త లచ్య<br>పి.మత్రు తండ్రి బాపు సింగ్<br>నార్య తండ్రి సోంలా<br>ఎ.సక్రు తండ్రి ఇచ్చ<br>ఎ.అంజి తండ్రి జేత్య<br>ఎ.తారాసింగ్ తండ్రి సేవ్య<br>ఆర్.బోజ్యా తండ్రి హన్మ<br>ఎ.దేవి భర్త గోప్య<br>ఆర్.సోని భర్త బాష<br>ఆర్.రెడ్య తండ్రి హన్మ<br>ఆర్.బద్యతండ్రి హన్మ<br>ఆర్.మంత్రు తండ్రి వసురాం<br>ఇ.సరియా తండ్రి సేవ్య | 487 | 467 | 454 | 62 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 397 | పట్టా | మెట్ట | 0.24 | బాబు తండ్రి చిన్నయ్య (0.07)<br>అంజనేయులు తండ్రి రాములు(0.14)<br>నర్సింహులు తండ్రి (0.03)<br>బి.హృషికేష్ తండ్రి వాసుదేవుడు<br>యం.అనంతమ్మ భర్త అంజన్‌రెడ్డి<br>బి.లోకేష్ తండ్రి వాసుదేవుడు | × | 480 /1 | 463 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 374 | పట్టా | మెట్ట | 0.14 | సాయిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి (0.14) మరియు ఇతరులు దిడ్డి కుర్మయ్య తండ్రి ఎల్లయ్య<br>దిడ్డి అంజనేయులు తండ్రి ఎల్లప్ప<br>బి.యాదమ్మ భర్త వెంకటరెడ్డి<br>జి.శేఖర్‌రెడ్డి తండ్రి చంద్రారెడ్డి<br>దిడ్డి చెన్నయ్య తండ్రి గంగాపురి<br>దిడ్డి నారాయణ తండ్రి గంగపురి<br>జి.మాసిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 375 | పట్టా | మెట్ట | 0.08 | గంగపూరి తండ్రి (0.06)<br>ఎల్లప్ప తండ్రి (0.02)<br>జి.లక్ష్మణ్ తండ్రి దశరథం<br>జి.యాదయ్య తండ్రి దశరథం<br>దిడ్డి లక్ష్మి భర్త చెన్నయ్య<br>ఆర్.లింబ్య తండ్రి నార్య<br>ఆర్.నరెందర్ తండ్రి దెగ్య<br>ఆర్.మౌనిక భర్త దేవ్య<br>దిడ్డిచిన్నమ్మ భర్త కుర్మయ్య<br>ఆర్.రాము తండ్రి దేశ్య<br>దిడ్డి అంజనేయులు తండ్రి ఎల్లప్ప<br>ఆర్.సోంలా తండ్రి తూక్య<br>జి.నర్సింహ్మా తండ్రి నర్సయ్య<br>ఆర్.రాజు తండ్రి నార్య | 374 | 376 | 370 | 398 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 372 | పట్టా | మెట్ట | 0.06 | మంద్య తండ్రి కృష్ణయ్య (0.06)<br>జి.స్వామి తండ్రి నర్సింహ్మా<br>జి.కుర్మయ్య తండ్రి నర్సింహ్మా<br>జి.వెంకటమ్మ భర్త దశరథం<br>జి.సుగుణమ్మ భర్త రాజు<br>జి.అంజనేయులు తండ్రి కొండయ్య<br>పి.మహేష్ తండ్రి లక్ష్మనాయక్<br>జి.పెద్ద నర్సింహ్మా తండ్రి పెద్దరాములు<br>జి.మధు తండ్రి కృష్ణయ్య<br>నర్సింహ్మా తండ్రి కొండయ్య<br>జి.చెన్నమ్మ భర్త చెన్నయ్య<br>శ్రీను తండ్రి కొండయ్య<br>కొండమ్మ భర్త కుర్మయ్య<br>జి.పెద్ద చెన్నమ్మ భర్త హన్మంతు<br>జి.చెన్నమ్మ భర్త కుర్మయ్య<br>జి.కుర్మయ్య తండ్రి చంద్రయ్య<br>జి.యాదయ్య తండ్రి లక్ష్మయ్య<br>జి.వెంకటయ్య తండ్రి లక్ష్మయ్య | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 370 | పట్టా | మెట్ట | 1.06 | బాలమ్మ భర్త లక్ష్మయ్య (0.08)<br>పెద్ద రాములు తండ్రి సింగన్న (0.07 1/2)<br>కుర్మయ్య తండ్రి కొండయ్య (0.05)<br>కుర్మయ్య తండ్రి నర్సింహ్మా (0.03)<br>లక్ష్మయ్య తండ్రి వెంకటయ్య (0.02)<br>పీరు తండ్రి (0.001/2)<br>మత్రు తండ్రి (0.08)<br>రాములు తండ్రి (0.06)<br>హర్య తండ్రి (0.06)<br>శ్రీను తండ్రి కొండయ్య<br>జి.సుగుణమ్మ భర్త రాజు<br>జి.మణెమ్మ భర్త శ్రీను<br>జి.శ్రీరాం తండ్రి జి.కుర్మయ్య జి.కుర్మయ్య తండ్రిచంద్రయ్య<br>సి.పార్వతమ్మ భర్త కృష్ణయ్య<br>జి.పెద్ద నర్సింహ్మా తండ్రి పెద్ద రాములు<br>జి.చంద్రయ్య తండ్రి శింగన్న<br>సుదర్శన్ గౌడు తండ్రి నిరంజన్ గౌడు<br>జి.స్వామి తండ్రి నర్సింహ్మా<br>జి.కొండమ్మ భర్త కుర్మయ్య<br>జి.కరమయ్య తండ్రి నర్సింహ్మా<br>దిడ్డి లక్ష్మి భర్త చెన్నయ్య<br>జి.లక్ష్మణ్ తండ్రి దశరథం<br>జి.యాదయ్య తండ్రి దశరథం<br>జి.మధు తండ్రి కృష్ణయ్య<br>నర్సింహ్మా తండ్రి కొండయ్య<br>బాలమణి భర్త లక్ష్మయ్య<br>జి.అంజనమ్మ భర్త మధు<br>జి.చెన్నమ్మ భర్త చెన్నమ్మ<br>జి.జనార్ధన్ తండ్రి శ్రీను<br>జి.అంజనేయులు తండ్రి కొండయ్య<br>జి.పెద్ద చెన్నమ్మ భర్త హన్మంతు<br>ఎన్.చెన్నయ్య తండ్రి వెంకటయ్య<br>జి.అంజనమ్మ భర్త మధు<br>జి.యాదయ్య తండ్రి లక్ష్మయ్య<br>జి.వెంకటయ్య తండ్రి లక్ష్మయ్య | 372 | 369 | 480/2 | 376 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 371 | పట్టా | మెట్ట | 0.08 | జి.అంజనేయులు తండ్రి కొండయ్య<br>జి.పెద్ద నర్సింహ్మా తండ్రి పెద్దరాములు<br>జి.కుర్మయ్య తండ్రి చంద్రయ్య<br>పి.లక్ష్మి భర్త పి.మహేష్<br>జి.యాదయ్య తండ్రి లక్ష్మయ్య<br>జి.వెంకటయ్య తండ్రి లక్ష్మయ్య<br>బాలామణి భర్త లక్ష్మయ్య<br>జి.లక్ష్మణ్ తండ్రి దశరథం<br>జి.యాదయ్య తండ్రి దశథం<br>జి.సుగుణమ్మ భర్త రాజు<br>జి.మధు తండ్రి కృష్ణయ్య<br>నర్సింహ్మా తండ్రి కొండయ్య<br>జి.పెద్దచెన్నయ్య తండ్రి హన్మంతు<br>జి.స్వామి తండ్రి నర్సింహ్మా<br>జి.కుర్మయ్య తండ్రి నర్సింహ్మా<br>జి.చెన్నమ్మ భర్త చెన్నయ్య<br>జి.పెద్ద చెన్నమ్మ భర్త హన్మంతు<br>జి.అంజనమ్మ భర్త మధు<br>దిడ్డి లక్ష్మి భర్త చెన్నయ్య<br>జి.చెన్నమ్మ భర్త కుర్మయ్య<br>శ్రీను తండ్రి కొండయ్య | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 368 | పట్టా | మెట్ట | 0.14 | ఆర్.పీక్లి భర్త దాసు<br>ఆర్.వెంకటేష్ తండ్రి వాల్య<br>ఆర్.బోజ్య తండ్రి వాల్య<br>ఆర్.హర్య తండ్రి వసురాం<br>ఆర్.శివ తండ్రి సోంలా<br>ఆర్.అంజలి భర్త లింబ్య<br>ఆర్.దేవి భర్త రాజు<br>బి.శ్రీనివాసులు తండ్రి భూమయ్య<br>ఆర్.వసురాం తండ్రి మాత్రు<br>ఆర్.శివుడు తండ్రి ధర్మ<br>ఆర్.హేంలా తండ్రి ధర్మ<br>ఆర్.మన్య తండ్రి ధర్మ<br>ఆర్.జయరాం తండ్రి హర్య<br>ఆర్.భాగ్య భర్త శంకర్<br>ఆర్.ఆంబర్య తండ్రి హర్య<br>ఆర్.శంకర్ తండ్రి పీరు<br>కె.చిట్టెమ్మ భర్త దేవ<br>ఆర్.రెద్య తండ్రి మేఘ్య ఎ.కిషన్ తండ్రి రూప్ల<br>బాలు తండ్రి రూప్ల<br>తోక్య తండ్రి రూప్ల<br>భాస్కర్ తండ్రి రూప్ల<br>మిద్దె చంద్రశేఖర్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి<br>మురళీధర్ తండ్రి చంద్రయ్య<br>ఎ.రాధిక భర్త శివరెడ్డి<br>గోపాల్ సక్రు అంగోత్ తండ్రి సక్రు<br>ఎ.వెంకటేష్ తండ్రి సక్రు<br>ఎ.మోత్య తండ్రి సక్రు<br>రాంజ నాయక్ తండ్రి రూప్ల<br>ఆర్.అశోక్ తండ్రి హర్య<br>ఎ.చక్రధర్ తండ్రి హర్య<br>ఎ.హర్య తండ్రి రాము<br>శంకర్ తండ్రి రూప్ల | 480/1 3/4 | 365 | 364 | 367 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 363 | పట్టా | మెట్ట | 0.01 1/2 | శంకర్ తండ్రి రూప్ల (0.01 1/2)<br>ఆర్.హర్య తండ్రి వసురాం<br>ఆర్.వెంకటేష్ తండ్రి వాల్య<br>ఆర్.బోజ్యతండ్రి వాల్య<br>ఆర్.దేవి భర్త రాజు<br>ఆర్.వాలి భర్త దేశ్య<br>ఆర్.నరేష్ తండ్రి వసుదేవ్<br>ఆర్.పీక్లి భర్త దాసు<br>ఆర్.వాసురాం తండ్రి మాత్రు<br>ఆర్.శివుడు తండ్రి శివుడు<br>ఆర్.హేంలా తండ్రి ధర్మ<br>ఆర్.మన్య తండ్రి ధర్మ<br>ఆర్.జయరాం తండ్రి హర్య<br>ఆర్.అంబర్య తండ్రి హర్య<br>ఆర్.శంకర్ తండ్రి పీరు<br>ఆర్.రాము తండ్రి హర్య<br>పి.అంజి తండ్రి నర్సింహ్మా<br>ఆర్.రెద్య తండ్రి మేఘ్య<br>ఆర్.మేఘ్య తండ్రి హర్య<br>ఎ.రాధిక భర్త శివరెడ్డి<br>జి.సక్రు అంగోత్ తండ్రి సక్రు<br>ఎ.మోత్య తండ్రి సక్రు<br>బి.సునిత భర్త బస్వారెడ్డి<br>ఎ.హర్య తండ్రి రాము<br>బాలు తండ్రి రూప్ల<br>తోక్య తండ్రి రూప్ల<br>భాస్కర్ తండ్రి రూప్ల<br>రాంజనాయక్ తండ్రి రూప్ల<br>ఎ.శంకర్ తండ్రి రూప్ల | - | - | - | - | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 364 | పట్టా | మెట్ట | 0.26 | బి.రాంరెడ్డి తండ్రి జమ్మన్న<br>దిండి నారాయణ తండ్రి గంగపూరి<br>బాణావత్ రాము తండ్రి కేశ్య<br>బాణావత్ కందర్ తండ్రి కేశ్య<br>గూడురు చిన్న నర్సింహ్ములు తండ్రి చిన్న రాములు<br>దిడ్డి అంజనేయులు తండ్రి ఎల్లప్ప<br>దిడ్డి చెన్నయ్య తండ్రి గంగపూరి<br>బానాత్ లక్ష్మి భర్త అమ్రు<br>బానాత్ అమ్రు తండ్రి రాములు<br>దిడ్డి కుర్మ్య తండ్రి ఎల్లయ్య | 368 | 365 | VB | 367 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | | మొత్తం | 6.23 1/2 | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూడి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు,ఇనుము,స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో,ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును,లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ,భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్(భూ. సే)
యూనిట్-1,యం.జి.ఎల్.ఐ.యస్.పి,
నాగర్‌కర్నూల్

సం/-
అదనపు కలెక్టర్
నాగర్‌కర్నూల్

సం/-
జిల్లా కలెక్టర్
నాగర్‌కర్నూల్

DIPR RO No. 1160 /LA/PP/Advt/PUB/2025-26, తేది 16- 02 -2026

# పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని... జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు జరగనున్న పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ఈసారి విద్యార్థులకు 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమైనప్పటికీ, 9:05 నిమిషాల వరకు విద్యార్థులను అనుమతిస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు. అదనంగా 9 మంది సీఎస్‌ఓలను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల రవాణా విషయంలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్లలో స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత మధ్య రవాణా చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు, డిజిటల్ గడియారాలు, మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ నిబంధనలు అధికారులు, సిబ్బందికీ వర్తిస్తాయని తెలిపారు. పరీక్షల సమయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడపాలని, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, అంతరాయం కలిగితే తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స కిట్లతో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 అమలు చేసి, సీసీ కెమెరాల ద్వారా నిఘా కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, పరీక్షలు ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గణేష్ జాదవ్‌తో పాటు ఆర్టీసీ, వైద్య, విద్యుత్, పోలీస్, రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజాంబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17:రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన బాలబాలికలు ప్రతిభ కనబరచి నిజాంబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకాంక్షించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో Hyderabad నగరంలోని Domalguda ప్రాంతంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు నిజాంబాద్ జిల్లా నుండి 35 మంది బాలబాలికల బృందం సోమవారం బయలుదేరింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక బస్సుకు జెండా ఊపి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు ప్రతిష్ట తీసుకురావాలని సూచించారు. చిన్నారులను సురక్షితంగా తీసుకెళ్లి, పోటీలు ముగిసిన అనంతరం తిరిగి సురక్షితంగా తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, భవిత కేంద్రాల కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలో తక్షణమే ఎలక్షన్ కోడ్ ఉపసంహరణ

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళి ను తక్షణమే ఉపసంహరించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవులకు నిర్వహించిన పరోక్ష ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తికావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగిసినందున మున్సిపాలిటీ పరిధిలో అమలులో ఉన్న ఎన్నికల నిబంధనలు ఇకపై వర్తించవని స్పష్టం చేశారు. ఈ సమాచారాన్ని ప్రజలకు సంబంధిత వర్గాలకు విస్తృతంగా చేరవేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

# మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో ఇంకా మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మోటకొండూర్ మండలం మాటూరు గ్రామంలో నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు పరిశీలించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో . గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని , వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తి అయ్యి అవి ఏ ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు బిల్లులు వచ్చాయా అని అడిగితే 3 బిల్లులు వచ్చాయా అని లబ్ధిదారులు కలెక్టర్ కు తెలిపారు .మిగిలిన పనులు కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఉపాధి హామీ జాబ్ కార్డు లేదని తెలుపడంతో వెంటనే పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేసి జాబ్ కార్డ్ ఇప్పించాలని ఆదేశించారు. రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి మీ గ్రామంలో ఇప్పటి వరకు మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ గా అక్కి శ్రీనివాస్ గౌడ్

## వైస్ చైర్మన్‌గా పరమయ్య సుమిత్ర ఎల్లారెడ్డి



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి):వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ గా 9వ వార్డు కౌన్సిలర్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్‌గా 2వ వార్డు కౌన్సిలర్ పరమయ్య సుమిత్ర ఎల్లారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిలర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారంలో కాంగ్రెస్ పార్టీ ఏడు మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ 5 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చైర్ పర్సన్ ను ఎన్నుకున్న తర్వాత వైస్ చైర్మన్ ను అధికార పార్టీ కాంగ్రెస్ సభ్యులు ,స్థానిక ఎమ్మెల్యే ఓటు ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక ఎస్సై యుగంధర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రశాంతగా ప్రమాణస్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెబ్బేరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని నూతన పాలకవర్గం స్పష్టం చేసింది

# జిల్లాలోని ఐదు పురపాలక సంఘాల్లో కొత్త పాలక వర్గాల ఏర్పాటు

**ప్రత్యేక అధికారుల సమక్షంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక ప్రమాణ స్వీకారం చేసిన నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్‌లు, వైస్ చైర్ పర్సన్‌లు, కౌన్సిలర్లు**

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి జిల్లాలో ఫిబ్రవరి 11న నిర్వహించిన 2వ సాధారణ పురపాలక ఎన్నికల అనంతరం వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత పురపాలక సంఘాల్లో కొత్త కార్యవర్గాల ఏర్పాటు ప్రక్రియ సోమవారంతో పూర్తైంది. సోమవారం ఆయా పురపాలక సంఘాల కార్యాలయాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల పరోక్షంగా నిర్వహించారు. వనపర్తి మున్సిపాలిటీ లో ఆర్డీవో సుబ్రహ్మణ్యం ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహించారు. సభ్యుల మద్దతుతో 33వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మిడిదొడ్డి మాధవి చైర్‌పర్సన్‌గా, 10వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ గురకొండ మధుసూదన్ గౌడ్ వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు.

**పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ గా శ్రీనివాస్ గౌడ్**

పెబ్బేరు మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహించారు. సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కౌన్సిలర్ అక్కి శ్రీనివాస్ గౌడ్ చైర్‌పర్సన్‌గా, కాంగ్రెస్ కౌన్సిలర్ సుమిత్ర పరమయ్యగారి వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు.



కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ గా అరుణ పోతులపల్లి

**కొత్తకోట మున్సిపాలిటీలో అదనపు కలెక్టర్**

స్థానిక సంస్థలు యాదయ్య ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహించారు. సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కౌన్సిలర్ అరుణ పోతుల పల్లి చైర్‌పర్సన్‌గా, కాంగ్రెస్ కౌన్సిలర్ పి పల్లవి వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు.




ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గా నాగమణి

ఆత్మకూరు మున్సిపాలిటీలో డి ఎల్ పి ఓ రఘునాథ్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహించారు. సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కౌన్సిలర్ జీ నాగమణి చైర్‌పర్సన్‌గా, కాంగ్రెస్ కౌన్సిలర్ ఎం శ్రీనివాసులు వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు.

అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ గా జింక సువర్ణ అమరచింత మున్సిపాలిటీలో జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించి, నూతన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహించారు. సభ్యుల మద్దతుతో బీఆర్ఎస్ కౌన్సిలర్ జింక సువర్ణ, చైర్‌పర్సన్‌గా, కాంగ్రెస్ కౌన్సిలర్ జి రాధ వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు, తహసిల్దార్లు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా మున్సిపల్ చైర్మన్ ,వైస్ ఛైర్మన్ ,వార్డు కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం...వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్ష వీక్షణ చేస్తూ అధికారులకు అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రమాణ స్వీకారంతో పాటు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా సాగేందుకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా జవాబుదారీతనం మరింత పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్, వార్డుల సమస్యలను గుర్తించి పట్టణాభివృద్ధికి సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, ఐటి విభాగం అధికారులు వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.




తెలంగాణ ప్రభుత్వం
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

(భూసేకరణ,పునరావాస,పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ,పునరావాస,పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

నెం.G2/124/2026

గెజిట్ నెంబరు. 34/2026 తేది:27-01-2026

ఫారం-6

( ప్రాథమిక ప్రకటన)

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల్ మండలంలోని వల్లభపూర్ గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము వల్లభపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.19.34 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి యూనిట్-1 నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు.కాబట్టి ఎ॥లు 19.34 గు॥ భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామం: వల్లభపూర్ మండలం: లింగాల్ జిల్లా: నాగర్‌కర్నూల్

| క్రమ సంఖ్య | సర్వే నెం/ ఎస్. డి నెం | పట్టా/ ఇనాం etc | భూవర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. సెంట్లు/ ఎ. గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | నరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేరు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 160 | పట్టా | మెట్ట | 4.28 | కాశిం తండ్రి (0.28)<br>రవి తండ్రి (0.32)<br>పర్వతాలు తండ్రి బక్కయ్య (0.18)<br>తిరుపతమ్మ భర్త ఎల్లయ్య (2.30)<br>మల్లేష్ తండ్రి పెద్ద ఖాశీం<br>రవి తండ్రి చిన్న ఖాసీం<br>కాకునూరి తిరుపతమ్మ భర్త ఎల్లయ్య<br>బాషమోని ముత్యాలయ్మ భర్త ఎల్లయ్య<br>కె.లక్ష్మమ్మ భర్త వెంకటయ్య<br>కాకునూరి పర్వతాలు తండ్రి బక్కయ్య<br>కాకునూరి రేణుక తండ్రి వెంకటేష్<br>కాకురూరి కృష్ణయ్య తండ్రి కె.బక్కయ్య<br>కాకునూరి పరుశురాములు తండ్రి కె.బక్కయ్య<br>నీల్ల శేఖర్ తండ్రి వెంకటస్వామి<br>మన్నె రాముదు తండ్రి సూరయ్య | 161 | 22 | 157 | 97 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 159 | పట్టా | మెట్ట | 0.12 | తిరుపతమ్మ భర్త ఎల్లయ్య (0.12)<br>కె.లక్ష్మమ్మ భర్త వెంకటయ్య<br>కాకునూరి పర్వతాలు తండ్రి బక్కయ్య<br>కాకునూరి రేణుక తండ్రి వెంకటేష్<br>కాకునూరి కృష్ణయ్య తండ్రి కె.బక్కయ్య<br>భాసమోని వెంకటేష్ తండ్రి బాలయ్య<br>నీల్ల శేఖర్ తండ్రి వెంకటస్వామి | 164 | 160 | 157 | 160 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 164 | పట్టా | మెట్ట | 1.32 | జ్యోతి భవాని భర్త బుచ్చిరెడ్డి (0.37)<br>తంగలి బాలయ్య తండ్రి లేట్ ముత్యాలు (0.35)<br>తైలి చెన్నయ్య తండ్రి పెద్ద మాసయ్య<br>ముత్యాలు తండ్రి బాలయ్య<br>ఎ.లింగమ్మ భర్త వెంకటయ్య<br>చిన్నమ్మ భర్త బాలయ్య<br>తగిలి జానకి ప్రసాద్ తండ్రి టి.చంద్రయ్య<br>తగిలి చంద్రయ్య తండ్రి టి.కృష్ణయ్య<br>తగ్గుల్ల పరశరాములు తండ్రి టి.కృష్ణయ్య<br>సిరిగిరి జంగాచారి తండ్రి సిరిగిరి వెంకటచారి<br>తుమ్మల ప్రవీణ్‌కుమార్ తండ్రి టి. యాదగిరి<br>సిరిగిరి కవిత భర్త జంగాచారి | 163 | 159 | 165 | 161 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 158 | పట్టా | మెట్ట | 2.00 | తెలుగు శ్రీను తండ్రి చంద్రయ్య<br>తెలుగు స్వామి తండ్రి చంద్రయ్య<br>తెలుగు రంగమ్మ భర్త చంద్రయ్య (2.00)<br>తగుల్ల లింగస్వామి తండ్రి చంద్రయ్య<br>తగుల్ల లింగమ్మ భర్త పర్వతాలు<br>తగుల్ల పాపయ్య తండ్రి బక్కయ్య<br>తగుల్ల పాపయ్య తండ్రి టి.బాలయ్య<br>తగ్గుల్ల సందీప్ తండ్రి టి.తిరుపతయ్య<br>గాలి పద్మ భర్త గాలి మల్లయ్య | 167 | 157 | 140 | 164 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 140 | పట్టా | మెట్ట | 0.32 | కటికె సుమాంజి తండ్రి నాగోజి (0.15)<br>కటికె బాలాజి తండ్రి నాగోజి (0.17)<br>డి.చిన్న కాశన్న తండ్రి గోపాలం<br>లాలాజి తండ్రి నగోజి<br>దోరెడ్ల రాఘువ తండ్రి బాలయ్య<br>భావాని జ్యోతి భర్త బి.బుచ్చిరెడ్డి<br>దోరెడ్డ మల్లయ్య తండ్రి డి.పెద్ద కాశన్న<br>కాయా చాణక్య నాగబాబు తండ్రి రామకృష్ణ<br>దేరెడ్డ గోపాలకృష్ణ తండ్రి డి.చిన్నకాశన్న<br>కదారి లక్ష్మమ్మ భర్త కె.అంజనేయులు | 139 | 155 | 143 | 158 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 156 | పట్టా | మెట్ట | 1.16 | ఆకుల సరిత భర్త మల్లయ్య (0.05)<br>పిట్టల మల్లయ్య తండ్రి లక్ష్మయ్య (0.07)<br>పిట్టల రాములమ్మ భర్త లక్ష్మయ్య (0.07)<br>పిట్టల కృష్ణ తండ్రి లక్ష్మణ్ (0.09)<br>పిట్టల రాజు తండ్రి పెద్ద మల్లయ్య (0.20)<br>బోగి యామిని భర్త శ్రీశైలం (0.08)<br>పిట్టల నిరంజన్ తండ్రి పద్మయ్య<br>పిట్టల లింగమయ్య నారయ్య<br>తిరుపతయ్య తండ్రి బాల్‌రాం<br>నారయ్య తండ్రి బాల్‌రాం<br>పిట్టల బాలమ్మ భర్త పద్మయ్య<br>కిష్టయ్య తండ్రి లక్ష్మయ్య<br>మల్లయ్య తండ్రి లక్ష్మయ్య<br>పిట్టల లక్ష్మయ్య తండ్రి నర్సింహ్మ<br>పిట్టల మల్లమ్మ భర్త శేఖర్<br>పిట్టల శ్రీనయ్య తండ్రి లక్ష్మయ్య<br>పిట్టల రాములమ్మ భర్త చంద్రయ్య<br>పి.వెంకటయ్య తండ్రి లక్ష్మయ్య<br>సత్యమయ్య తండ్రి నర్సింహ్మ<br>పిట్టల కృష్ణయ్య తండ్రి నర్సింహ్మయ్య<br>ఆకుల సరిత భర్త ఎ.మల్లేష్<br>పిట్టల అనిత భర్త పి.శ్రీశైలం<br>ఆర్ల భాగ్యలక్ష్మి భర్త ఆర్ల శ్రీశైలం<br>ఆర్ల శ్రీశైలం తండ్రి నర్సింహ్మ | 140 | 24 | 155 | 157 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 155 | పట్టా | మెట్ట | 3.21 | పిట్టల లింగమయ్య తండ్రి రాములు (0.02)<br>పిట్టల మల్లయ్య తండ్రి లక్ష్మయ్య (0.02)<br>పిట్టల ధర్మయ్య తండ్రి లక్ష్మయ్య (0.32)<br>పిట్టల లక్ష్మమ్మ భర్త లక్ష్మయ్య (0.18)<br>పిట్టల సైదులు తండ్రి అంజయ్య (0.18)<br>పిట్టల మల్లయ్య తండ్రి నారయ్య(0.17)<br>మనెమోని రాములు తండ్రి బాల లింగయ్య (0.38)<br>పిట్టల సత్యం తండ్రి రాములు (0.14)<br>అచ్చమ్మ భర్త రాములు<br>పిట్టల సత్యం తండ్రి పి.బాలస్వామి<br>పిట్టల మల్లయ్య తండ్రి లక్ష్మయ్య<br>పిట్టల కిరణ్ కుమార్ తండ్రి లింగస్వామి<br>పిట్టల తిరుపతమ్మ భర్త అంజనేయులు<br>పిట్టల మల్లేష్ తండ్రి పి.నారాయణ<br>పి.సురేష్ తండ్రి పి.అంజనేయులు<br>పిట్టల సైదులు తండ్రి పి.అంజనేములు<br>పి.సరస్వతి భర్త పి.ధర్మయ్య<br>భీమనయోని శోభ భర్త | 140 | 24 | 154 | 156 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 153 | పట్టా | మెట్ట | 0.37 | మనెమోని బాలయ్య తండ్రి బాలలింగయ్య (0.29)<br>మనెమోని సత్యం తండ్రి సలేశ్వరం(0.08)<br>బి.రామచంద్రయ్య తండ్రి చిన్న చెన్నయ్య<br>మన్నేమోని బాలయ్య తండ్రి బాల్ లింగయ్య<br>మన్నేమోని బచ్చమ్మ భర్త అర్జునయ్య<br>యం.బాలయ్య తండ్రి సలేశ్వరం<br>మన్నేమోని లింగ స్వామి తండ్రి సత్యం<br>మన్నేయోని సైదమ్మ భర్త యం. సత్యనారాయణ<br>మన్నేమోని సైదులు తండ్రి యం.ఎల్లయ్య<br>మన్నేమోని మల్లేష్ తండ్రి యం. అంజనేయులు<br>మన్నేమోని శంకర్ తండ్రి యం.అర్జునయ్య | 145 | 25/4 | 152 | 154 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 152 | పట్టా | మెట్ట | 0.37 | మనెమోని బాలయ్య తండ్రి బాలలింగయ్య (0.26)<br>చాకలి వెంకటయ్య తండ్రి (0.11)<br>గోవిందు వసంత భర్త బక్కయ్య<br>గోవిందు స్వామి తండ్రి సింగోటం<br>గోవిందు రామస్వామి తండ్రి ఎల్లయ్య<br>చాకలి లచ్చమ్మ భర్త ఎల్లయ్య<br>చాకలి చిన్న వెంకటయ్య తండ్రి సింగయ్య<br>మనేమోని సత్యం తండ్రి సలేశ్వరం<br>యం.బాలయ్య తండ్రి సలేశ్వరం<br>మనేమోని లింగస్వామి తండ్రి సత్యం<br>మనేమోని సైదమ్మ భర్త యం.సత్యనారాయణ<br>మనేమోని సైదులు తండ్రి యం.ఎల్లయ్య<br>మనేమోని బాలకిష్టమ్మ భర్త యం.బాలయ్య<br>మనేమోని సత్యనారాయణ తండ్రి యం. ఎల్లయ్య<br>జి.సాయిబాబు తండ్రి జి.వెంకటయ్య<br>మనేమోని పరుశరాములు తండ్రి యం. బాలయ్య<br>మన్నే రాముదు తండ్రి సూరయ్య<br>రాగుల మంగమ్మ భర్త ఆర్.శంకరయ్య | 145 | 25/4 | 148 | 153 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 149 | పట్టా | మెట్ట | 3.19 | సత్యమ్మ భర్త రాములు(2.37)<br>గొల్ల రవి తండ్రి జంగయ్య(0.22)<br>డి.తిరుపతయ్య తండ్రి బాల్ చంద్రయ్య<br>యశోద భర్త శ్రీను<br>సుమతమ్మ భర్త రాములు<br>డి.జంగమ్మ భర్త లింగమయ్య<br>గండికోట భాగ్యలక్ష్మి భర్త జి.రవికుమార్ | 148 | 151 | 55 | 152 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 19.34 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాసం పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియ మావళి 2014రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు,ప్రత్యేక ఉప కలెక్టరు,యం.జి.ఎల్.ఐ. యస్.పి.యూనిట్-1 నాగర్‌కర్నూల్,మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4)ననుసరించి జిల్లా కలెక్టర్ గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ,విక్రయాలు లేదా ఏవిధమైనా లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతర ములుగాని,ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ. యస్.పి. యూనిట్-I నాగర్‌కర్నూల్,గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు,ఇనుము,స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో,ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉప యోగమున్న పక్షములో,వాటిని స్వీకరించబడును.లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్-I నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No 42, తేది:11.11.2025 ద్వారా భూసేకరణ,నష్టపరిహారము,పునరావాస,పునరుపాధి కల్పన చట్టము,2013 లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/-
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూ.సే)
యూనిట్-1,యం.జి.ఎల్.ఐ.యస్.పి,
నాగర్‌కర్నూల్

సం/-
అదనపు కలెక్టర్
నాగర్‌కర్నూల్

సం/-
జిల్లా కలెక్టర్
నాగర్‌కర్నూల్

DIPR RO No.1137 /LA/PP/Advt/PUB/2025-26, తేది 16- 02 -2026


# వనపర్తి మున్సిపల్ చైర్మన్‌గా మీడిదొడ్డి మాధవి రమేష్

## వైస్ చైర్మన్ గా మధుసూదన్ గౌడ్

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :వనపర్తి మున్సిపాలిటీ నుండి కొత్తగా ఎన్నికైన 33 మంది కౌన్సిలర్ల చే ప్రత్యేక అధికారి ఆర్ డి ఓ ప్రమాణ స్వీకారం ఆర్డీఓ సుబ్రమణ్యం చేయిశీచారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్నికైన 33 మంది సభ్యులను జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు వనపర్తి మున్సిపాలిటీలో పరోక్ష విధానం ద్వారా చైర్ పర్సన్,వైస్ ఛైర్ పర్సన్ ఎన్నిక కొరకు సోమవారం మున్సిపల్ కార్యాలయములో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు33 మంది సభ్యులున్న వనపర్తి మున్సిపాలిటీ లో ,చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు చట్ట ప్రకారం 17 మంది సభ్యుల కోరం అవసరం ఉండగా సమావేశానికి 22 మంది20 మంది కాంగ్రెస్ ఇద్దరు స్వతంత్రులుసభ్యులు హాజరయ్యారు కోరం సభ్యుల ప్రతిపాదన మేరకు అధికారులు చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించా రు మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థి మీడిదొడ్డి మాధవి పేరును వనపర్తి మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి పరుశురాం ప్రతిపాదించగా 4వ వార్డు కౌన్సిలర్ గంధం శరవంద బలపరిచారు. మరో అభ్యర్థి పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో మీడిదొడ్డి మాధవిని చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి ఆర్ డి ఓ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. అనంతరం వైస్ చైర్ పర్సన్ గా గురకొండ మధుసూదన్ గౌడ్ పేరును 5వ వార్డు కౌన్సిలర్ బాపన్ పల్లి వెంకటేశ్వర్లు ప్రతిపాదించగా, 31వ వార్డు కౌన్సిలర్ బి. విజయలక్ష్మి బలపరిచారు. మరో పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో వైస్ చైర్ పర్సన్ గా గురుకొండ మధుసూదన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి ప్రకటించారు. అనంతరం ప్రత్యేక అధికారి చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు డి పి ఆర్ ఓ వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి,ఎన్నికల అధికారులు,మున్సిపల్ అధికారులు ఎన్నికైన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# నెక్లెస్ రోడ్‌లో జైడస్ పింకథాన్ రన్

## -ఉత్సాహంగా పాల్గొన్న 5 వేల మంది మహిళలు



హైదరాబాద్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం మద్దతు, ఫిట్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సహ కారంతో జైడస్ పిం కథాన్ హైదరాబాద్ ఆరో ఎడిషన్ ఆదివారం ఉదయం నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో 5 వేల మంది మహిళలతో అత్యంత ఉత్సాహంగా జరిగిందని పింకథాన్ వ్యవస్థాపకుడు మిలింద్ సోమన్ తెలిపారు. 3 కి.మీ విభాగంలో అమల కలపాల, 5 కి.మీ విభాగంలో మౌనిక కలపాల, 10 కి.మీ. పరుగులో వద్దే నవ్య విజేతలుగా నిలిచారని చెప్పారు. అల్ట్రా రన్నింగ్ విభాగంలోనూ మహిళలు తమ సత్తా చాటరని తెలిపారు. లోటస్ హెర్బల్స్, లైఫ్‌లాంగ్, సిరోనా, పార్క్ హయత్, ఫ్యుజిఫిల్మ్, బిస్లరీ వంటి సంస్థలు భాగస్వాములుగా నిలిచిన ఈ రన్ లో ఇన్విన్సిబుల్ ఉమెన్ ఫౌండర్ అంకిత కొన్వర్, జైడస్ లైఫ్‌సైన్సెస్ బియు బయోలాజిక్స్ ప్రెసిడెంట్ డాక్టర్ కేయూర్ పరేఖ్ పాల్గొన్నారు. తదుపరి పరుగును మార్చి 8న ఢిల్లీలో, ఏప్రిల్ 5న పూణేలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మనుమరాలితో పరమశివుని చెంత మంత్రి పొంగులేటి దంపతులు



పాలేరు ఆర్సీ,16 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర)తీర్థాల, కూసుమంచి, బెండాల పాడు క్షేత్రాల్లో కుటుంబ సమేతంగా పూజలువేద ఆశీర్వచనాల మధ్య మంత్రి దంపతులకు ఆలయాల్లో ఘన స్వాగతం.మహాశివరాత్రి పర్వదినం వేళ ముక్కంటి చెంత భక్తి పారవశ్యం వెల్లి విరిసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు తమ ముద్దుల మనుమరాలు మైరాతో కలిసి ఆదివారం ఉమ్మడి జిల్లాలోని ప్రసిద్ధ శైవక్షేత్రాలను సందర్శించారు. పసిప్రాయంలోనే భక్తిభావంతో స్వామివారిని దర్శించుకుంటున్న మైరా మురిపెంలో మంత్రి కుటుంబ సభ్యులు ఆధ్యాత్మికంలో మునిగితేలారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సాగిన ఈ పర్యటనలో మంత్రి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. తీర్థాల, కూసుమంచిలో ఆధ్యాత్మిక వెలుగులు:ఎమంత్రి కుటుంబం తొలుత పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుంది. త్రివేణి సంగమ క్షేత్రంలో వెలసిన స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మనుమరాలు మైరాతో కలిసి మంత్రి దంపతులు పూజల్లో పాల్గొన్న దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం చారిత్రక ప్రసిద్ధి గాంచిన కూసుమంచి శ్రీ గణపేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. కాకతీయుల శిల్పకళా వైభవానికి నిలువుటద్దంగా నిలిచే ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలిదర్శనానంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. "మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో విరాజిల్లాలని, తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుడిని వేడుకున్నాను" అని తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణదేవరాయల జయంతి



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) విజయనగర సామ్రాజ్యమును పరిపాలించిన చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు కళాపోషణకు నిలువెత్తు రూపమని,తెలుగు సాహిత్యానికి ఆయన విశేష కృషి చేశారని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందు లో సోమవారం శ్రీకృష్ణదేవ రాయల జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ తుళువ వంశానికి చెందిన శ్రీకృష్ణదేవరాయలు 16వ శతాబ్దంలో 20 సంవత్సరాల పాటు విజయనగర సామ్రాజ్యాన్ని సమర్థవంతంగా పరిపాలించి అత్యంత ప్రసిద్ధి చెందిన పాలకుడుగా పేరు పొందారని అన్నారు. కళలు, సాహిత్యం మరియు సైనిక విస్తరణకు కృషి చేస్తూ శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారని అన్నారు. ఆయన ఆస్థానంలో అల్లసాని పెద్దన్న, తెనాలి రామకృష్ణుడు వంటి ఎనిమిది మంది గొప్ప కవులు (అష్టదిగ్గజాలు) ఉండేవారని, ఆయన పాలనలో తెలుగు సాహిత్యం స్వర్ణయుగాన్ని చూసిందని అన్నారు. కళింగ గజపతుల నుండి ఉదయగిరి దుర్గాన్ని జయించడం ఆయన ప్రతిష్టాత్మక విజయం అని, సుదీర్ఘ పోరాటం ద్వారా విజయనగర సామ్రా జ్యాన్ని విస్తరింప చేశారని,ఆయన కాలంలో సాహిత్యానికి, సంగీతానికి విశేష ఆదరణ లభించిందని తెలియజేశారు. స్వయంగా పరిపాలకుడైన శ్రీకృష్ణదేవరాయలు తెలుగులో 'ఆముక్తమాల్యద', సంస్కృతంలో ' జాంబవతి కల్యాణం ' వంటి గ్రంథాలను రచించారని, 'అభినవభోజ' , 'ఆంధ్ర పితామహ' , 'సాహిత్య సమరాంగణ సార్వభౌమ' అను బిరుదులను పొందారని స్పష్టం చేశారు. హంపిలో శ్రీ విఠల స్వామి దేవాలయం, హజార రామస్వామి దేవాలయలను విస్తరించి ఎన్నో గోపురాలను నిర్మించారని, తిరుమల లోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఎన్నో కానుకలు సమర్పించారని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు 1509 ఫిబ్రవరి 4వ తేదీ నుండి 1529 అక్టోబర్ 17వ తేదీ వరకు విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించారని తెలిపారు. దేశంలోని అన్ని భాషల్లోనూ తెలుగు అతి శ్రేష్టమైనదని, శ్రీకృష్ణదేవరాయలు రచించిన 'ఆముక్తమాల్యద' గ్రంథంలో గల ప్రసిద్ధి చెందిన పద్యంలోని నాలుగవ పాదం 'దేశభాషలందు తెలుగు లెస్స' తెలుగు ప్రజల విశేష ఆదరణ పొందిందని అన్నారు. ఈ సమావేశంలో శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి విశేషాలను వక్తలు వివరించారు.

## కరీంనగర్ వాసికి అంతర్జాతీయ పురస్కారం




ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రోలోజీ ఫెడరేషన్ గారు అమెరికా, వారు(తమిళనాడు) చెన్నై లో నిర్వహిస్తున కార్యక్రమము లో, తెలంగాణ నుండి కరీంనగర్ జిల్లా కేంద్రం, తీగలగుట్ట పల్లిలో నివాసం ఉంటున్న ప్రముఖ జ్యోతిష్య వైజ్ఞానికులు, జ్యోతిర్ వాస్తు కేసరి అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ బరిబద్దల హరిప్రసాద్‌కు ప్రత్యేక ఆహ్వానితులుగా, అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించింది. జ్యోతిష్య శాస్త్ర రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలకు గాను "గ్లోబల్ ఐకాన్ ఆఫ్ ఆస్ట్రో సైన్స్ అవార్డు"కు ఎంపికయ్యారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని 2026 ఫిబ్రవరి 17వ తేదీన, మహాబలిపురంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డు ఎంపికతో కరీంనగర్ జిల్లా ఖ్యాతి, అంతర్జాతీయంగా మరింత విస్తరించింది. స్థానికులు, శ్రేయోభిలాషులుఈ అవార్డు కు ఎంపికైన డాక్టర్ హరిప్రసాద్ గారికి స్థానికులు, మిత్రులు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు.

## కీసరగుట్ట దర్శించుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

### శివనామ స్మరణతో మార్మోగిన కీసర



మల్కాజిగిరి, ఫిబ్రవరి 16, (విజన్ ఆంధ్ర): మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామిని రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయలు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్, అర్చకులు వీరికి ఘన స్వాగతం పలికారు. పలువురు సీనియర్ జడ్జిలు కీసరలోని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల కోలాహలంతో శివనామ స్మరణతో కీసర మారు మోగిపోయింది. అనంతరం భక్తులు, ఆలయ పరిసర ప్రాంతాలలో ఉన్న శివలింగాలకు అభిషేకాలు చేశారు

## అఖండ హరినామ మహా యజ్ఞోత్సవానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఆహ్వానం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, (విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని వామన్ నగర్ గ్రామంలో ఈనెల 18 మరియు 19 తేదీల్లో జరిగే శ్రీ సంత్ నారాయణ బాబా 23వ అఖండ హరినామ యజ్ఞోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఆహ్వాన పత్రికను గ్రామస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సామ నాగిరెడ్డి, నెరడిగొండ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వడూర్ సర్పంచ్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ సుజీల్ తదితరులు ఉన్నారు.

## గిరిజనుల పట్ల సేవాలాల్ సేవలు మరువలేనివి

### బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్



జూలూరుపాడు ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర)సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం. గోర్ బంజారా ఆరాధ్య దైవం గొప్ప సామాజిక సంస్కర్త ఆధ్యాత్మిక గురువు 18 వ శతాబ్దంలో సంస్కృతి పరిరక్షణ కోసం ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారు.ఆ మహనీయుడి జయంతి ని మాచినేని పేటతండా గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువత కలిసి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని జరుపుకోవడం జరిగింది. లాకావత్ చందర్ నాయక్, లాకావత్ హేమ్లానాయక్, లాకావత్ నాగేశ్వరావునాయక్, మూడు రమేష్ నాయక్, బానోతు రాంబాబు నాయక్, మూడు జామ్లా నాయక్, మూడు భీమా నాయక్, గూగులోత్ వంశీ నాయక్, లాకావత్ గాంగులునాయక్, లాకావత్ సేవా నాయక్,లాకావత్ జోషి నాయక్, లాకావత్ ఈశ్వర్ బీమా నాయక్, గుగులోత్ అఖిల్ నాయక్, లాకావత్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## నూతన మేయర్, చైర్మన్లకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు



ఖమ్మం, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు నూతనంగా ఎన్నికైన మేయర్, చైర్మన్లతో పాటు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్లు , నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఈ నూతన సారథులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన మూడ్ గణేష్ (సీపీఐ), డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సిరిపురపు లలిత (కాంగ్రెస్)లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఆయన అభినందించారు. మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోట ధనమూర్తి, సత్తుపల్లి చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, వైరా చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, అశ్వారావుపేట చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఏదులాపురం చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరిలకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు తెలుపుతూ వారంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శవంతమైన పాలన అందించాలని సూచించారు.పట్టణాల్లోని ప్రతి వార్డు, డివిజన్ అభివృద్ధి చెందాలంటే కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో కూడిన పూర్తి పాలకవర్గం పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డులు, డివిజన్లలోని మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన పాలకవర్గాలు పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల , మాటూరు గ్రామంలోని పల్లె దవాఖనాని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఓ. పి కి ఎంతమంది వస్తున్నారని ఆరా తీశారు. ఆసుపత్రిలో డాక్టర్, మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా లేదా అని హాజరు రిజిస్టర్ పరిశీలించారు. హాజరు రిజిస్టర్ తనిఖీలో బాగంగా మాటూరు పల్లె దవాఖానలో అనధికారిక విధులకు గైర్హాజరు అయిన ఎం.పి.హెచ్. ఏ విజయరాణి కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.ఆసుపత్రికి వచ్చిన సోమయ్య అనే వృద్ధుడిని కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి ఎందుకు వచ్చారని, ఏమీ సమస్య ఉందని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య తన భార్యకు జ్వరం వచ్చిందని చెప్పడంతో సిబ్బంది వారి ఇంటికి వెళ్లి మందులు ఇచ్చి రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అన్ని ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్, సిబ్బంది అందరూ సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా పద్మశ్రీ గరికపాటి ప్రవచనాలు

### -శివుని ఉపదేశాలను ఆసక్తిగా విన్న 3 వేల మంది భక్తులు




హైదరాబాద్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీద్యుతి మ్యూజికల్ అకాడమీ, ఇసాన్ ఫౌండేషన్, విజయ క్రియేషన్స్, సహభావన ఉత్సవ సమితి సంయుక్తంగా నగరంలోని రాజీవ్ స్వగృహలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికిపాటి నరసింహారావు ప్రవచనం ఘనంగా జరిగింది. సుమారు 3 వేల మందికి పైగా భక్తులు హాజరై, శివుని భక్తి, ఉపదేశం, సాంస్కృతిక విలువలను ఆసక్తిగా విన్నారు. సహభావన ఉత్సవ కమిటీ అధ్యక్షులు సురేష్ రెడ్డి, కార్యవర్గ సభ్యుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు లయన్ పేరి నాగేశ్వరరావు స్వాగత ప్రసంగం చేశారు. ఆయన గత నెలలో 'సమాజ దర్పణం' పుస్తకావిష్కరణ ద్వారా రచనా రంగంలో అడుగుపెట్టి సామాజిక, సాంస్కృతిక అంశాలను ప్రతిబింబిస్తూ, యువతకు, భక్తులకు ప్రత్యేక సందేశాన్ని అందిస్తున్న విషయాన్ని వివరించారు. గరికిపాటి నరసింహారావు తన ప్రవచనంలో మానవ జీవితంలో త్యాగం, భక్తి, సమాజ సేవ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి వ్యక్తి తన జీవితాన్ని మాత్రమే కాక, పక్కవాళ్లకు సహాయంగా నిలిచి సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన భక్తి సంగీతం, సాహిత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భవిష్యత్తులో మరిన్ని సాహిత్య, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు సహభావన ఉత్సవ సమితితో కలిసి కొనసాగిస్తామని పేరి నాగేశ్వరరావు ప్రకటించారు.

## మున్సిపల్ పోరులో కాంగ్రెస్ 'క్లీన్ స్వీప్'

### ఇది ప్రజా తీర్పునకు నిదర్శనం!

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



మధిర, ఫిబ్రవరి 16 ( నిజం ఆంధ్ర ): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ మున్సిపల్ ఎన్నికల విజయం" అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మధిరలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కాంగ్రెస్ కేవలం గ్రామీణ పార్టీయేనని బురద చల్లిన వారికి ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు" అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. అసెంబ్లీ, పార్లమెంటు, పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓటర్లు భారీ మెజారిటీని కట్టబెట్టారని, విజయం అందించిన ప్రతి ఓటరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. ,గడిచిన రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర మంత్రి మండలి సమిష్టిగా పనిచేస్తూ.. అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమతూకంతో ముందుకు తీసుకెళ్ళి, అర్బన్ సెంటర్లను అభివృద్ధి బాట పట్టించారని భట్టి పేర్కొన్నారు.

2047 విజన్.. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. "మా పోటీ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతోనే. 2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మారుస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. ,ఉద్యోగాల కల్పనే లక్ష్యం ,పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, పారిశ్రామికీకరణ ద్వారా భారీగా ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వివరించారు.

## గోగినేని ఆకాష్ చిత్రానికి ప్రతిష్టాత్మక పురస్కారం




ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర)న్యూఢిల్లీ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ఖమ్మం యువకుడి గోగినేని ఆకాష్ తీసిన విజ్ఞాన సాంకేతిక నేపథ్య స్వల్పచిత్రం 'లూనా'కు ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది.దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపం వేదికగా వైభవంగా నిర్వహించిన న్యూఢిల్లీ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం లో ఖమ్మం నగరానికి చెందిన యువ దర్శకుడు గోగినేని ఆకాష్ రూపొందించిన విజ్ఞాన సాంకేతిక నేపథ్య స్వల్పచిత్రం 'లూనా' ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకుంది. దేశవ్యాప్తంగా ఎంపికైన పలు చిత్రాల మధ్య 'లూనా' ప్రత్యేక గుర్తింపు సాధించడం గర్వకారణంగా నిలిచింది. ఇప్పటికే ఈ చిత్రం జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ చలనచిత్రోత్సవానికి అధికారికంగా ఎంపికై ప్రశంసలు అందుకుంది. తాజా విజయంతో దర్శకుడు ఆకాష్ సినీ ప్రయాణంలో మరో కీలక మైలురాయి చేరుకున్నాడు. తన సృజనాత్మక దృష్టి, సాంకేతిక నైపుణ్యంతో రూపొందించిన 'లూనా' ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ పురస్కారాన్ని హను రోజ్ చేతుల మీదుగా ప్రదానం చేయడం విశేషం. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆకాష్ తరపున ఆయన తల్లిదండ్రులు గోగినేని కిరణ్ కుమార్, హిమబిందు ఫిబ్రవరి 13న జరిగిన రెడ్ కార్పెట్ కార్యక్రమంలో పాల్గొని, 14వ తేదీన పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గోగినేని కిరణ్ కుమార్, హిమబిందు మాట్లాడుతూ, "మా కుమారుడు చిన్నప్పటి నుంచే సృజనాత్మకమైన విషయాలా పై ప్రత్యేక ఆసక్తి కనబరిచేవాడు అని . ఎన్నో సవాళ్లు ఎదురైనా తన లక్ష్యాన్ని వదలకుండా కృషి చేశాడు. దేశ రాజధానిలో పురస్కారం అందుకోవడం మా కుటుంబానికి గర్వకారణం. ఖమ్మం పేరు జాతీయ స్థాయిలో వినిపించడం ఎంతో ఆనందంగా ఉంది. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఖమ్మం యువ దర్శకుడి ఈ విజయంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'లూనా' చిత్రం యువతకు స్ఫూర్తినిస్తూ ఖమ్మం ప్రతిష్ఠను దేశవ్యాప్తంగా చాటింది.

## మున్సిపల్ చైర్మన్ ను శాలువాతో సన్మానించిన మాజీ డిసిసి సాజిద్ ఖాన్




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ముగిసిన చైర్మెన్ , వైస్ ఛైర్మన్,కౌన్సిలర్‌ల ప్రమాణ స్వీకారం అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్,ఆదిలాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాయకుడు కంది శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ,నాయకురాలు గంద్రత్ సుజాత,బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్,లతో కలిసి మాజీ డిసిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు,ఎంపీపీలు ,పట్టణ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వర స్వామి సిద్ధాంతి దంపతులకు ఘన సన్మానం




ములుగు ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): 16 వ తేదీ ఆదివారం రోజున రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో దశావతార సహిత పద్మావతి అలమేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు, లక్ష పుష్పార్చన కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా మల్లంపల్లి మండల వాస్తవ్యులు 401సం.ల. పంచాంగ కర్త. శ్రీ శ్రీ శ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వర స్వామి సిద్ధాంతి లను వెంగళ ఆండాళ్ దేవి లను ఆలయ ఆస్థానాచార్య ప్రధానార్చకులు పండితా భాగవతోత్తములు శ్రీమాన్ నడాదూర్ వెంకటనాథాచార్యులు వారి కుటుంబ పరివారంతో గణ సన్మానం చేశారు.

## మెక్‌డోవెల్స్ ఆధ్వర్యంలో సింగర్ కార్తీక్ లైవ్ షో



హైదరాబాద్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్ సోడా యారి జామ్ సమర్పనలో ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించి, ప్రమోట్ చేసిన కార్తీక్ లైవ్ టూర్‌లో భాగంగా ప్రముఖ సింగర్, స్వరకర్త కార్తీక్ తన అద్భుతమైన ప్రదర్శనతో హైదరాబాద్ కు మరొక మరపురాని సంగీతాన్ని అందించారని నిర్వాహకులు ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుడు, సీఈఓ షోవెన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డియాజియో ఇండియా మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ వరుణ్ కూరిచ్ తో కలసి ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ప్రారంభంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ షోలో వేలాది మంది అభిమానులు కార్తీక్ స్వర మాధుర్యానికి ముగ్ధులయ్యారని తెలిపారు. రొమాంటిక్ క్లాసిక్స్ నుండి హై-టెంపో ఫేవరెట్స్ వరకు ఆల్ టైమ్ ఫేవరెట్ సెట్‌లిస్ట్‌తో అలరించారని తెలిపారు. ఈ వేదికగా ట్రెండీ స్టెప్స్ మొబైల్ లైట్ల మధ్య మ్యూజిక్ లవర్స్ యారి క్షణాల సముద్రాన్ని సృష్టించాయని అన్నారు. ప్రస్తుత హైదరాబాద్ తర్వాత, కార్తీక్ ఇండియా టూర్ దక్షిణ భారతదేశం అంతటా పర్యటిస్తుందని తెలిపారు.

## బీపీ నుంచి జెనిత్ బ్లాక్ లిమిటెడ్ ఎడిషన్ విడుదల




హైదరాబాద్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : దేశపు ప్రీమియం విస్కీ విభాగంలో అగ్రగామిగా ఉన్న బ్లెండర్స్ ప్రైడ్ తన బీపీ జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదల చేసినట్లు పెర్నోడ్ రికార్డ్ ఇండియా సీఎంఓ దేబాశ్రీ దాస్ గుప్తా సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది ఒక నిజమైన, విలక్షణమైన అనుభవాన్ని సృష్టించడానికి ఆకర్షణీయమైన నలుపు రంగు అందాన్ని దిగ్గజపు బ్లెండర్స్ ప్రైడ్ బ్లెండ్ తో కలిపిన లిమిడెట్ ఎడిషన్ అని అన్నారు. మెరుగైన విలాసం, విలక్షణతతు ప్రాధాన్యతనిచ్చే ఆకర్షణీయమైన నలుపు రంగు డిజైన్ లో ఉంచిన జెనిత్ బ్లాక్ ఎడిషన్ అర్హత కలిగిన విస్కీ విజ్ఞుల కోసం సూక్ష్మంగా రూపొందించ బడిందని అన్నారు. మిలియన్ లో ఒకరి కోసం. కేవలం ఒక మిలియన్ బాటిల్స్ యొక్క లభ్యతతో ఈ ఎడిషన్ అరుదైనదని తెలిపారు. పాన్-ఇండియా విడుదల కోసం ప్రణాళిక చేయబడిన, బ్లెండర్స్ ప్రైడ్ జెనిత్ బ్లాక్ ఎడిషన్ ప్రస్తుతం ప్రత్యేకమైన స్టోర్స్ లో మాత్రమే లభిస్తోందని తెలిపారు.

## కన్నుల పండుగగా సాగిన పంచమ వేద ఆర్ట్స్ అకాడమీ విద్యార్థుల నాట్య ప్రదర్శనలు



హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ల. విశ్వనాథ్) : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ కూచిపూడి నాట్య శిక్షణ సంస్థ "పంచమ వేద ఆర్ట్స్ కూచిపూడి డాన్స్ అకాడమీ" వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రఖ్యాత నాట్య గురువు ఆకుల వినోద్ కుమార్‌నేతృత్వంలో ఆదివారంనాడు నగరంలోని యాప్రాల్ ఉమా మహేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా, గురువు ఆకుల వినోద్ కుమార్ రూపొందించిన వివిధ నృత్యంశాలను డాన్స్ అకాడమీ విద్యార్థులు ఆర్. నివేదిత, డి. శ్వేత, ఉ. తమన్నిఎస్. విహిక, నీషిక. బి, ఇ. భవిష్య శ్రీ, ప్రవీణ్, కావ్య లు ఎంతో శృతిపక్వంగా, లయబద్ధంగా, చక్కటి హావభావాలతో అద్భుతమైన అభినయంతో కన్నుల పండుగగా, నేత్రపర్వంగా ప్రదర్శించి భక్తులు, అందరి చూపును ఆకర్షించి, అలరించారు. అందరి ప్రశంశలను, శుభాభినందనలు అందుకున్నారు.

# ప్రశాంతంగా గద్వాల పురపాలక చైర్పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక

### ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఓటు వినియోగించుకున్న ఎంపీ మల్లు రవి

### ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు





గద్వాల ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర): గద్వాల పురపాలక సంఘం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు తెలిపారు. సోమవారం గద్వాల పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించి 37 వార్డుల సభ్యులుగా ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పదవుల ఎన్నిక కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఎన్నికైన సభ్యులతో అదనపు కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తరపున 33వ వార్డు నుంచి కౌన్సిలర్ గా ఎన్నికైన జయలక్ష్మిని చైర్ పర్సన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున 35వ వార్డు నుంచి ఎన్నికైన ఎండి బాబర్ ప్రతిపాదించగా, 28వ వార్డు నుంచి కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ బలపరిచారు. బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి 23వ వార్డు సభ్యురాలిగా గెలుపొందిన అనిత కుమారిని అదే పార్టీ నుంచి ఏడవ వార్డు సభ్యుడిగా గెలుపొందిన జగదీష్ చైర్ పర్సన్ అభ్యర్థిగా ప్రకటించగా, 20వ వార్డు సభ్యులు నరసింహులు ఆమె అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. చేతులెత్తే విధానంలో ఇరు పార్టీల నుంచి చైర్పర్సన్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిలో మొదట అనిత కుమారికి చేతులెత్తే విధానంలో ఓటు వేయాల్సిందిగా అదనపు కలెక్టర్ నర్సింగరావు కోరారు. బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన 11మంది సభ్యులు అనిత కుమారికి మద్దతుగా చేతులెత్తే విధానం ద్వారా మద్దతు ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తరపున చైర్పర్సన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన జయలక్ష్మికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన 16 మంది, స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన ఇరువురు, ఎంఐఎం నుంచి గెలుపొందిన ఒకరు మొత్తం 19 మంది కౌన్సిల్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేతులెత్తే విధానంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి చెయ్యి ఎత్తు విధానం ద్వారా ఓటు వేయడంతో మొత్తం కోరంకు కావలసిన 20 మంది మద్దతు ఉండడంతో జయలక్ష్మిని గద్వాల పురపాలక సంఘం చైర్పర్సన్ గా ఎన్నికైనట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రమే విప్ జారీ చేయడం జరిగిందని, ఇతర పార్టీల నుంచి విప్ జారీ చేయబడలేదని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నర్సింగరావు పేర్కొన్నారు. అనంతరం వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి 14వ వార్డు సభ్యుడు శంకర్ ను 9వ వార్డు నుంచి కాంగ్రెస్ సభ్యులుగా గెలుపొందిన రామలింగేశ్వర కష్మే ప్రతిపాదించంగా, 3వ వార్డు నుంచి అదే పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన నాగులు బలపరిచారు. బిఆర్ఎస్ పార్టీ వైస్ చైర్మన్ అభ్యర్థిగా 21 వార్డు నుంచి గెలుపొందిన పులిపాటి వెంకటేష్ ను 20వ వార్డు సభ్యులు నరసింహులు ప్రతిపాదించంగా, ఐదవ వార్డ్ సభ్యులు చిన్నసంతన్న బలపరిచారు. మొదట పులిపాటి వెంకటేష్ కు చేతులెత్తే విధానంలో ఓటు వేయాల్సిందిగా అదనపు కలెక్టర్ నర్సింగరావు కోరగా 11 మంది సభ్యులు అతనికి మద్దతు పలికారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచిన శంకర్ కు 16 మంది కాంగ్రెస్ సభ్యులతోపాటు, స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన ఇరువురు, ఎంఐఎం నుంచి గెలుపొందిన ఒకరు మొత్తం 19 మంది కౌన్సిల్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేతులెత్తే విధానంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి చేతులెత్తే విధానం ద్వారా ఓటు వేయడంతో మొత్తం కోరంకు కావలసిన 20 మంది మద్దతు ఉండడంతో శంకర్ ను వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు ప్రకటించారు. అనంతరం చైర్పర్సన్ గా ఎన్నికైన జయలక్ష్మి తో, వైస్ చైర్మన్ గా ఎన్నికైన శంకర్ తో అదనపు కలెక్టర్ నర్సింగరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, ఫిబ్రవరి -16 ( విజన్ ఆంధ్ర): ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వైరా మండలం గన్నవరం గ్రామం నుండి కిన్నెర రాణి, తనకు ఇందిరమ్మ ఇంటికి సంబంధించి మొదటి విడత డబ్బులు జమ అయినట్లు, తదుపరి విడతల డబ్బులు జమకాలేదని, ఇప్పించుటకు కోరగా, హౌజింగ్ పిడి ని పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మంచుకొండ, కోయచిలక గ్రామ రైతులు, తమకు రఘునాధపాలెం మండలం, మంచుకొండ, కోయచిలక రెవెన్యూ శివాయిగూడెం పరిధిలోగల సర్వే నెంబర్లు 174, 175, 362, 364/92 లలో గల స్వంత వ్యవసాయ భూములకు, వైకుంఠదామం, డంపింగ్ యార్డు లకు వెళ్లే దారిని, అట్టి భూమితో సంబంధం లేని వ్యక్తి నిరోధిస్తున్నట్లు, తమకు న్యాయం చేయాలని కోరగా, తహశీల్దార్ ను తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కొనిజర్ల నుండి సయ్యద్ లాల్ బి కొనిజర్ల మండలం, గుండ్రాతిమడుగు రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 421/1/లూ లో 2 ఎకరాల భూమి తన పేరున ఉన్నట్టు, అట్టి భూమిలో 1 ఎకరం తన పెద్ద అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయించినట్టు, మిగిలిన ఎకరం భూమిని తన చిన్న అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయాలని మీ సేవ కేంద్రానికి వెళ్ళగా, అట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపిస్తుందని, అట్టి దానిని పిఓపి నుండి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహశీల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ గోపాలపురం గ్రామం నుండి ఎస్ కె. రజియా, తనకు ఇల్లు లేదని, భర్త ఆక్సిడెంట్ అయి, ఇబ్బందుల్లో ఉన్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు చేయగా, హౌజింగ్ పిడి కి పరిశీలించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ నూతన మున్సిపల్ చైర్మన్‌గా రెడ్డి జ్యోతి

### మున్సిపల్ వైస్ చైర్మన్గా రహీం పాషా



కొల్లాపూర్ ఫిబ్రవరి 16 : (విజన్ ఆంధ్ర) ఇటీవల జరిగిన కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి 6వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన వాల్మీకి కులస్తురాలు రెడ్డి జ్యోతి సత్యం ను సోమవారం కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ గా మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో బన్సీలాల్ ప్రమాణస్వీకారం చేయించారు. కొల్లాపూర్ 9వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి అధిక మెజార్టీతో గెలుపొందిన రహీం పాష ను వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన 16 మంది వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్పర్సన్ డ్రెస్సులో 6వవార్డు కౌన్సిలర్ రెడ్డి జ్యోతిని 8వ వార్డు కౌన్సిలర్ ప్రతిపాదించగా 16వ వార్డు కౌన్సిలర్ శేఖర్ బలపరిచారు. వైస్ చైర్మన్గా పోటీకి దిగిన 9వ వార్డు రహీం పాష ను 14వ కౌన్సిలర్ నరసింహారావు ప్రతిపాదించగా 5వ వార్డ్ కౌన్సిలర్ రమ్యాకుమారి బలపరచడంతో రహీం పాషను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బన్సీలాల్ అధికారికంగా ప్రకటించారు. అనంతరం చైర్పర్సన్ వైస్ చైర్ చైర్ పర్సన్ తో అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. వాళ్లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను వాళ్లకు అందజేశారు. ఎన్నికైన చైర్పర్సన్ వైస్ చైర్ పర్సన్ వార్డు కౌన్సిలర్లకు మంత్రి జూపల్లి కృష్ణారావు పుష్పగుచ్చం అందజేసి శాలువాకప్పి అభినందించారు. గెలుపొందిన సభ్యులు వార్డు కౌన్సిలర్లుగా ప్రమాణస్వీకారం చేసి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ నూతన చైర్మన్ రెడ్డి జ్యోతి సత్యం మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ గా తనకు అవకాశం ఇచ్చినందుకు మున్సిపల్ చైర్మన్గా తన విధి నిర్వహణ కొల్లాపూర్ పట్టణ అభివృద్ధి ధ్యేయంగా వార్డ్ కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులను పట్టణ ప్రజలను కలుపుకొని పనిచేస్తానని అందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆమె అన్నారు. అలాగే అధికారులు, గెలుపొందిన వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ పట్టణ ప్రజలు అభివృద్ధిలో తనకు సహకరించాలని ఆమె కోరారు. అలాగే నాకు ఈరోజు మున్సిపల్ చైర్మన్ గా ఈ అవకాశం రావడానికి కారకులైన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు 6వ వార్డు ఓటర్ మహాశయులకు ప్రత్యేకంగా రుణపడి ఉంటానని ఆమె తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, వైస్ చైర్మన్ రహీం పాష, వార్డ్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 25 నుండి మార్చి 16వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### -తప్పులకు ఆస్కాం లేకుండా పరీక్షల చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఫిబ్రవరి 25 వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారుసోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయం లో వి.సి. సమావేశ మందిరం లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయని తెలిపారు. పిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 16వరకు 15 కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకుష్ట్రవశీతీఎ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని ఆమె తెలిపారు ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం పరీక్షల కోసం పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో , ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. మొదటి సంవత్సరం 4409, రెండవ సంవత్సరం 3783 మొత్తం 8192 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. మొత్తం పరీక్షా కేంద్రాలు 15 చీఫ్ సూపర్డెంట్లు 15 డిపార్ట్మెంటల్ అధికారులు 15 అడిషనల్ చీఫ్ సూపర్డెంట్లు నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఒకటి సిట్టింగ్స్ స్క్వాడ్ ఇద్దరు కస్టడియన్ అధికారులు పని చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలనిపరీక్షా కేంద్రం చుట్టూ జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్షకేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే ఫిబ్రవరి 25 నుండి మార్చి 16వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని, సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల లో తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, ప్యాన్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నగర, పట్టణ ప్రాంతాలలో, మండలం లలో పారిశుధ్యం నిర్వహణకు చర్యలు తీసుకోవాలనిమున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. పరీక్షా కేంద్రం లోకి ఎవరికి సెల్ ఫోన్ లు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈసమావేశం లో అదనపు కలెక్టర్ శ్రీను, డిఇసి కన్వీనర్ సుదర్శన్ రావు సభ్యులు శ్రీనివాసులు నరసింహారెడ్డి,తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.......

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర): జిల్లాలో మార్చి 2026లో నిర్వహించబడనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు 14.03.2026 నుండి 16.04.2026 వరకు ప్రతిరోజు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి అధికారులతో సోమవారం మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో పరీక్షల సందర్భంగా తీసుకోవలసిన ముఖ్యమైన చర్యల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచిన ప్రశ్నాపత్రాల రక్షణ కోసం 24 గంటలూ 14 సాయుధ గార్డులు నియమించాలని, ఐదు రూట్లలో ప్రశ్నాపత్రాల పంపిణీకి సాయుధ గార్డుల బృందాలు ఏర్పాటు చేయబడతాయన్నారు. జిల్లాలోని 65 పరీక్షా కేంద్రాలలో పోలీసు బందోబస్తుతో పాటు పరీక్షా సమయాల్లో (ఉ. 8:00 నుండి మ. 1:00 వరకు) కేంద్రాల పరిసర ప్రాంతాలలోని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ విధుల కోసం ముగ్గురు పోలీసు అధికారులు నియమించాలని అన్నారు. కార్యాలయంలో పోలీస్ వైర్‌లెస్ సెట్ ఏర్పాటు చేయాలని రెవెన్యూ శాఖ చర్యలు : పరీక్షా రోజులలో ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో U/S 163 BNSS (U/S 144 Cr.P.C) అమలు చేయబడుతుందన్నారు. 'జ' కేటగిరీ కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్‌లుగా 12 మంది రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందని, ఫ్లయింగ్ స్క్వాడ్‌లకు ముగ్గురు డిప్యూటీ తహశీల్దార్ స్థాయి అధికారులను నియమించాలని, ట్రెజరీ శాఖ : పరీక్షల నిర్వహణకు సంబంధించిన బిల్లులు సకాలంలో ఆమోదించాలని, గోప్యమైన సామగ్రి భద్రపరచేందుకు IDOC ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌ను వినియోగించాలని తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం నుండి రహస్య సామగ్రి స్వీకరణకు జాయింట్ కస్టోడియన్‌ను నియమిస్తారు.

రవాణా సదుపాయాలు : Telangana State Road Transport Corporation (TSRTC) ద్వారా పరీక్షా తేదీలలో అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని, గ్రామాల నుండి కేంద్రాలకు ఉదయం 8:00 గంటలలోపు , మధ్యాహ్నం 1:00 గంటల తర్వాత ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉండాలని, సంబంధిత పోస్టాఫీసుల నుండి జిల్లా కేంద్రానికి SSC పార్శిల్స్ రవాణా కు అవసరమైన బస్సు సౌకర్యం కల్పించాలని విద్యుత్ సరఫరా: పరీక్షా కాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని , వైద్య సదుపాయాలు ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రథమ చికిత్స కిట్ , అవసరమైన మందులతో పాటు ANM సిబ్బంది అందుబాటులో ఉంటారు. పోస్టల్ శాఖ SSC పరీక్షా మెటీరియల్ పార్శిల్స్‌ను సాయంత్రం 4:00 గంటల వరకు స్వీకరించేలా సూచనలు జారీ చేయాలని, గోప్యమైన వస్తువులు పోస్టల్ మార్గదర్శకాల ప్రకారం సురక్షితంగా సీల్డ్ కవర్లలో పంపిణీ చేయాలని, జిల్లాలో ౹ాాజ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, డి ఇఒ రాజు, ఇంటర్మీడియట్ అధికారి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి

- అప్రమత్తతో సైబర్ నేరాల బారిన పడకుండా అడ్డుకోగలం.
- ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్స్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటి నూతన పద్ధతులలో మోసం చేస్తున్న సైబర్ క్రైమ్ నేరగాళ్లు
- మోసపోయామని గ్రహించిన వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సంప్రదించాలి
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 విజన్ ఆంధ్ర ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని ఒక ప్రకటన తెలియజేశారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు. జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ తెలిపారు.

## త్రిశక్తి ఆలయంలో వైభవంగా చండీ హోమం



మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో సోమవారం అర్చకులు భాస్కర శర్మ, బాలకృష్ణ శర్మ కరకమలములచే వేద మంత్రోచ్ఛారణలతో వైభవంగా చండీ హోమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రతి నెల బహుళ చతుర్దశి నాడు భక్తుల గోత్రనామాలతో బ్రాహ్మణుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించబడునని అన్నారు. శాస్త్రీయంగా ప్రతి నెల నిర్వహించే చండీ హోమం "కలౌ చండీ వినాయకహ" అనగా ఆయురోక్తికి, సకల విధములైన బాధలు, ఆర్థిక సమస్యల నుండి శీఘ్రంగా రక్షించేది ఈ చండీ హోమమని పేర్కొన్నారు. అనంతరం ఆలయంలోని భక్తులకు అమ్మవారి హారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ ఛండీ హోమ పూజలో భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రతీ రోజూ సాయంత్రం టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని భూభారతి, రెవెన్యు సదస్సులు, ప్రజావాణి లో ఉన్న పెండింగ్ దరఖాస్తులు పై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి లో 32 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ వీణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎం డి రెహానాబేగం ఎన్నిక



సత్తుపల్లి,ఆర్సీ,ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర) ఖమ్మంజిల్లా సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికలు జరిగిన నేపథ్యం లో 23 వార్డు కౌన్సిలర్ లు వివిధ పార్టీల అభ్యర్థులు పోటీ చేయగా , వీరిలో కాంగ్రెస్ పార్టీ నుంచి 17 వార్డ్ స్థానాలు దక్కించుకున్నారు. మిగతా 6 వార్డ్ స్థానాలు బిఆర్ఎస్ దక్కించుకున్నారు. సోమవారం జరిగిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఎండీ రెహానాబేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో ఆమె పేరును 4వ వార్డు కౌన్సిలర్ మౌలాలీ ప్రతిపాదించగా, 21వ వార్డు సభ్యుడు మందపాటి ప్రభాకర్ రెడ్డి బలపరిచారు. మిగిలిన కౌన్సిల్ సభ్యులందరూ ఆమెకు పూర్తి మద్దతు ప్రకటించడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ సజావుగా ముగిసింది.

## సత్తుపల్లి వైస్ చైర్మన్ గా బొంతు సుమలత వేణు



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర) సత్తుపల్లి పట్టణ పురపాలక సంఘం వైస్ చైర్మన్ గా పట్టణంలోని మూడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి 270 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన బొంతు సుమలత వేణు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభా వేదికగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దంపతులు మట్టా రాగమయి దయానంద్ లు తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించారని,ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. వైస్ చైర్మన్ గా పట్టణ ప్రజలకు ప్రజా పాలన అందిస్తానని రాగద్వేషాలకు పోకుండా అందరితో కలివిడిగా ఉంటూ సుపరిపాలన అందిస్తానని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి చల్లగుళ్ల నరసింహారావు, కౌన్సిలర్ లు తదితరులు బొంతు సుమలతకు శుభాకాంక్షలు తెలిపారు.

# పనుల పనితీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, ఫిబ్రవరి -16 ( విజన్ ఆంధ్ర)జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజలకు అందించే వైద్యసేవలు, రబీ ధాన్యం సేకరణ, వేసవిలో త్రాగునీటి చర్యలు, రోడ్ సేఫ్టీ పనుల పురోగతి, గ్రామ పంచాయతీ భవనల నిర్మాణాలు, జిల్లా అధికారుల హాజరు లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. గైర్హాజరు, విధులందు నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలలో గ్రామ పంచాయతీలకు భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఇజిఎస్ లో భవనాల నిర్మాణం చేపట్టవచ్చుని, ఈ దిశగా మంజూరు పొందేందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హ్యాండ్ పంప్ ల మరమ్మత్తులు, నీటివనరుల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. రబీ సీజన్ దిగుబడి అంచనాలకు తగ్గట్టు కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టికి పెట్టుకొని, సమస్యలను అధిగమించాలన్నారు. గత ధాన్య సేకరణలో ఎదురైన సమస్యలు అధిగమించడానికి పరిష్కార చర్యలతో సిద్ధంగా ఉండాలన్నారు. మిల్లర్లకు కొనుగోలుపై ముందే అవగాహన కల్పించాలని, సమస్యలుంటే ముందుగానే పరిష్కరించాలని అన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రమాద ప్రాంతాల్లో రోడ్డు భద్రతా పనులు వేగవంతం చేయాలని, ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ఆధారంగా గుర్తించిన ప్రధాన 30 బ్లాక్ స్పాట్ లలో స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్లపై లైన్ మార్కింగ్ తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో జడ్పీ సీఈఓ దీక్షా రైన, ఆర్&బీ ఎస్ఈ యాకుబ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. చందునాయక్, జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డిపివో రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర కలను సాకారం చేసిన వ్యక్తి కేసీఆర్

## జననేత కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు - మాజీ ఎంపీ నామ



ఖమ్మం ఆర్సి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర)తెలంగాణ స్వరాష్ట్ర కలను నిజం చేసి, సాధించుకున్న తెలంగాణను యావత్ దేశానికి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపిన గొప్ప నాయకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు అని పేర్కొన్నారు. మంగళవారం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేయడమే కాకుండా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. రైతుల సంక్షేమానికి రైతుబంధు, రైతుబీమా పథకాలతో ఆర్థిక భరోసా కల్పించారని, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చారని పేర్కొన్నారు. పేదల కోసం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలతో ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా ఇచ్చారని అన్నారు. ఆరోగ్య రంగంలో కేసీఆర్ కిట్, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించారని తెలిపారు. విద్యారంగంలో గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్ల విస్తరణ ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరవై నాలుగు గంటల విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారని కొనియాడారు. అలాగే, పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలోనూ కేసీఆర్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ ప్రజల సంక్షేమం కోసం భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గా స్వతంత్ర అభ్యర్థి


**- వైస్ చైర్మన్ గా బిఆర్ఎస్ అభ్యర్థి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర)ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కామారెడ్డి మున్సిపల్ ప్రజలు ఏ పార్టీకి పూర్తి మెజారిటీని ఇవ్వలేదు దీంతో బీఆర్ఎస్ పార్టీ కీలకంగా మారింది. గత మూడు నాలుగు రోజులుగా ఎవరు చైర్ పర్సన్, ఎవరు వైస్ చైర్ పర్సన్ ఏ పార్టీ నుండి వస్తారని ప్రచారం జరిగింది. మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక నిర్వహించాగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా స్వతంత్ర అభ్యర్థి 38 వార్డ్ కౌన్సిలర్ ఇప్ప ఉమారాణి కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 49 వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఇసాక్ ప్రతిపాదించగా, 1 కాంగ్రెస్ పార్టీ, 29వ వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ అంజద బలపరిచారు. ఓటింగ్ నిర్వహించగా ఉమారానికి అనుకూలంగా 33. ఓట్లు వచ్చాయి. దీంతో ఆమె చైర్పర్సన్ ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. వైస్ చైర్మన్ గా బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12 వార్డ్ కౌన్సిలర్ కాసర్ల గోదావరిని బీఆర్ఎస్ పార్టీకి చెందిన 45వ వార్డు కౌన్సిలర్ పిట్ల వేణుగోపాల ప్రతిపాదించగా, బీఆర్ఎస్ పార్టీకి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ మిర్జా ఆఫీస్ బెగ్ బలపరిచారు. ఓటింగ్ నిర్వహించగా 33 ఓట్లు వచ్చాయి దీంతో వైస్ చైర్మన్ గా ఎన్నికల అధికారులు ప్రకటించారు

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి

## టిజి డబ్ల్యు డబ్ల్యు సి వ్యవస్థాప అధ్యక్షుడు కల్లెడ భూమయ్య




జన్నారం, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : ఈ సంవ త్సర తెలంగాణ బడ్జెట్లో గల్ఫ్ కార్మికుల సంక్షేమా నికి 1000 కోట్లు కేటాయించాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాప అధ్యక్షుడు క ల్లెడ భూమయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులు ఎండిన ఎడారి లో చెమటోడ్చి సంపాదించిన ప్రతి రూపాయి ఈరో జు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు బలం అవుతోందని ఈ నెల 26న ప్రారంభమయ్యే 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో, గల్ఫ్ కార్మికుల సంక్షేమం కో సం ప్రత్యేక గల్ఫ్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కనీ సం1000 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వా న్ని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణకు చెంది న సుమారు 15 లక్షల మంది వలస కార్మికులు గ ల్ఫ్, ఇతర దేశాల్లో కష్టాలు భరిస్తూ ఉపాధి పొందు తున్నారని వారు ప్రతి సంవత్సరానికి 36 వేల కో ట్లు విదేశీ మారక ద్రవ్యాన్ని రాష్ట్రానికి పంపిస్తున్నా రని అన్నారు. ఈ డబ్బు వినియోగంతో కనీసం 5 శాతం పన్నుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి సం వత్సరానికి సుమారు 1,800 కోట్ల ఆదాయం సమ కూరుతోందని అన్నారు. ఇంత భారీగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు అందిస్తున్న గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించడం ప్రభుత్వానికి పెద్ద భారమ అని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీతో పాటు, 2024 ఏప్రిల్ 16న హైదరాబాద్‌లో జరిగిన గల్ఫ్ సంఘాల సమా వేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవాలని గుర్తుచేశారు. గల్ఫ్ దేశాల్లో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా 2024 నుండి అమలు లో ఉన్నప్పటికీ, అంతకు ముందు మృతి చెందిన వారికి కూడా వర్తింపజేయాలని, పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. అలాగే గల్ఫ్ బోర్డు ఏర్పాటు విదేశీ జైళ్లలో ఉ న్నవారికి న్యాయ సహాయం, మృతదేహాల రవాణా సరళీకరణ వంటి చర్యలను ఈ బడ్జెట్‌లో ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కార్మికుల కు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోకుంటే రానున్న రోజుల్లో గల్ఫ్ జేఏసీతో కలిసి ఉద్యమాన్ని ముందు కు తీసుకెళ్లే పరిస్థితి వస్తుందని ఆయన అన్నారు.

## రహింఖాన్ పేట శివాలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ

ఆత్మకూర్(ఎం) ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర) ఆత్మకూర్ ఎం మండల పరిధిలోని రహింఖాన్ పేట గ్రామంలో శ్రీ శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి పండగ పురస్కరించుకొని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ సుధా గాని కళావతి లింగయ్య మాజీ ఎంపిటిసి దుంప వెంకన్న కప్పే వెంకన్న మల్లెల పర్వతాలు ఆవుల మల్లయ్య బూడిద నరేందర్ తాళ్లపల్లి పరశురాములు కర్రే రాములు కర్రె పరమేష్ బండారి రాములు గోర్రం కాల మల్లయ్య కొండ కింది వేణుగోపాల్ రెడ్డి బండారు శ్రీశైలం బిల్లా సత్తిరెడ్డి చిందాల నరసింహ వీళ్ళందరూ కలిసి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో దేవాలయ కమిటీ చైర్మన్ బురుగు వెంకటేశం నాయకులు పోతిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ పక్కన గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కామారెడ్డి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం అభివృద్ధికి పార్టీలతీతంగా కలిసిరండి!

**- ప్రభుత్వ ముఖ్య సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర)కామారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి పార్టీలకతీతంగా కలిసి రావాలని ప్రభుత్వ అడ్వైజర్ మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.ఎపట్టణ అభివృద్ధికి రూ. 300 కోట్ల ప్రత్యేక నిధులు మార్చి నాటికి తీరనున్న తాగునీటి కష్టాలు తీరుతాయన్నారు. కామారెడ్డి మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నూతన మున్సిపల్ చైర్మన్ ఉమారాణి, కౌన్సిలర్లతో కలిసి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయాలు, పట్టణ అభివృద్ధి ప్రణాళికలు మరియు స్థానిక ఎమ్మెల్యే తీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు.ఎసమిష్టి కృషితోనే అభివృద్ధి ఎన్నికల వరకే పార్టీలు.. ఆ తర్వాత అందరి సహకారంతో కామారెడ్డిని అభివృద్ధి చేసుకుందాం" అని షబ్బీర్ అలీ ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మద్దతుతో కలిసి 22 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, 11 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్ల అండతో ఉమారాణి చైర్మన్ గా ఎన్నికయ్యారని, వైస్ చైర్మన్ పదవి బీఆర్ఎస్ కు దక్కిందని ఆయన వివరించారు. అందరం కలిసికట్టుగా పట్టణాన్ని అవినీతి రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు.ఎరూ. 500 కోట్ల నిధుల లక్ష్యం - రూ. 300 కోట్లు ఖరారు ఎకామారెడ్డి అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.ఎనిజామాబాద్ స్మార్ట్ సిటీకి రూ. వెయ్యి కోట్లు ఇస్తున్న నేపథ్యంలో, కామారెడ్డికి కూడా రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరానని తెలిపారు. సానుకూలంగా స్పందించిన సీఎం, ప్రత్యేక నిధుల కింద రూ. 300 కోట్లు ఇచ్చేందుకు హామీ ఇచ్చారని వెల్లడించారు.ఎఇప్పటికే పట్టణంలో రూ. 200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఎతాగునీరు మౌలిక సదుపాయాలుపట్టణ ప్రజల ప్రధాన సమస్య అయిన తాగునీటి ఎద్దడిని శాశ్వతంగా దూరం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 80 కిలోమీటర్ల మేర అంతర్గత పైప్‌లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మార్చి చివరి నాటికి తాగునీటి సమస్యకు పూర్తి పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతామని, వచ్చే నెలలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అండర్ గ్రౌండ్ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. అలాగే, వీధి వ్యాపారులకు సరైన ఉ పాధి చూపిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు చేపడతామని మానవీయ కోణంలో స్పందించారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డిపై విమర్శలుస్థానిక ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డిపై షబ్బీర్ అలీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఎ"ఎమ్మెల్యే మాటిమాటికి అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదం. నిజానికి ఆయనే అవినీతి కింగ్. రైతులు డిగ్రీ కళాశాల కోసం సేకరించిన భూములను అరోరా కళాశాలకు అప్పజెప్పిన చరిత్ర ఆయనది. ఆ భూమి పై కాలేజీ వాళ్ళు నేడు రూ. 18 కోట్లు అప్పు చేశారు.. ఇది అవినీతి కాదా?" అని ప్రశ్నించారు.ఎతన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని, 45 ఏళ్లలో తనపై ఒక్క చిన్న కేసు కూడా లేదని గుర్తు చేశారు. గతంలో కేవీఆర్ కు రాజకీయ జన్మనిచ్చింది తానేనని, ఆయనకు ఎమ్మెల్సీ బి-ఫారం ఇస్తే టికెట్ అమ్ముకుని పారిపోయారని ఎద్దేవా చేశారు. "ఆకాశం మీద ఉమ్మితే అది మన మొహం మీదే పడుతుందని ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలి" అని హితవు పలికారు.ఎపాలకవర్గానికి హెచ్చరికకొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజలు హర్షించేలా పనిచేయాలని, అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని షబ్బీర్ అలీ హెచ్చరించారు. తనకు మంచి పేరు తెచ్చేలా, పారదర్శకమైన పాలన అందించాలని నూతన పాలకవర్గానికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, నూతన కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## తొలి కార్పొరేటర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఆగల్ డ్యూటీ రాణి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16,(విజన్ ఆంధ్ర) మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని నస్పూర్ కు చెందిన 36వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన అగాల్ డ్యూటీ రాణి సమీప ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి పై విజయం సాధించారు. ఇక్కడ పోలైనవి1292 ఓట్లలో ఆగల్ డ్యూటీ రాణి కి 560 ఓట్లు పోలైనవి. సోమవారం కార్పొరేషన్ కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. భర్త ఆగల్ డ్యూటీ రాజు నస్పూర్ మున్సిపాలిటీలో లో కౌన్సిలర్ గా కొనసాగారు. ప్రస్తుతం నస్పూర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లో కలవడంతో 34 వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసినప్పటికి ఓటమి చెందారు. తొలిసారి కార్పొరేటర్ గా ఎన్నికైన అగల్ డ్యూటీ రాణి ప్రమాణ స్వీకారం లో కూడా తోలుతనే చేశారు. అధికారులు తెలుగు అంకెల ఆల్ఫాబెట్ ప్రకారం కార్పొటర్లను ప్రమాణం స్వీకారం చేయించారు. ఏది ఏమైనా రాజు ఓడినా రాణి తన భర్తను గెలిపించినట్లే నని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## నాగర్ కర్నూల్ ముస్లిం సోదరులకోసం మూడు కోట్ల నిధులతో షాదిఖానా మంజురూ

## ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 16 నియోజకవర్గ ముస్లిం ప్రజల అవసరార్థం షాదీఖానా మంజూరు చేయించిన మన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి దీనికి సంబంధించి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ. ఇందుకు గాను గౌరవనీయ ముఖ్యమంత్రి కి మరియు సంబంధిత శాఖ మంత్రి కి ప్రత్యేక దన్యవాధలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,

# నగరంలో కోటివిటీ నూతన కార్యాలయం ప్రారంభం




హైదరాబాద్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : అమెరికాకు చెందిన ప్రముఖ డేటా ఆధారిత ఆరోగ్య సేవల సంస్థ కోటివిటి, ఐఎన్ సీ అనుబంధ సంస్థ కోటివిటి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించిందని ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ భారత్‌లో ఇది సంస్థకు ఐదవ కార్యాలయంగా నిలిచిందని తెలిపారు. 900 వర్క్‌స్టేషన్లతో ఈ కేంద్రం కార్యకలాపాలు ప్రారంభించినట్లు చెప్పారు. ఈ విస్తరణతో ఆరోగ్య సంరక్షణ, సాంకేతికత తదితర విభాగాల్లో వందలాది ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైటెక్ సిటీలో 2,200 మందికి పైగా ఉద్యోగులతో కొనసాగుతున్న కోటివిటీ, ఉప్పల్ కేంద్రం ద్వారా హెల్త్‌కేర్ పేమెంట్ ఇంటిగ్రిటీ, మెడికల్ కోడింగ్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, గ్లోబల్ ఐటీ సపోర్ట్ వంటి విభాగాలను మరింత బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌తో పాటు పుణే, మొహాలి, కోయంబత్తూరులో కూడా సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్దే మా ధ్యేయం

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



మేయర్ గా దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ ఎన్నిక మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకున్నప్పటికీ మేయర్, డిప్యూటీ మేయర్ లను కాంగ్రెస్ ప్రకటించక పోవడంతో అందరిలో ఉత్కంఠ నెలకొంది.సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో కార్పొరేటర్ల ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని ఆర్థివో ఏర్పాటు చేశారు.ముందుగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన 3 గ్గురు కార్పొరేటర్ లు చేరుకోగా, సమయానికి కాంగ్రెస్ కార్పొరేటర్ లంతా ఒకేసారి ప్రత్యేక వాహనంలో చేరుకున్నారు. ఆర్థివో తెలుగు అక్షరాల ఆల్ఫాబేట్ ఆధారంగా కార్పొరేటర్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్పొరేషన్ కార్పొరేటర్ ల ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఎక్షఫిషియో సభ్యుడిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే సమక్షంలో మేయర్, డిప్యూటీ మేయర్ లను ప్రకటించారు. వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ వారి హోదాలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధి కి పూర్తి సహాయం అందిస్తానని, అభివృద్దే మా లక్ష్యం అని అన్నారు. గత రెండున్నర ఏళ్లలో నియోజకవర్గం లో ఏ మేరకు అబ్జివృద్ధి చేశానో ప్రజలందరికి తెలుసన్నారు. 60 డివిజన్ లలో ఎలాంటి సమస్యలున్న పరిష్కరించేందుకు మేయర్, డిప్యూటీ మేయర్ ల ఆధ్వర్యంలో పూర్తి చేస్తామన్నారు. ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్ లు మాట్లాడుతూ కార్పొరేషన్ లోని అన్ని డివిజన్ ల అభివృద్ధిని ఎమ్మెల్యే సహకారంతో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతామన్నారు.

# దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్

ఖమ్మం, ఫిబ్రవరి -16 (విజన్ ఆంధ్ర)పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగ విద్యార్థులు అన్ని క్రీడా విభాగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.దివ్యాంగ చిన్నారుల రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొనేందుకు ఖమ్మం జిల్లా నుండి వివిధ క్రీడా విభాగాలలో ఎంపికైన దివ్యాంగ విద్యార్థుల బృందానికి సోమవారం కలెక్టర్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. వారి బస్సు ప్రయాణానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి, దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహదపడతాయని, ఎందులోను మేము ఎవరికి తక్కువ కాదని, ఎల్లప్పుడూ అన్ని రకాల ఆటల పోటీలలో పాల్గొంటూ ఉండాలని అన్నారు.హైదరాబాదులో జరుగుతున్న రాష్ట్రస్థాయి దివ్యాంగ చిన్నారుల ఆటల పోటీలకు ఖమ్మం జిల్లా తరుపున అండర్14, అండర్ 16 విభాగంలో 20 మంది వివిధ పోటీలకు హాజరవుతున్నారని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో మానసిక వైకల్యం, అంధత్వం, బధిరత్వం, శారీరక అంగవైకల్యం మొదలగు కేటగిరీలలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహిస్తారని వివరించారు.జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ బాజోజు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 20 మంది దివ్యాంగ చిన్నారుల బృందానికి సహాయకులుగా ఐదుగురు ఐఆర్పిలు, ఇద్దరూ స్పెషల్ ఎడ్యుకేటర్లు, ఇద్దరు




కేర్ గివర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు వెళ్ళుతున్నారని వెల్లడించారు. క్రీడా పోటీలలో పథకాలు సాధించి విజేతలుగా నిలవాలని, ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్దులకు కలెక్టర్ మనోధైర్యం కల్పించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి కష్టపడి ఆడితే క్రీడల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో పాటు విద్యలో రాణించాలని, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడ ముఖ్యమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, ఇన్చార్జి డిఈవో శ్రీనివాసరావు, ఎఎస్పి భాను ప్రకాష్, డిఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 54 వ డివిజన్ ప్రజల అధిర్వాదమే గెలుపు కారణం

## విజయోత్సవ ర్యాలీ లో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16,(విజన్ ఆంధ్ర) మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని 54వ డివిజన్ లో కార్పొరేటర్ గా విజయం అందించిన ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటానని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ సహాయ సహకారాలతో డివిజన్ అభివృద్ధి కి మరింత కృషి చేస్తానని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం డివిజన్ లో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సల్ల రమ్య మహేష్ మాట్లాడుతూ 54 వ డివిజన్ లో ఓట్లతో ఆశీర్వదించిన ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. డివిజన్ లోని వార్డుల్లో ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న తొందరగ పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.నన్ను అందరించి, అభిమానించి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.కాగా నూతనంగా డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన సల్ల రమ్య మహేష్ ను వార్డు ప్రజలు శాలువాతో సన్మానించారు.

# ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## మొదటి కార్పొరేటర్లు చరిత్రలో నిలిచిపోయేలా పనిచేయాలి

## ప్రజలకు మంచి సేవలందించి గొప్ప పేరు తెచ్చుకోవాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 16, విజన్ ఆంధ్రానల్గొండ కార్పొరేషన్ కు నూతనంగా ఎన్నికైన మొదటి కార్పొరేటర్లు చరిత్ర లో నిలిచిపోయేలా పని చేయాలని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ప్రజలకు మంచి సేవలు అందించి గొప్ప పేరు తెచ్చుకోవాలని,పదవులు శాశ్వతం కాదని,ప్రజల నమ్మకానికి అనుగుణంగా పనిచేసే మంచి నడవడికతో, అన్ని వర్గాల ప్రజల మన్ననలను చూరగొనాలని,సమస్యలను మేయర్ తో పాటు,అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి కోరారు.సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన నల్గొండ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలలో ఆయన పాల్గొనడమే కాకుండా, నల్గొండ కార్పొరేషన్ నూతన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ప్రమాణ స్వీకార అనంతరం నూతన కార్పొరేటర్లను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నల్గొండలో సామాజిక న్యాయం చేసేందుకు డిప్యూటీ మేయర్ పదవిని మైనార్టీ వర్గాలకు అందించడం జరిగిందని, కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లు అందరూ కలిసి పనిచేయాలని,పట్టణ అభివృద్ధి మీ చేతుల్లో ఉందని,అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మరింత అభివృద్ధి సాధిస్తామని,పేదల సంక్షేమం విషయంలో రాజీ పడవద్దని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నదని,రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా బీదలందరికి ఆరు కేజీల సన్నబియానిస్తున్నదని,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పేరుమీద ఇప్పటివరకు 5వేల కోట్ల రూపాయలు విద్యుత్తు బోర్డుకు చెల్లించడం జరిగిందని టీర్లపారు.తన స్వంత నిధులతో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి లాప్రోస్కోపిక్ యంత్రం తెప్పించడమే కాకుండా,మాన్యం చెల్క ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్మించడం జరుగుతున్నదని,అది పూర్తయ్యే దశలో ఉందని, బొట్టుగూడ పాఠశాలలాగే మరో నాలుగు పాఠశాలలను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.నల్గొండ అభివృద్ధికి నిధులకు కొరత లేదని,త్వరలోనే నల్గొండ మున్సిపాలిటీకి1137 కుట్టుమిషన్లురా నున్నాయని,వీటిని అన్ని వార్డులకు సమానంగా పంచుతామని,పేద మహిళలకు వీటిని అందించాలని,కార్పొరేటర్లు అందరు కలిసి పనిచేస్తే తక్షణమే ముఖ్యమంత్రి ద్వారా100 కోట్ల రూపాయలు నల్గొండ కార్పొరేషన్ కు తెప్పించే ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు.కాగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా బుర్రి చైతన్య రెడ్డి, డిప్యూటీ మేయర్ గా అస్రఫ్ అలీ మొహమ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా వ్యవసాయ అధికారి,మున్సిపల్ కార్పొరేషన్ మేయర్,డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రత్యేక అధికారి శ్రవణ్ ఆధ్వర్యంలో మేయర్,డిప్యూటీ మేయర్ ల ఎన్నికలను నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో నిర్వహించారు.మేయర్,డిప్యూటీ మేయర్లను కార్పొరేటర్లందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రత్యేక అధికారి ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మేయర్,డిప్యూటీ మేయర్లతో పాటు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ మాట్లాడుతూ మొదటిసారిగా మేయర్,డిప్యూటీ మేయర్ తో పాటు,కార్పొరేటర్లైన అందరికి శుభాకాంక్షలు తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్పొరేటర్ల పై ఉందన్నారు.అన్ని డివిజన్లను సమానమైన అభివృద్ధికి కృషి చేయాలని, ప్రస్తుతం పురోగతిలో ఉన్న పథకాలన్నీ అందరి సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని,ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను తనిఖీ చేస్తూ చట్టానికి లోబడి ప్రజలతో మమేకమై పనులు చేపట్టాలని సూచించారు.నల్గొండ కార్పొరేషన్ నూతన మేయర్ గా ఎన్నికైన బుర్రి చైతన్య రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నల్గొండ కార్పొరేషన్ మేయర్ గా పదవి బాధ్యతలు అప్పగించినందుకు కష్టపడి పనిచేసి ప్రజలకు మేలు చేస్తానని అన్నారు.తనకు మేయర్ అవకాశాన్ని కల్పించిన అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.తనకు తన భర్త కుటుంబానికి రాజకీయాలలో ఉన్న అనుభవాన్ని ఆధారం చేసుకుని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఇకపై నల్గొండ ప్రజలు సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, తద్వారా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.నల్గొండ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి ఇదివరకే 2200 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,ఘాట్ రోడ్లు,సిసి రోడ్లు వేయిస్తున్నారని,అంతేకాక మంత్రి సొంత నిధులను వెచ్చించి విద్య,వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు.డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ మహమ్మద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో డిప్యూటీ మేయర్ పదవినిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర లు నూతన మేయర్ బుర్రి చైతన్య రెడ్డి,డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ మహమ్మద్, నూతన కార్పొరేటర్ లందరికీ పుష్పగుచ్చాలు అందించి శాలువా మొమెంటులతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్, కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నాయకులు

## కంటికి రెప్పలా కాపాడుకునే బాద్యత నాది: ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర)వరంగల్ పశ్చిమ నియోజకర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది, ఈ రోజు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజాపాలనకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాజీపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటి కుమారస్వామి ఆధ్వర్యంలో పలువు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిగారు బాలసముద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం పార్టీలో చేరినవారిని ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ కండువా ఒంటి మీద ఉండడం ఒక గౌరవప్రదం అని అ గౌరవాన్ని అలాగే కాపాడాలని కోరారు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదేనని అన్నారు,ప్రతి నిమిషం అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అబూబకర్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్వర్, షేక్ గులాం రసూల్, యూసుఫ్, రాజు, విఘ్నేశ్, రవి తో పాటుగా సుమారు 40 మంది నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# రామేశ్వర తీర్థంలో వాసవి క్లబ్ సేవామృతం

**5వేల మంది భక్తులకు పండ్లు, తేనీరు పంపిణీ**
**దాతల సహకారం అమోగం అంటున్న భక్తులు**
**ప్రతి ఏటా శివరాత్రికి పండ్లు తేనిరు పంపిణీ**
**మరుసటి రోజు అన్నదాన కార్యక్రమం**
**వెల్లడించిన నిర్వాహకులు**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి16(విజన్ ఆంధ్ర):దక్షిణ కాశీగా పేరుగాంచిన రామేశ్వర పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భారీస్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శివనామ స్మరణతో మారుమోగుతున్న రామేశ్వరంలో, స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత ప్రతినిధులు విశేష సేవలందించారు.ఎమహాశివరాత్రిని పురస్కరించుకుని సుమారు 5,000 మంది భక్తులకు పండ్లు, వేడివేడి తేనీరు (టీ) పంపిణీ చేశారు. సాయంత్రం నుండే క్లబ్ సభ్యులు స్వయంగా రంగంలోకి దిగి, యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా క్రమశిక్షణతో ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఏటా శివరాత్రి పండుగ వేళ ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని, భక్తుల దాహార్తిని, ఆకలిని తీర్చడంలో లభించే తృప్తి మరువలేనిదని క్లబ్ నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.దాతల సహకారం అమోఘంఈ సేవా యజ్ఞానికి దాతలు అందిస్తున్న సహకారం అమోఘమని భక్తులు కొనియాడారు. సుదూర ప్రాంతాల నుండి, ఇతర రాష్ట్రాల నుండి విచ్చేసిన యాత్రికులకు వాసవి క్లబ్ చేస్తున్న ఈ నిరంతర సేవలను చూసి హర్షం వ్యక్తం చేశారు. "ఎంతో దూరం నుండి అలసిపోయి వచ్చిన మాకు, స్థానిక క్లబ్ సభ్యులు ఆప్యాయంగా పండ్లు, టీ అందించడం చాలా సంతోషంగా ఉంది" అని పలువురు భక్తులు తమ కృతజ్ఞతలు తెలిపారు.భారీ అన్నదానంకేవలం అల్పాహార పంపిణీతోనే ఆగకుండా, శివరాత్రి మరుసటి రోజున కూడా భక్తుల కోసం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ ప్రతినిధులు వెల్లడించారు. క్లబ్ సభ్యులందరి సమష్టి కృషితో, దాతల ఉదార స్వభావంతో ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను మున్ముందు కూడా మరిన్ని నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత బాధ్యులు సత్యనారాయణ, యశ్వంత్ రాజ్, సోమ శ్రీనివాస్, చంద్రిక, మహేశ్వరి, శ్రీదేవి, సభ్యులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# శివకళ్యాణ మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు విష్ణు దంపతులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర)మహా శివరాత్రి సందర్భంగా వరంగల్లోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ రుద్రేశ్వర స్వామి (వేయి స్తంభాల) ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు వర్ధన్ రెడ్డి తన సతీమణి డా, నాయిని గోదా రెడ్డి తో కలిసి హాజరయ్యారు.శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తుల జయజయధ్వానాల నడుమ కళ్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. శివకళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న విష్ణు రెడ్డి దంపతులు శివపార్వతులకు పట్టువస్త్రాలు సమర్పించి శివుని ఆశీస్సులు అందుకున్నాను. ఈ సందర్భంగా శివుని కృపతో ప్రజలందరి జీవితాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నామని. ఈ పవిత్రమైన రోజున శివుడు మనందరినీ రక్షించి, మన జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యం కలగజేయాలని అ మహా శివుడిని ప్రార్థించామని తెలిపారు.

# రాష్ట్రపతి నిలయంలో నటరాజ కళాక్షేత్రం విద్యా ర్థుల నృత్య ప్రదర్శన



జన్నారం, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : హైదరాబా ద్ నగరంలోని రాష్ట్రపతి నిలయంలోని కళ సంధ్య ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక మహోత్స వంలో జన్నారం, లక్షటిపేటకు చెందిన నటరాజ క ళాక్షేత్రం విద్యార్థులు అద్భుతమైన కూచిపూడి నృ త్య ప్రదర్శనతో సభలోని ప్రతి ఒక్కరినీ మంత్ర ము గ్ధులను చేశారు. భారతీయ సాంప్రదాయ నృత్య రూపాలలో ప్రత్యేక స్థానం కలిగిన కూచిపూడిని వి ద్యార్థులు ఎంతో నైపుణ్యంతో, భక్తి భావంతో ప్రద ర్శించారు. గురువు నర్మద గౌడ్ కృషి, శిక్షణ, మార్గ నిర్దేశంతో విద్యార్థులు ప్రతి అడుగులోనూ క్రమశిక్ష ణ, లయ, తాళ సమన్వయం, భావవ్యక్తీకరణలను సమర్థంగా ప్రతిబింబించారు. వారి ముద్రాభినయా లు, నే త్రాభినయాలు, హస్తముద్రలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సభకు హాజరైన ప్ర ముఖులు, కళాభిమానులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భం గా గురువు నర్మద గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రపతి నిలయం వంటి అత్యంత గౌరవనీయమైన ప్రదేశం లో ప్రదర్శన ఇవ్వడం ఎంతో గర్వంగా వుందని, ఇ ది విద్యార్థుల కృషికి లభించిన గొప్ప గుర్తింపని ఆ మె ఆనందం వ్యక్తం చేశారు.

# నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో కొలువుదీరిన నూతన పాలకవర్గం

## మున్సిపల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన తీగల సురేంద్ర, వైస్ చైర్మన్ గా బాదం రమేష్,

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 16. మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన 24 మంది సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించిన ప్రత్యేక అధికారి, నాగర్ కర్నూల్ ఆర్డీఓ సురేష్ బాబు. ఫిబ్రవరి 11న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్నికైన 24 మంది నూతన సభ్యులను జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో పరోక్ష విధానం ద్వారా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కొరకు సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం నూతన పాలకవర్గం కొలువుదీరింది. మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు అందరికి ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు ఆల్ఫాబెటికల్ ఆర్డర్లు ముందుగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల, అనంతరం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం 12.30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసింది. 24 మంది సభ్యులున్న నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు, సమావేశానికి 18 మంది కాంగ్రెస్ సభ్యులు, 6 మంది బిఆర్ఎస్ సభ్యులు హాజరయ్యారు. 100 % కోరం సభ్యులప్రతిపాదనమేరకుఅధికారులు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ఎన్నికనునిర్వహించారు.ఈ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పురపాలిక చైర్ పర్సన్గా 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తీగల సురేంద్ర పేరును 4వ వార్డు కౌన్సిలర్ సభ్యురాలు చింతలపల్లి వసంత



ప్రతిపాదించగా 21వ వార్డు కౌన్సిలర్ పొగిడే శంకర్ బలపరిచారు.మరోఅభ్యర్థిపేరుప్రతిపాదనకురాకపోవడంతో తీగల సురేంద్ర ను చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి ప్రకటించారు. అనంతరం వైస్ చైర్మన్ గా 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బాదం రమేష్ పేరును 11వ వార్డు కౌన్సిలర్ సభ్యురాలు ఆసిఫా బేగం ప్రతిపాదించగా, 6వ వార్డు కౌన్సిలర్ మక్కలపల్లి శ్రీనివాసులు బలపరిచారు. మరో పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో వైస్ చైర్మన్ గా బాదం రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ప్రత్యేక అధికారి చైర్మన్, వైస్ చైర్మన్ లను ప్రమాణ స్వీకారం చేయించారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మునిసిపల్ కమీషనర్ నాగిరెడ్డి, తహసీల్దార్ తాబితారాణీ, ఎంపీడీవో చేన్నమ్మ, ఎన్నికల అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎన్నికైన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంగుపేటలో నేడు.బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు ఉచిత ఆరోగ్య శిబిరం

## –జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. వసంతరావు



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి 17): సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం సంగుపేట గ్రామంలో నేడు (మంగళవారం) ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. వసంతరావు తెలిపారు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఏ ఐ జి హాస్పిటల్ వైద్య బృందం పాల్గొని ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్కు సంబంధించిన పరీక్షలు నిర్వహించనుంది.గ్రామంలోని మహిళలకు అవగాహన కల్పిస్తూ, ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించేందుకు అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు చేపడతారని తెలిపారు.. అవసరమైన వారికి వైద్య సలహాలు కూడా అందించనున్నారని తెలిపారు.గ్రామ పరిసర ప్రాంతాల మహిళలు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ముందస్తు నిర్ధారణతో బ్రెస్ట్ క్యాన్సర్ను సమర్థవంతంగా నియంత్రించవచ్చని ఆయన తెలిపారు.ఈ శిబిరానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై ప్రయోజనం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మహిళల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



సత్తుపల్లి, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర )సత్తుపల్లి మున్సిపల్ నూతన చైర్మన్ . ఎండి. రెహనా బేగం కాంగ్రెస్ పార్టీ ను చైర్ పర్సన్ గాఏనుకున్నారుప్రతిపాదించిన వారు. 1.షేక్ మౌలాలి (4వ వార్డు.)2.మందపాటి ప్రభాకర్ రెడ్డి.(21 వార్డు.)వైస్ చైర్ పర్సన్ గా.బొంతు సుమలత (మూడవ వార్డు కౌన్సిలర్) ను . కాంగ్రెస్ పార్టీ ఏనుకున్నారు.ప్రతిపాదించిన వారుమట్ట ప్రసాద్ (ఒకటవ వార్డు కౌన్సిలర్) బండారు శరత్ చంద్ర ( 8వ వార్డు కౌన్సిలర్).ఎటువంటి వివాదం లేకుండా ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఈ ఎన్నిక కార్యక్రమం ముగిసింది.ఈ ఓటింగ్లో టిఆర్ఎస్ పార్టీ చెందిన ఆరుగురు సభ్యులు పాల్గొనలేదు. సత్తుపల్లి నూతన మున్సిపల్ చైర్మన్ ఎండి రెహనా బేగం మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీ ఏర్పడి నాటి నుంచి ఇప్పటికీ వరకు మైనారిటీ వర్గానికి సముచితమైన స్థానం ఎవరు కల్పించలేదు.గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ కూడా అవకాశం ఇవ్వలేదు.అధికారం వచ్చిన వెంటనే మారిపోతున్న ఈ కాలపు నేతలలా కాకుండా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తమ వెంట అన్ని కష్టకాలంలో నిలబడిన ఎండీ కమల్ పాషా దంపతులను గుర్తు పెట్టుకొని ఉన్నతమైన స్థానాన్ని కల్పించారు!సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి మున్సిపల్ చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మహిళలకు అవకాశం కల్పించారు!ఇక్కడ ఒక విషయం గమనించాలి. మొట్టమొదటి సారిగా సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే , మున్సిపల్ చైర్మెన్ మరియు వైస్ చైర్మన్ పదవులలో మహిళలు ఉ ఒడడం గమనార్హం!మహిలాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నటానికి ఇదే నిదర్శనం.

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ 'మార్క్' విజయం: ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వ్యూహం ఫలించింది

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర)హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు మరియు వరంగల్ కుడా (కూడా ) ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సమన్వయంతో (వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు గారి సహాయంతో) వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. మున్సిపల్ ఎన్నికల కో-ఆర్డినేటర్గా బాధ్యతలు చేపట్టిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు, అభ్యర్థుల ఎంపిక నుండి ప్రచారం వరకు కె.ఆర్. నాగరాజు గారితో కలిసి తానై నడిపించి పార్టీని మెజారిటీ దిశగా తీసుకెళ్లారు. కో-ఆర్డినేటర్గా బాధ్యతలు తీసుకున్న తక్కువ సమయంలోనే పార్టీ శ్రేణులను ఏకం చేసి విజయం అందించారు. వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పదవికి పాలకుర్తి సారంగపాణి ని ఎంపిక చేయడంలో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన నేతావత్ శిభారాణి ని తిరిగి కాంగ్రెస్లోకి చేర్చుకోవడంలోను, ఆమెను వైస్ చైర్మన్గా నియమించడంలోను తన రాజకీయ చతురతను ప్రదర్శించారు. మొత్తం 12 వార్డులలో కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ చెరో ఆరు స్థానాల్లో నిలవగా, ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు గారి ఎక్స్-అఫీషియో ఓటుతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. ఈ విజయం సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో రేయింబవళ్లు శ్రమించిన కౌన్సెలర్లకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ విజయం ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో వర్ధన్నపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నాగరాజు మరియు జిల్లా నాయకత్వంతో కలిసి చేసిన కృషి ఈ విజయానికి పునాది అని కొనియాడారు. పార్టీ కార్యకర్తలే నిజమైన బలమని నమ్మే ఇనగాల వెంకట్రామ్ రెడ్డి , క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో తనదైన ముద్ర వేశారు. వర్ధన్నపేట మున్సిపాలిటీలోనే కాకుండా, గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలు మరియు పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆయన చూపిన చొరవ పార్టీకి భారీ విజయాలను తెచ్చిపెట్టింది. పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు స్వయంగా 4, 14, 17, 18, 19, 20 వార్డుల్లో విస్తృతంగా పర్యటించి, అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన చేసిన కృషి వల్ల 4వ వార్డు (ఏకు దివ్య), 19వ వార్డు (కొయ్యడ శ్రీనివాస్), 17వ వార్డు (బొచ్చు సుభద్ర), 20వ వార్డు (పాలకుర్తి శ్రీనివాస్) అభ్యర్థులు ఘన విజయం సాధించారు. సగానికి పైగా అభియారతులకు ఆర్థిక సహాయాన్ని అందించి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఓటర్లను కాంగ్రెస్ వైపు తిప్పడంలో ఆయన వ్యూహం విజయవంతమైంది. గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల సమయంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ మద్దతుదారులను ఏకం చేయడంలో ఆయన శక్తివంచన లేకుండా కృషి చేశారు. ముఖ్యంగా పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, ప్రజా సమస్యలపై పోరాడే నాయకులను సర్పంచులుగా గెలిపించాలని ఆయన ఇచ్చిన పిలుపుకు గ్రామాల్లో మంచి స్పందన లభించింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు సర్పంచులుగా ఎన్నికవ్వడంలో ఆయన సమన్వయం ప్రధాన భూమిక పోషించింది. హన్మకొండ డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, జిల్లాలో పార్టీని తిరుగులేని శక్తిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడికి చేరవేసేలా చూడటమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఆయన ప్రకటించారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కడియం శ్రీహరి, పొన్నం ప్రభాకర్ నాయకులతో కలిసి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని ఐక్యంగా ముందుకు నడిపిస్తున్నారు.

# ఏబీవీపీ కార్యకర్త నుండి కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్

**బిజెపి అధిష్టానం సామాన్యుడికే మేయర్ పట్టం**

**ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర**

**రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు కు ధన్యవాదాలు తెలిపిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ మేయర్ పదవిపై బీసీ కార్పొరేటర్లంతా ఆశలు. బీసీ, జనరల్ స్థానాల్లో గెలుపొందిన బీసీ కార్పొరేటర్ల పేర్లను, వారి బయోడేటాను రాష్ట్ర బిజెపి రాష్ట్ర నాయకత్వం పరిశీలించింది. ఏబీవీపీ నుండి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి కష్టపడి అంచలంచెలుగా ఎదిగిన సామాన్య కార్యకర్త కొలగాని శ్రీనివాస్ పేరును బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇతర రాష్ట్ర కేంద్ర మంత్రులతో చర్చ జరిగాయి చర్చల్లో శ్రీనివాస్ పేర్లు ఖరారు చేశారు.కరీంనగర్ మేయర్ అభ్యర్థి పదవి తనను వరిస్తుందని కొలగాని శ్రీనివాస్ అస్సలు ఊహించలేదు. సోమవారం ఉదయం బీజేపీ కార్పొరేటర్ల సమావేశంలో పార్టీ జిల్లా ఇంఛార్జి గంగిడి మనోహర్ రెడ్డి కొలగానిని మేయర్ అభ్యర్థిగా రాష్ట్ర నాయకత్వం ఖరారు చేసిందని తెలియజేయడంతో కొలగాని ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురైనట్లు తెలుస్తోంది. కార్పొరేటర్లంతా వచ్చి కొలగానికి అభినందనలు తెలియజేస్తున్న సమయంలోనూ ఆశ్చర్యం, ఆనందంతోపాటు ఆనందంతో చెమర్చిన కళ్లతో అందరికీ ధన్యవాదాలు తెలిపి ఇది కలేనా? లేదా నిజమా? బిజెపి పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలకు దక్కిన గౌరవమా అని కొలగాని ఆశ్చర్యానికి లోనయ్యారు. ప్రధాని నరేంద్రమోదీ, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు





తెలియజేసినట్లు తెలిసింది.ఏబీవీపీ సామాన్య కార్యకర్తనైన తనను మేయర్ కు ఎంపిక చేస్తుందని కలలో కూడా ఊహించలేదని కొలగాని వెల్లడించారు. బీజేపీలో కష్టపడి, విధేయతతో పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయనే దానికి తానే నిదర్శనం అని ప్రజలు, బిజెపి కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.కొలగాని శ్రీనివాస్ ప్రస్తావం, 37 ఏళ్ల కొలగాని శ్రీనివాస్ 1989 జూన్ కరీంనగర్ జిల్లా తీగలగుట్టపల్లిలో జన్మించారు. ఎంబీఏ, ఎంఎస్ డబ్ల్యూ చేసిన కొలగాని చిన్నప్పటి నుండే ఆర్ఎస్ఎస్ లో శాఖలో చురుకుగా పాల్గొనే వారు. 2013లోనే ప్రాథమిక శిక్షను పూర్తి చేశారు. చిన్ననాటి నుంచే స్వామి వివేకానంద ఆలోచనలతో ప్రభావితమై ఎన్ఎస్ఎస్, ఎన్ వైపీ, ఏక్తా పరిషత్ సంస్థల ద్వారా అనేక సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.విద్యార్థి దశ నుండే రాజకీయాల పట్ల ఆసక్తి ఉండేది. 2005 నుండి 2007 వరకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో పనిచేసి విద్యార్థుల సమస్యలపై పోరాడారు. 2007 నుండి 2009 వరకు భారతీయ జనతా యువ మోర్చాలో పనిచేసి యువజన పోరాటాల్లోనూ పాలు పంచుకున్నారు. 2007 నుండి 2009 వరకు ఎన్ఎస్ఎస్ వలంటీర్గా పనిచేసి 2010లో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ వలంటీర్ అవార్డును అందుకున్నారు. నేషనల్ యూత్ ప్రాజెక్టు చేరి దేశ సేవకు అంకితం కావాలని భావించిన కొలగాని 2009లో అసోంలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ పీస్ క్యాంప్ కు హాజరయ్యారు. లక్షద్వీప్, బెంగళూరు, యూపీ, రాజస్థాన్, ఉత్తరాఖండ్, హర్యానా, అండమాన్ నికోబార్ లలో నిర్వహించిన అనేక జాతీయ స్థాయి శిబిరాల్లోనూ పాల్గొన్నారు. యువత & పిల్లలతోపాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనేవారు. ఇప్పటి వరకు 15 సార్లు రక్తదానం చేశారు. 2009 నుండి 2013లో ఏక్తా పరిషత్ కార్యక్రమాల్లో పాల్గొని ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేశారు. కొలగాని సేవలకు గాను 2005 లో భాయిజీ సేవా పురస్కార్ 2010లో ఎన్ ఎస్ ఎస్ ఉత్తమ వలంటీర్, 2021 కరోనా కాలంలో అందించిన సేవలకుగాను కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ చేతుల మీదుగా 'రక్షక్ అవార్డు'లను అందుకున్నారు. రాజకీయ ప్రస్తావనం పరిశీలిస్తే... 2014 నుండి 2019 వరకు బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2020 నుండి 2025 వరకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కార్పొరేటర్ గా కొనసాగారు. 2021 లో కరోనా వ్యాక్సిన్ జిల్లా కన్వీనర్ గా, 2023 నుండి 2024 వరకు కరీంనగర్ టౌన్-1 కన్వీనర్ గా, 2024 లో ఎన్ ఐ ఎఫ్ ఎఫ్ సి ఎ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 2025 లో చొప్పదండి మండల సర్పంచ్ ఎన్నికల ఇన్చార్జ్ గా పనిచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ కార్పొరేటర్గా ఎన్నికయ్యారు.రామచంద్రరావుకు, బండి సంజయ్ ధన్యవాదాలు ఏబీవీపీ కార్యకర్త నుండి ఎన్నో సేవలందించిన కొలగాని శ్రీనివాస్ ,కరీంనగర్ మేయర్ అభ్యర్థిగా పేరును ఖరారు చేయడంపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది.

# షాద్ నగర్ 25వ వార్డు కౌన్సిలర్ గా సి.పెంటయ్య ప్రమాణ స్వీకారం





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : షాద్ నగర్ మున్సిపాలిటీ 25వ వార్డు కౌన్సిలర్ గా సి.పెంటయ్య సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పదవీ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన 25వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.ప్రమాణ స్వీకారకార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ కమిషనర్ సునీత,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానికులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం

**చైర్మన్ గా పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ గా నేతావత్ శిభారాణి ఎన్నిక.**

**మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ భారీ విజయోత్సవ ర్యాలీ.**

**చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు**

**వర్ధన్నపేట మున్సిపాలిటీ కైవసం చేసుకునే విధంగా కృషి చేసిన పార్టీ శ్రేణులు అందరికీ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు**

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర)వర్ధన్నపేట మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది..వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అంతటా కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగురవేస్తూ, నినాదాలతో పట్టణం మార్మోగింది. ప్రజల ఆశీస్సులతో మున్సిపాలిటీ పీఠాన్ని గెలుచుకున్నామని, ఇది పార్టీ శ్రేణుల కృషి, కార్యకర్తల త్యాగాల ఫలితమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు అభివృద్ధికి అనుకూలమని, వర్ధన్నపేట పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ చేపడతామని తెలిపారు..

అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.6 వార్డులో ఘన విజయం సాధించి ప్రమాణ స్వీకారం చేపట్టిన కౌన్సిలర్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు..ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ. వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, పట్టణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన ప్రతి ఓటరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్మన్గా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్గా ఎన్నికైన నేతావాత్ శిభారాణిలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు.కొంతమంది వ్యక్తులు వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడి అసత్య ప్రచారాలు నిర్వహించినా ప్రజలు వాటిని తిరస్కరించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం చేశామనే ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, తాము ఎప్పుడూ రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలోనే పనిచేస్తామని స్పష్టం చేశారు. పేద, బలహీన వర్గాల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు.వర్ధన్నపేట కాంగ్రెస్ గెలుపులో కీలక పాత్ర పోషించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయూబ్లకు, అలాగే మండలాధ్యక్షులు, పట్టణ నాయకులు, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వర్ధన్నపేట పట్టణ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అహర్నిశలు శ్రమించి వర్ధన్నపేటను రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని ఎమ్మెల్యే నాగరాజు గారు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక, ప్రజాకేంద్రిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు...

# పరకాల మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

**మున్సిపల్ చైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య**




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర : పరకాల మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కౌన్సిలర్ ల చేత పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్ లను మున్సిపల్ కమిషనర్ అంజయ్య, అధికారులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ లకు ధ్రువపత్రాలను అధికారులు అందజేశారు. ముందుగా నూతన కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగగా అనంతరం పురపాలక ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికకు కౌన్సిలర్ల నుండి ప్రతిపాదనలు అధికారులు ఆహ్వానించారు. ముందుగా ఛైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్ ను కౌన్సిలర్ లు ప్రతిపాదించి బలపరిచారు. అదేవిధంగా వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య ను ఎన్నుకున్నారు. ఛైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, టిపిఓ సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్**



హనుమకొండజిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ) : ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 89 అర్జీలను అందజేసినట్లు అధికారులు తెలిపారు .ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్లను తక్షణమే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26,(విజన్ ఆంధ్ర)2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 1 నగరపాలక సంస్థ, 4 పురపాలక సంఘాలకు జరిగిన ఎన్నికలలో భాగంగా మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు జరిగిన ఎన్నికలలో గెలుపొందిన కార్పొరేటర్లతో మంచిర్యాల పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయ హాల్ లో ఎన్నికల పరిశీలకులు కె. గంగాధర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మేయర్ గా ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ గా చల్లా రమ్య లను ఎన్నుకున్నారని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, కమిషనర్ సంపత్ ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించి చైర్ పర్సన్ గా దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ గా రాగంశెట్టి సత్యనారాయణ లను ఎన్నుకున్నారని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం అనంతరం చైర్ పర్సన్ గా పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ గా నాయకపు వినయ్ లను ఎన్నుకున్నారని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్ పర్సన్ గా దొంత అంజలి, వైస్ చైర్ పర్సన్ గా మోతుకూరి రాజేశ్వరి లను ఎన్నుకున్నారని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు ఎన్నికలు జరగగా సోమవారం రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కోరం లేక ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను జిల్లాలో అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్డీ పట్టాను అందుకున్న బాసర వేణి గౌతమి

**మంత్రి శివరాజ్ చేతుల మీదుగా అందజేత**

**కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు.**

రామగుండం: కరీంనగర్ జిల్లా రామడుగు మండలానికి చెందిన బాసరవెల్లి సుగుణ -గంగయ్య దంపతుల పెద్ద కూతురు గౌతమి పి.హెచ్. డి అగ్రికల్చర్ డిగ్రీ లొ పట్టాను పొందారు. ఈనెల 13వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన 64వ గ్రాడ్యుయేట్ స్కూల్స్ సాత్న కోత్సవంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చాహన్ చేతుల మీదుగా పట్టాను అందుకుంది. ఈ సందర్భంగా గౌతమి తల్లిదండ్రులు బాసర వేణి సుగుణ- గంగయ్య దంపతులతో పాటు కుటుంబ సభ్యులు గడ్డం మల్లేష్- కనక లక్ష్మీ, జెట్టి కనకయ్య- మల్లేశ్వరి దంపతులు, అన్నదమ్ములు బాసర వేణి కమలాకర్, జెట్టి సతీష్, గడ్డం సాయిరాం, గడ్డం రాహుల్, చిన్నమ్మ జ్యోతి, బాబాయిలు గ్రామస్తులు, స్నేహితులు, అభినందించారు.

## మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో బిఆర్ఎస్ నాయకుల పూజలు



మల్కాజిగిరి, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర): మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నేరేడ్ మెట్ లోని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయాన్ని సందర్శించి శ్రీ అన్నపూర్ణ దేవి,కాశీ విశ్వనాథుల దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మాజి కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగాధర కృష్ణ,తుపాకుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన నూతన పాలకవర్గం

## మునిసిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించిన ఇంచార్జి ఎన్నికల అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ) : వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై, ప్రమాణ స్వీకారం చేసి, పదవీ బాధ్యతలు స్వీకరించిన 17 వ వార్డు కౌన్సిలర్, గడ్డం అనన్య. వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె.ముందుగా నూతనంగా ఎన్నికైన 34 మంది వార్డు కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన ఇంచార్జి ఎన్నికల అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్అనంతరం వైస్ చైర్మన్ గా 10 వ వార్డు కౌన్సిలర్ అర్థ సుధాకర్ రెడ్డి ని ఎన్నుకున్న కౌన్సిలర్లు. ఎక్స్ అఫీషియో మెంబర్ హోదాలో సమావేశానికి హాజరైన వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

## నల్గొండ కార్పొరేషన్ నూతన మేయర్ గా బుర్రి చైతన్య రెడ్డి, డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ మహమ్మద్



నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : నల్గొండ కార్పొరేషన్ నూతన మేయర్. బుర్రి చైతన్య రెడ్డి ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నల్గొండ కార్పొరేషన్ మేయర్ గా పదవి బాధ్యతలు అప్పగించినందుకు కష్టపడి పనిచేసి ప్రజలకు మేలు చేస్తానని అన్నారు. తనకు మేయర్ అవకాశాన్ని కల్పించిన అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు .తనకు తన భర్త కుటుంబానికి రాజకీయాలలో ఉన్న అనుభవాన్ని ఆధారం చేసుకుని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇకపై నల్గొండ ప్రజలు సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, తద్వారా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నల్గొండ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి ఇదివరకే 2200 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,ఘాట్ రోడ్లు ,సిసి రోడ్లు వేయిస్తున్నారని, అంతేకాక మంత్రి సొంత నిధులను వెచ్చించి విద్య, వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు.డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ మహమ్మద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో డిప్యూటీ మేయర్ పదవినిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు .

# ప్రజలను మీ కుటుంబం గా భావించండి

## –టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి. (ఫిబ్రవరి 16)మీ ఇంటి బాధ్యతలు ఎలా నెరవేరుస్తారో మున్సిపాలిటీ లోని ప్రజలను కుటుంబం లా బావించి పని చేయండి అని కాంగ్రెస్ కౌన్సిలర్ లకు టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. సోమవారం నాడు మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్ లు ప్రమాణ స్వీకారం అనంతరం జగ్గారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మాట ను విశ్వసించి స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ కౌన్సిలర్ లను గెలిపించిన సంగారెడ్డి, సదాశివపేట పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కౌన్సిలర్లు ఉద్దేశించి మాట్లాడుతూమీకు తెలియకుండా తప్పులు జరిగే అవకాశం ఉంది. అలాంటి తప్పులకు ఎలాంటి అవకాశం ఇవ్వకండి అన్నారు.ఇళ్ల నిర్మాణం చేసేటప్పుడు మీ పేరు చెప్పి ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే మీకే చెడ్డ పేరు వస్తుంది ఈ విషయం లో అప్రమత్తంగా ఉండాలన్నారు.త్వరలోనే సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన వార్డుకు రూ.8 కోట్లు మంజూరు చేయిస్తాను అని తెలిపారు.నాలుగు నెలల్లోగా పేదలకు ఇంటి



స్థలాలు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తానన్నారు.ఓడినా అభ్యర్థులు సైతం నా దృష్టిలో ఆ వార్డులకు అనధికార కౌన్సిలర్ లే అని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలవని వార్డుల్లో ప్రతీ అభివృద్ధి పని వారి కనుసన్నులలోనే జరుగుతుందిప్రతీ ఎన్నికల్లో సంగారెడ్డి పట్టణ ప్రజలు నాకు అండగా నిలిచారునా మాటను సంగారెడ్డి, సదాశివపేట ప్రజలు విశ్వసించారని అన్నారు.సంగారెడ్డి టౌన్ లో 38 వార్డుల ప్రజలతో గంజ్ మైదాన్ లో 10 వేల మందితో సభ నిర్వహించాం అందులో ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించు కొండి, మీరు గెలిపించుకున్న వార్డులో 8 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తామని చెప్పాము అన్నారు.38 వార్డులకు 22 వార్డుల్లో గెలిపించారు. ఆ వార్డు ప్రజలకు నేను నిర్మల కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను నా మాట నిలబెట్టు కుంటాను 22 కు మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కలిసి వచ్చారు. మొత్తం 24 మంది అయ్యారు. నా మాట ను విశ్వసించి సంగారెడ్డి ప్రజలు గెలిపించారు, సంగారెడ్డి , సదాశివపేట లో క్లియర్ మెజారిటీ ఇచ్చారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇంచారి మంత్రి వివేక్ ధన్యవాములు తెలిపారు.సదాశివపేట లో సైతం 26 మంది గెలిపించాలని సభ నిర్వహించాం అక్కడ 16 మంది నీ గెలిపించారు. సదాశివపేట ప్రజలకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లా డి. అక్కడ కూడా నేను ఇచ్చిన హామీ మేరకు నిధులు తీసుకువస్తా ను ఈ రెండు మున్సిపాలిటీ ల విజయం లో కీలక పాత్ర పోషించిన నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభు గౌడ్, బొంగుల రవి, షఫీ హాఫీజ్ లతో పాటు ఇంచార్జి లుగా వ్యవహరించిన అందరికీ నా ధన్యవాదాలు అని తెలిపారు.

## కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం



జన్నారం, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్నిజరిపించారు. జన్నారం మండల కేంద్రంలో గల శ్రీ కేతేశ్వర కంకాలమ్మ శివాలయం ప్రాంగణంలో సో మవారం పూజారి భూమయ్య శివపార్వతుల క ళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. అనంతరం భక్తు లకు అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మార్ నరసింగరావు, కోశాధికారి పిల్లి మల్లయ్య, గౌరవ అధ్యక్షులు చెలి వేరి నర్సయ్య, ఉపాధ్యక్షులు పర్ల కనకయ్య, ఆలయ కమిటీ సభ్యులు సూరనేని కొండయ్య పోతు సురేష్, పోతు రమణ, మదిరే సతీష్, నగురు మ హేందర్, పిల్లి అంజయ్య, కోడి జుట్టు రాజన్న, నగు రు సతీష్, నగురు నరేష్, సంద కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లను అభినందిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లు



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 16, విజన్ ఆంధ్రఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ కార్పొరేషన్ పాటు నల్గొండ జిల్లాలో7 మున్సిపాలిటీలలో,సూర్యాపేట జిల్లాలో 5 మున్సిపాలిటీలలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 6 మున్సిపాలిటీలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులను నల్లగొండ లో మేయర్,డిప్యూటీ మేయర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా 18 మున్సిపాలిటీలలో సోమవారం చైర్మన్,వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి,డిప్యూటీ మేయర్ గా అష్రఫ్ అలీ ఆమీర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మిర్యాలగూడ చైర్మన్ చిలుకూరు సుధ,వైస్ చైర్మన్ పావని లను ఎన్నుకున్నారు.చిట్యాల మున్సిపల్ ఛైర్మన్ గా పందిరి గీత,వైస్ చైర్మన్ గా గుండెబోయిన శ్రీలక్ష్మిఅను ఏకగ్రీవంగా ఎన్నికైనారు.దేవరకొండ చైర్మన్ గా పున్న శైలజ, వైస్ చైర్మన్ గా జుబేరియా తబసుం ను ఎన్నుకున్నారు.చండూరు మున్సిపల్ చైర్మన్ గా కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.హాలియా మున్సిపల్ చైర్మన్ గా చింతల రామచంద్రారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ ఎన్నికయ్యారు.నందికొండ మున్సిపల్ చైర్మన్ గా "గౌతమి,వైస్ చైర్మన్ రాజా ప్రసాద్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా మొరిశెట్టి నివేదిత,వైస్ చైర్మన్ గా ఎండి షఫీఉల్లా ఎన్నికయ్యారు.కోదాడ మున్సిపల్ చైర్మన్ గా వెర్నేని కుసుమ వెంకటరత్నం,వైస్ చైర్మన్ గా దేవరపల్లి మల్లీశ్వరి ఎన్నికయ్యారు.హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ గా డోంతగాని శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ గా తన్నీరు మల్లిఖార్జున ఎన్నికయ్యారు.నేరెడుచర్ల మున్సిపల్ చైర్మన్ గా కొణతం చిన వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి ఎన్నికయ్యారు.తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ గారఘునందన్ రెడ్డి,వైస్ చైర్మన్ గా గోవిందమ్మ ఎన్నికయ్యారూ.భువనగిరి మున్సిపల్ చైర్మన్ గా తంగళ్ళపల్లి శ్రీవాణి,వైస్ చైర్మన్ గా పోతంశెట్టి మంజుల ఎన్నికయ్యారు.యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గా గుండ్లపల్లి భరత్ గౌడ్,వైస్ చైర్మన్ బరిగే రమ్య ఎన్నికయ్యారు.చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ గా మోగుదాల పావని,వైస్ చైర్మన్ గోశిక వినయ్ ఎన్నికయ్యారు.భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ గా తడక వెంకటేషశీ, వైస్ చైర్మన్ గా కొయ్యడ రజిని ఎన్నికయ్యారు.ఆలేరు మున్సిపల్ చైర్మన్ గా బాలామణి, వైస్ చైర్మన్ గా ఇంగడి ఆంజనేయులు ఎన్నికయ్యారు.మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గా గడ్డం స్వప్న,వైస్ చైర్మన్ గా పల్లెర్ల వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ప్రశాంతంగా వికారాబాద్ మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు


### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దిశానిర్దేశం కట్టుదిట్టమైన ఏర్పాట్లు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : సభ్యులతో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల ప్రత్యేక సమావేశాలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్/వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. వికారాబాద్ మున్సిపల్ సమావేశానికి అదనపు కలెక్టర్ సుధీర్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, కొడంగల్ మున్సిపాలిటీకి అదనపు కలెక్టర్ రాజేశ్వరి,తాండూర్ మున్సిపాలిటీ కి డి ఆర్ ఓ మంగీ లాల్, పరిగి మున్సిపాలిటీ కి ఆర్ డి ఓ వాసు చంద్ర బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, తెలుగు అక్షరమాలను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా హోదా కలిగిన ఎమ్మెల్యేలు సైతం స్పెషల్ మీటింగ్ లకు చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వికారాబాద్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం అనన్య ను బలపర్చారు. దీంతో అధికారులు చేతులెత్తే విధానం ద్వారా ఎన్నిక జరిపించారు. ప్రిసైడింగ్ అధికారి ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి క్షేత్రస్థాయిలో స్వీయ పర్యవేక్షణ జరుపుతూ, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ నడుమ పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియను జరిపించారు. ఇదే తరహాలో కొడంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్ ఎం ప్రశాంత్ కుమార్,వైస్ చైర్ పర్సన్ గా ముడావత్ శంకర్,, పరిగి లో మున్సిపల్ చైర్ పర్సన్ గా కుడుముల రజిత , వైస్ చైర్ పర్సన్ గా హనుమంతు, తాండూర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా పట్లోళ్ల నీరజ,వైస్ చైర్ పర్సన్ గా అబ్దుల్ రజాక్ లను ఎన్నుకున్నారు. చైర్ పర్సన్ ల ఎన్నికను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. వికారాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద పోలీసు అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు.

## కలిసి కట్టుగా ముందుకు సాగుతాం

### ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర)కొత్తగూడెం : కార్పోరేషన్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని, సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు తెలిపారు. కార్పోరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎకగ్రీవ ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాత నగర్లోని కొంత ప్రాంతం కలుపుకుని కార్పోరేషన్గా ఏర్పడిందని, ఆ కార్పోరేషన్కు ఈనెల 11న ఎన్నికలు జరగగా, 13న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయని చెప్పారు. చిన్నచిన్న బేదాభిప్రాయాల కారణంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు విడివిడిగా స్నేహపూర్వక పోటీలో భాగంగా ఎన్నికల్లోకి వెళ్లినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో సిపిఐ 22 డివిజన్ల వ్యాప్తంగా విజయం సాధిచడంతో పాటు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలిపిన స్వతంత్ర కార్పోరేటర్తో కలిసి మొత్తం 23 సీట్లు సాధించామ న్నారు. సిపిఐకి చెందిన మూడ్ గణేష్ మేయర్, కాంగ్రెస్కు చెందిన సిరిపురపు లలిత కుమారి డిప్యుటీ మేయర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. నూతనంగా ఏర్పడిన కార్పోరేషన్ ఎంతో అభివృద్ధి చెందనుందని హైదరాబాద్ తర్వాత అంతటి విశిష్టత ఇక్కడ ఉందని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి మరింతగా జరుగుతుందని, పెద్దపెద్ద కంపెనీలు ఇక్కడికి రావడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటాయని, త్వరలో విమానాశ్రయంతో పాటు, పెద్దపెద్ద పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. రాగద్వేషాలకు, పార్టీలు, వ్యక్తులు, శక్తులకు అతీతంగా అభివృద్ధే ధ్యేయంగా అభివృద్ధికి పాటుపడతామని, సానుకూల దృక్పదంతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలపడంతో పాటు ప్రమాణ స్వీకారం చేసిన పాలక మండలికి, మేయర్, డిప్యూటీ మేయర్లకు అభినందనలు తెలిపారు. సుపరిపాలన దిశగా ముందుకు సాగాలని, కార్పోరేషన్ అభివృద్ధే ధ్యేయంగా నిర్ణయాలు తీసుకుని చక్కటి పాలనను ప్రజలకు అందించాలని కూనంనేని సూచించారు.

## ప్రజా ప్రతినిధులను సమన్వయము చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అధికారులు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి16 (విజన్ ఆంధ్ర) : పట్టణ,గ్రామీణ స్థానిక సంస్థలకు నూతనంగా పాలకవర్గం కొలువుతీరినందున ప్రజాప్రతినిధులను సమన్వయము చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా నిర్వహించిన అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. హై కోర్ట్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ , మానవ హక్కుల కమిషన్, లోకాయుక్తలలో పెండింగ్ లో ఉన్న కేసులను శాఖల వారీగా చదివి వాటికి వెంటనే కౌంటర్ ఫైల్ చేయాలని,కోర్ట్ కేసులను డిస్పోషల్ చేస్తే వెంటనే కలెక్టర్ కార్యాలయంలో సమాచారం సమర్పించాల్సిందిగా ఆదేశించారు.డి ఆర్ డి ఓ, మెప్మా పి డి అలాగే ఎల్ డి ఎం లు సమన్వయంతోఇందిరా మహిళా శక్తి లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేలా మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని చేప్పారు.మార్చి 31 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆర్ & బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను హౌసింగ్ శాఖకు అప్పగించి వాటిని లబ్ధిదారులకు పంపిణి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 33 జిల్లా అధికారులకు 49,మొత్తం 82 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచవద్దనీ సూచించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, ,జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం

## ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో అభివృద్ధి ఉరకలు వేయిస్తాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) కొత్తగూడెం: కార్పొరేషన్'కు తొలిసారి జరిగిన ఎన్నికల్లో సిపిఐకి ఘనవిజయాన్ని అందించిన ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా మేయర్, కార్పొరేటర్ల పనితీరు ఉంటుందని, అందుకు అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ తనవంతు పాత్ర పోషిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. సోమవారం జరిగిన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం అయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని కృషి ప్రేత్యేక శ్రద్ధతో కార్పొరేషన్'ను సాధించుకున్నామని, కేంద్రం నుంచి, రాష్ట్రము నుంచి అత్యధిక నిధులు రాబట్టి కార్పొరేషన్'ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతుందని, గెలుపు ఓటమిల అంశాన్ని ఎన్నికలవరకే పరిమితం చేసి పార్టీలకతీతంగా అభివృద్ధి నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. కూనంనేని సహకారంతో కార్పొరేషన్ అభివృద్ధిని ఉరకలు వేయిస్తామని తెలిపారు. కార్పొరేషన్ మేయర్ భాధ్యతను కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి చేపట్టడం గర్వించదగ్గ విషయమని, మరింత బాధ్యతతో పని చేస్తామన్నారు. కార్పొరేషన్ పరిధిలో 23 కార్పొరేటర్ స్తనాలు అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మేయరుగా బాధ్యతలు చేపట్టిన మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారికి, బాధ్యతలు చేపట్టిన కార్పొరేటర్లకు అయన శుభాకాంక్షలు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థుల విజయంకోసం శ్రమించిన పార్టీ, ప్రజాసంఘాలు, అభిమానులకు అయన అభినందనలు తెలిపారు.

## షాద్ నగర్ 25వ వార్డు కౌన్సిలర్ గా సి.పెంటయ్య ప్రమాణ స్వీకారం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : షాద్ నగర్ మున్సిపాలిటీ 25వ వార్డు కౌన్సిలర్ గా సి. పెంటయ్య సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పదవీ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన 25వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారకార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఆర్డిఓ సరిత, మున్సిపల్ కమిషనర్ సునీత, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానికులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## నారాయణ పేట మున్సిపాలిటీపై జెండా ఎగురవేశిన బిజెపి

- చైర్ పర్సన్ గా కొండా శ్వేతా సత్య యాదవ్ ఎన్నిక



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 విజన్ ఆంధ్ర నారాయణపేట మున్సిపాలిటీ బిజెపి జెండా ఎగరవేసింది. మున్సిపల్ చైర్ పర్సన్ గా కొండ శ్వేతా సత్య యాదవ్ ప్రమాణం చేశారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నికను ప్రత్యేక అధికారి రామ్ చందర్ నాయక్ నిర్వహించారు. చైర్ పర్సన్ గా కొండా శ్వేతా సత్య యాదవ్ తో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రత్యేక అధికారి రామ్ చందర్ నాయక్. నారాయణ పేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థిగా బీజేపీ నుంచి కొండా శ్వేతా సత్య యాదవ్ ను 5 వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర ప్రతిపాదించగా. 1వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ బల పరిచారు. కాంగ్రెస్ నుంచి 9వ వార్డు కౌన్సిలర్ మహేశ్ . 20 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ శ్వేతను చైర్ పర్సన్ అభ్యర్థి గా ప్రతి పాదించగ, 18 వ కౌన్సిలర్ గొల్ల రవి తేజ్ బలపర్చారు. అనంతరం జరిగిన ఓటింగ్ లో .. బీజేపీ చైర్ పర్సన్ అభ్యర్థి కొండా శ్వేతా సత్య యాదవ్ ను ఎంపీ డీకే అరుణ ఎక్స్ ఆఫీసియో సభ్యురాలితో పాటు మిగతా 11 మంది బీజేపీ కౌన్సిలర్లతో పాటు పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ తో కలిపి మొత్తం 13 మంది చేతులెత్తి ఓటు వేశారు. కాంగ్రెస్ నుంచి ఎక్స్ ఆఫీసియో సభ్యురాలు ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మిగతా కాంగ్రెస్ కౌన్సిలరు 7 మంది, ఇద్దరు ఎం.ఐ.ఎం. ఒక ఏ.ఐ.ఎఫ్.బి. కౌన్సిలర్ తో కలిపి మొత్తం 11 మంది చేతులెత్తి ఓటు వేశారు. అనంతరం ఎన్నికల ప్రత్యేక అధికారి రామ్ చందర్ నాయక్ 13 మంది ఓట్లతో బీజేపీ అభ్యర్థి కొండా శ్వేతా సత్య యాదవ్ ను చైర్ పర్సన్ గా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్ నుంచి 9వ వార్డు కౌన్సిలర్ మహేశ్ 11వ వార్డు కౌన్సిలర్ భాగ్యవతి నీ వైస్ చైర్మన్ గా ప్రతిపాదించగా, 18వ వార్డు కౌన్సిలర్ గొల్ల రవితేజ బలపర్చారు. అలాగే వైస్ చైర్మన్ అభ్యర్థిగా బీజేపీ నుంచి 6 వ వార్డు కౌన్సిలర్ మంజులను 1 వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ ప్రతిపాదించగా 5 వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర బల పరిచారు. అనంతరం జరిగిన ఓటింగ్ లో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యురాలితో పాటు మిగతా 7 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఒక ఏ. ఐ. ఎఫ్.బి. అభ్యర్థి చేతులెత్తి ఓటు వేశారు. ఇద్దరు ఎం. ఐ. ఎం. కౌన్సిలర్లు తటస్థంగా ఉన్నారు. బీజేపీ నుంచి ఎంపీ డీకే అరుణ తో పాటు మిగతా 11 మంది బీజేపీ కౌన్సిలర్లతో పాటు పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ మొత్తం 13 మంది చేతులెత్తి ఓటు వేశారు. అనంతరం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా బీజేపీ 6వ వార్డు కౌన్సిలర్ మంజుల కు వచ్చిన 13 ఓట్ల ఆధారంగా ఆమెను వైస్ చైర్మన్ గా ఎన్నికల ప్రత్యేక అధికారి రామ్ చందర్ ప్రకటించారు

## కార్పొరేషన్ మేయర్ డిప్యూటీ మేయర్ పాలకమండ ఏర్పటు పట్ల వర్షం వ్యక్తం చేసిన ఎంఐఎం నాయకులు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 విజన్ ఆంధ్ర మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్‌లను అన్ని పార్టీల ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ఎంఐఎం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మేయర్‌గా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన జి. మమతని, డిప్యూటీ మేయర్‌గా మారేపల్లి సురేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల ఎంఐఎం జిల్లా అధ్యక్షులు హాది, ఇన్‌చార్జ్ జాబేర్ , ఎంఐఎం కార్పొరేటర్లు, పట్టణ అధ్యక్షుడు సాదత్ తదితరులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాది మాట్లాడుతూ, పట్టణంలో నూతన ఆనవాయితీకి శ్రీకారం చుట్టుతూ, అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేయడానికి కృషి చేసిన ఎమ్మెల్యేని ప్రత్యేకంగా అభినందించారు. మహబూబ్‌నగర్ నగర అభివృద్ధికి, ప్రజాసేవకు ఈ ఎన్నికలు కొత్త దిశను చూపుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, నాయకులు తఖి తదితరులు ఉన్నారు.

## మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఏకగ్రీవం

-- మేయర్ గా గుమ్మల మమతా శ్రీనివాస్ ముదిరాజ్

-- డిప్యూటీ మేయర్ గా మారేపల్లి సురేందర్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 విజన్ ఆంధ్ర మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో కార్పొరేటర్గా ఎన్నికైన గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ మేయర్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్పొరేషన్ తొలి డిప్యూటీ మేయర్గా మారేపల్లి సురేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఎన్నిక పలు మలుపులు తిరిగి చివరికి ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థుల పేరును ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రతిపాదించగా ఎంఐఎం కార్పొరేటర్ సభ్యులు రషీద్ బలపరిచారు. ఈ ప్రతిపాదనకు టిఆర్ఎస్ బిజెపి ఎంఐఎం స్వతంత్ర కార్పొరేటర్లు ఆమోదం తెలిపారు. ఈ మేరకు మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నిక,పాలక మండలి ఏర్పడినట్లు అధికారులు ప్రకటించారు. మేయర్ గా ఎన్నికైన గుమాల మమత శ్రీనివాస్ ముదిరాజ్ తో అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి తో కూడా ప్రమాణం చేయించారు. ఎమ్మెల్యే ఏం ఏం శ్రీనివాస్ రెడ్డి పాలకమండలికి పలు సూచనలు చేశారు. కార్పొరేషన్ అభివృద్ధికి పార్టీలకతీతగా పనిచేయాలని చెప్పారు. ఎన్నికల అనంతరం ఎవరు కూడా రాజకీయాలు చేయవద్దని కేవలం అభివృద్ధి కోకోసమే నిధులు సాధించడం కోసం దృష్టిసాదించాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కార్పొరేషన్ ను తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శంగా అభివృద్ధి చేయాలని సభ్యులకు సూచించారు. 75 సంవత్సరాల తర్వాత తొలిసారిగా కార్పొరేషన్ మేయర్ డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన గుమాల మమత శ్రీనివాస్ ముదిరాజ్ మారేపల్లి సురేందర్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన పాలకవర్గాన్ని అభినందించారు.

## లారీ గుంజుకొని వేధిస్తున్న మహావీర్ ప్రైవేట్ ఫైనాన్స్

-ప్రైవేటు ఫైనాన్సర్ల దెబ్బకు బలైపోతున్న లారీ ఓనర్లు

-వేధిస్తున్న ఫైనాన్సర్ల నుంచి లారీ ఇప్పించి రక్షణ కల్పించాలి

-సీఎం రేవంత్ రెడ్డికి బాధిత లారీ ఓనర్ రామచంద్రం విజ్ఞప్తి



హైదరాబాద్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : వేధిస్తున్న ఫైనాన్సర్ల నుంచి రక్షణ కల్పించి, ఫైనాన్సర్లు తీసుకెళ్లిన తన లారీని ఇప్పించాలని కరీంనగర్ జిల్లాకు చెందిన లారీ ఓనర్ రామచంద్రం సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం హైదరాబాదులో జై ఇండియన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జాతీయ సభ్యులు ముస్తఫా అంబేద్కర్ తో కలసి బాధితుడు మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ తాను హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న మహావీర్ ప్రైవేట్ ఫైనాన్స్ కరీంనగర్ బ్రాంచ్ వద్ద నుంచి టీఎస్ 02 యూసీ 6066 లారీపై ప్రతీ నెల రూ. 72 వేల ఇన్ స్టాల్మెంట్ ఒప్పందంపై రూ.24 లక్షలు ఫైనాన్స్ తీసుకొని ఇప్పటికి 4 కిస్తీలు కట్టడం జరిగిందన్నారు. ఆరోగ్యం బాగోలేక మూడు నెలలు కిస్తీలు కట్టలేని పరిస్థితి అప్పటికి ఫైనాన్సర్లకు రూ.4లక్షల 20 వేలు కట్టాలని కోరగా ఇప్పుడు రూ.3 లక్షలు కడతానని మిగతా బ్యాలెన్స్ వాహనం తిప్పుకుంటూ కడతానని కోరగా పూర్తిగా కట్టాల్సిందేనని వేదిస్తున్నారని తెలిపారు. ఇలా రెండు నెలలు జరిగిందని, ఎంత చెప్పినా వాహనం ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు వాహనం ఆపుకొని దాదాపు 5 నెలలు అవుతుందన్నారు. తనకు బ్రతుకుతెరువు కోసం ఆ ఒక్క లారీ తప్ప ఎలాంటి రాబడి లేదని, ఇప్పుడు ఆ 5 నెలలది కూడా కలిపి రూ.5 లక్షల 80 వేలు కట్టాలని అన్నారు. ఈ ఐదు నెలల నుంచి వాహనం వాళ్ళ దగ్గర ఆపుకున్నారని, వాటికి కూడా డబ్బులు కట్టాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారని వాపోయారు. లారీ లేకపోతే తనకు చావే శరణ్యం అని తన భార్య మెడలో ఉన్న బంగారం తాకట్టు పెట్టి, స్నేహితులు దగ్గర డబ్బులు తీసుకుని రూ.5 లక్షలు కడతానని, మిగతా రూ.80 వేలకు సమయం అడిగినా ఇవ్వకపోగా నువ్వు కడితే కట్టు లేకపోతే మా ఇష్టం వచ్చిన రేటుకు లారీ అమ్ముతామని, మిగతా పేమెంటు కట్టాల్సిందేనని, నీ పైన ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేశాము నువ్వు చచ్చిపోతే ఆ డబ్బులు అయినా సరే మేము జమ చేసుకుంటామని మానసికంగా చిత్ర హింసలకు గురి చేస్తున్నారని బాధితుడు వాపోయాడు. ఇలా లారీ ఓనర్ల దగ్గర లారీలు తీసుకుని వెళ్లేటప్పుడు ఫైనాన్సర్లు ఎలాంటి ఆర్.బి.ఐ రూల్స్ పాటించకుండా వాళ్ల ఇష్టానుసారం తమ చేతిలో వీళ్ళ కీలుబొమ్మలా ఉంటున్నారని లారీ ఓనర్లకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా దొంగతనంగా దొంగల్లాగా వాహనాలు తీసుకువెళ్లి లారీ ఓనర్లను ప్రైవేట్ ఫైనాన్సర్లు యమపాశాల్లా పీక్కు తింటున్నారని మండి పడ్డారు. వాహనం తీసుకుని వెళ్లేటప్పుడు లారీ ఓనర్ సమక్షంలో లారీ ఓనర్ కి నోటీసు ఇచ్చి తీసుకుని వెళ్లాలని, అలా కాకుండా వాళ్ళ ఇష్టానుసారం దౌర్జన్యం చేస్తూ రౌడీయిజం చేస్తూ దొంగతనంగా ఫైనాన్సర్లు తీసుకుని వెళ్ళిపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చేసుకుని ఇలాంటి ప్రైవేట్ ఫైనాన్సర్లపై కట్టుదిట్టమైన కట్టడి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 విజన్ ఆంధ్ర బంజారా ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సంతు సద్గురు సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెన్నాయ పల్లి తండా గ్రామానికి చెందిన బంజారాలు శోభ యాత్రలు నిర్వహించి సాంస్కృతిక నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు భగవంతు రెడ్డి మాట్లాడుతూ యువత సేవాలాల్ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, చెడు మార్గంలో వెళ్లకుండా, భక్తి భావంతో మెలగాలని, ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నాయ పల్లి తండా సర్పంచ్ దశరథ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ నాయక్, ఉప సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి,గుముడాల చెన్నయ్య, లక్ష్మణ్ నాయక్,రమేష్ నాయక్, రామ్ నాయక్, మద్దూర్ వెంకటయ్య, ముదిరేసి అంజనేయులు, దుర్గా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రామేశ్వరంలో భక్తులకు 'వాసవి క్లబ్' అన్నదానం

పుణ్యక్షేత్రంలో కొనసాగుతున్న సేవా యజ్ఞం




రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 16(విజన్ ఆంధ్ర):మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పుణ్యక్షేత్రమైన రామేశ్వరానికి భక్తులు పోటెత్తారు. శివరాత్రి నాడు భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉన్న వేలాది మంది భక్తులు, మరుసటి రోజున ఉపవాస దీక్షలను విరమించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో భక్తుల సౌకర్యార్థం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఎగత కొన్నేళ్లుగా రామేశ్వరంలో శివరాత్రి మరుసటి రోజున అన్నదానం చేయడం వాసవి క్లబ్ కు ఒక అనవాయితీగా మారింది. ఈ ఏడు కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు క్లబ్ నిర్వాహకులు శుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఎఈ సేవా కార్యక్రమానికి వాసవి క్లబ్ రీజినల్ గవర్నర్ తో పాటు క్లబ్ ముఖ్య సభ్యులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. వారు స్వయంగా భక్తులకు వడ్డన చేసి కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఎఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూశివుని దర్శనం కోసం వచ్చి, కఠిన ఉపవాస దీక్షలు విడిచే భక్తులకు ఆకలి తీర్చే భాగ్యం కలగడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ సేవా కార్యక్రమం మాకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. ఎరామేశ్వరానికి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో నిండిపోగా, వాసవి క్లబ్ చేస్తున్న ఈ నిరంతర సేవపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## హనుమకొండ జేఎన్ఎస్ లో ఈ నెల 20 నుండి 23వరకు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్

హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

అథ్లెటిక్స్ పోటీల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ): సీఎం కప్ రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి పోటీలలో భాగంగా అథ్లెటిక్స్ కు సంబంధించిన పోటీలు హనుమకొండ జిల్లాలో ఈ నెల 20 నుండి 23 వ తేదీ వరకు జరగనున్నాయని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ హనుమకొండ జేఎన్ఎస్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపుగా పదిహేను వందల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. క్రీడాకారులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్, డీఈవో గిరిరాజ్ గౌడ్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, డిఏఈఓ గోపాల్, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వాణి కార్యక్రమంలో వచ్చే వినతులను తక్షణమే చర్యలు తీసుకోవాలి

జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్



శేరిలింగంపల్లి. ఫిబ్రవరి 16 : (విజన్ ఆంధ్ర) శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం తోపాటు నర్సింగ్ ,అమెన్పూర్ , పటాన్చెరువు, మియాపూర్ శేరిలింగంపల్లి సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 24 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 5, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 8, నర్సింగ్ సర్కిల్ కార్యాలయంలో 3 , మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో 5 మరియు అమెన్పూర్ సర్కిల్ 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడి చేసిన బీజేపీ కౌన్సిలర్లు, కార్యకర్తలు



మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 16 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడి ఇంటిపై సోమవారం బీజేపీ కౌన్సిలర్లు, కార్యకర్తలు దాడి చేశారు. మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు 10 దక్కినా చైర్మన్ పీఠం దక్కలేదని బీజేపీ కౌన్సిలర్లు ఆగ్రహంతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి ఇంటిపై ఆ పార్టీ కౌన్సిలర్లు, కార్యకర్తలు దాడి చేసి, ఫర్నీచర్ ధ్వంసం చేశారు. మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో బీజేపీ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా కాంగ్రెస్‌కు ఓటు వేయగా, బీజేపీ విప్ జారీ చేయకపోవడంతో చైర్మన్ పీఠం చేజారిందని బీజేపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో గోవా ఏసెస్ ప్రభంజనం

-పాల్గొన్న హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ యజమాని నాగచైతన్య



హైదరాబాద్, ఫిబ్రవరి 16 (విజన్ ఆంధ్ర) : ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్(ఐఆర్ఎఫ్) 4వ రౌండ్ స్ట్రీట్ రేసింగ్‌లో ఆతిథ్య జట్టు 'గోవా ఏసెస్ జె.ఏ రేసింగ్' అద్భుత విజయాన్ని నమోదు చేసిందని నిర్వాహకులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రేస్ కు హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ యజమాని నాగచైతన్య, ఇతర జట్ల ఓనర్లు జాన్ అబ్రహం, కిచ్చా సుదీప్, సౌరవ్ గంగూలీ వంటి ప్రముఖులు హాజరై సందడి చేసినట్లు తెలిపారు. స్థానిక అభిమానుల కేరింతలు, హోరాహోరీ పోరాటాల మధ్య సాగిన ఈ రేసు ప్రేక్షకులను ఉర్రూతలూగించిందని తెలిపారు. ఈ రేసులో గోవా ఏసెస్ డ్రైవర్లు రౌల్ హైమాన్, ఫాబియన్ వోల్వెండ్ ప్రదర్శించిన సమన్వయం జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఈ గెలుపు ద్వారా ఫాబియన్ వోల్వెండ్ రేసును గెలుచుకున్న రెండో మహిళా డ్రైవర్‌గా చరిత్ర సృష్టించిందని తెలిపారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.